4-8Pg1exHMNWJQE VJA_4-8Pg1exHMNWJQE.qxd 8/4/2025 12:08 AM Page 1

ఫన్‌డే
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
4-8-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 184 పేజీలు: 12 వెల: 6.50

**దేశ వ్యాప్తంగా 35 మందుల ధరలు తగ్గింపు** 9లో

**కాలువలోకి దూసుకెళ్లిన కారు: 11 మంది దుర్మరణం**

## జెండాలో నాగలి

# అజెండాలో రైతు సంక్షేమం

### అన్ని రంగాల్లో శరవేగంతో అభివృద్ధి

### 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు

### కొత్తగా రూ. 6 వేల కోట్లతో రవాణా ప్రాజెక్టులు

### అన్ని పథకాలకు రెట్టింపు నిధులు: సిఎం చంద్రబాబు


మేవ జయతే

**విజయవాడ, ఆగస్టు3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి శరవేగంతో జరుగుతుందని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో కొత్తగా దగ్గర దగ్గర రూ.ఆరువేల కోట్లుతో రవాణా ప్రాజెక్టులు అమల్లోకి రానున్నాయని తెలిపారు.సింగపూర్ దేశం మన రాష్ట్రంలో కీలకంగా రాజధానిలో రూ.45వేల కోట్లు పెట్టుబడులు రాబోయే అయిదేళ్లలో వచ్చే దిశలో ఒప్పందాలు జరిగాయన్నారు. రాబోయే అయిదళ్లలో రాష్ట్రం అతి శక్తివంతంగా మారుతుందన్నారు. ఆ మేరకు సిఎంవో కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. రైతులకు టిడిపి చేసినంత లబ్ది ఇతర పార్టీలేవీ చేయలేదు. రైతు సంక్షేమం కోసం నిధులుఇస్తున్నాం. రైతులకు ఇబ్బంది లేకుండా సాగు నీరు అందిస్తున్నాం.. వారికి అవసరమైన యంత్ర పరికరాలను అందచేస్తున్నాం. గత ప్రభుత్వం అరకొర సంక్షేమం చేసింది.. పంటలబీమాకు ప్రీమియం చెల్లించకుండా గుండు సున్నా చుట్టింది. ఈ విషయాన్ని కేంద్రమే స్పష్టంగా తెలియజేసింది. ఇలాంటివి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. ఏ కష్టమొచ్చినా.. మన ప్రభుత్వం ఉందనే భరోసా రైతుల్లో నింపాలి. రైతు సంక్షేమం కోసం పని చేసే పార్టీ టిడిపి. మన జెండాలోనే నాగలి గుర్తు ఉంది. మన అజెండాలో రైతు సంక్షేమం ఉంది. ఎన్టీఆర్ సిఎం అయ్యాక రూ.50లకే హార్స్ పవర్ విద్యుత్ అందించారు. అన్నదాతబాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. ఇది మన పార్టీ సిద్ధాంతం. రాయలసీమలో 90 శాతం ప్రాజెక్టులు టిడిపి హయాంలో చేపట్టినవే. ప్రాజెక్టులన్నీ నీళ్లతో కళకళలాడుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు జూలై నెలలోనే 2 సార్లు నిండింది. హంద్రీనీవా ఫేజ్1లో భాగంగా నీళ్లు విడుదల చేశాం. ఏడాదిలో రూ.3,890 కోట్లు ఖర్చు చేసి హంద్రీనీవా పనులు పూర్తి చేస్తున్నాం. ఇవన్నీ రైతులకు మేలు చేకూర్చేవే." అని చంద్రబాబు చెప్పారు. మనం చేపట్టిన ప్రాజెక్టులను గత ప్రభుత్వం నిలిపివేసింది. రైతుల కోసం ప్రవేశ పెట్టిన పథకాలను నిర్వీర్యం చేసింది. వైసీపీ ప్రభుత్వం రైతు భరోసా కింద ఏడాదికి రూ.12, 500 ఇస్తామని రూ.7,500 మాత్రమే ఇచ్చింది. ధాన్యం రైతులకు రూ.1,674 కోట్లు బకాయిలు పెడితే మన ప్రభుత్వం వచ్చాక చెల్లించింది. మనం వచ్చాక మళ్లీ90శాతం సబ్సిడీతో డ్రిప్ ఇస్తున్నాం. అగ్రిటెక్ ద్వారా రైతులకు పరికరాలు అందజేస్తున్నాం.

అన్నదాత సుఖీభవ పథకం సహా.. ఇతర సంక్షేమ పథకాలన్నీ గతానికంటే రెండింతలు అదనంగా అందిస్తున్నాం. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే లబ్దిదారుల సంఖ్య పెరిగింది.. ఆర్థిక చేయూతను పెంచాం. ఈ నెలలోనే సూపర్ సిక్స్‌లోని రెండు హామీలు నెరవేరుస్తున్నాం. రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులను విడుదల చేస్తున్నాం. ఆగస్టు 15వ తేదీ నుంచి >>2

**బల్లికురవ క్వారీలో ఘోర ప్రమాదం**

## బండ పైనపడడంతో ఆరుగురు కూలీలు దుర్మరణం

### వెంటిలేటర్‌పై మరో ముగ్గురు

### ఒకరికి తెగిపోయిన కాలు

### మరో 8 మందికి తీవ్ర గాయాలు

### అంతా ఒడిశా వలస కార్మికులే

### సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి


సత్యకృష్ణ గ్రానైట్ క్వారీలో ఊడిపడిన బండ

**బల్లికురవ, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రెక్కాడితే డొక్కాడని బ్రతుకులు వాళ్లవి. ఒరిస్సా రాష్ట్రం నుండి వలస వచ్చి గ్రానైట్ క్వారీలలో అనుక్షణం ప్రమాదంతో సహవాసం చేస్తూ అదృష్టం వెనకడుగు వేస్తే మృత్యు కౌగిలి చేరుతుంటారు. అదే తరహాలో ఆదివారం ఉదయం 10గంటల ప్రాంతంలో సత్యకృష్ణ గ్రానైట్ క్వారీలో కింద భాగంలో ఆరు జాకీలతో డ్రిల్లింగ్ చేస్తున్న కార్మికులపై పైనుండి పది టన్నులకు పైబడిన బండ ఊడిపడటంతో సంఘటన స్థలంలోనే ఆరుగురు మృతి చెందారు. సంఘటన స్థలంలోని ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు ఉదయం 10గంటల ప్రాంతంలో ఆరు జాకీలతో 18 మంది రిల్లింగ్ పనులలో నిమగ్నమై ఉన్నారు. 10.20 గంటల ప్రాంతంలో ఒక్క సారిగా వీరు పని చేస్తున్న ఎగువుభాగాన రాయి ఊడి కార్మికులపై పడిపోయింది. దీంతో సంఘటన స్థలంలోనే ఆరుగురు మృతి చెందారు. మృతి చెందిన వారిలో దండా బడిత్య(48), టక్కున దళాయి (37), పనకుల చెహరా(30), భాస్కర్ బిషోయ్(40), సంతోష్ గౌడ్(37), మూస జన(37) అనే కార్మికులు ఉన్నారు. మరొక కార్మికుడికి కాలు పూర్తిగా తెగిపోయింది. నరసరావుపేట గజ్జల బ్రహ్మారెడ్డి హాస్పిటల్‌లో ముగ్గురు కార్మికులు చావు బ్రతుకుల మధ్య వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. మరో ఎనిమిది మంది తీవ్ర గాయాలతో నరసరావుపేట వైద్యశాలలో చికిత్స తీసుకుంటున్నారు. హృదయ విచారకంగా చనిపోయిన వారి బాడీలను గ్రానైట్ టిప్పర్లతో అనాధలలాగా పడవేశారు. పత్రికల వారికి సమాచారం అందకుండా చేసేందుకు తమ వంతు ప్రయత్నం విజయవంతంగా పూర్తి చేశారు. ప్రమాద విషయం తెలుసుకొని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా న్యాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళి ప్రమాద తీరు పట్ల విస్మయం వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించారు. తహశీల్దార్ ఎం.రవినాయక్, ఎంపిడిఓ పాండురంగ స్వామి సంఘటన స్థలానికి చేరుకున్నారు. తహశీల్దార్ రవి నాయక్ ఎప్పటికప్పుడు ప్రమాద ఘటనపై ప్రభుత్వానికి >>2


మీడియాతో మాట్లాడుతున్న పోలీసు అధికారులు

## నోటిఫైకాని స్టేషన్‌లో కేసు చెల్లదు..

### అవినీతి నిరోధక శాఖ కేసులపై హైకోర్టు కీలక తీర్పు

### 2016-20 నాటి 15 కేసులు రద్దు



**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** నోటిఫై కాని పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేయడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. నోటిఫై కాని స్టేషన్‌లో అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) నమోదు చేసిన 15 కేసులను రద్దు చేసింది. వీటికి సంబంధించిన ఎఫ్ఐఆర్‌లను కూడ రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ఆయా కేసులు నమోదు చేసే నాటికి విజయవాడలోని ఏసిబి సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్(సిఐయూ)కార్యాలయాన్ని పోలీస్‌స్టేషన్‌గా నోటిఫై చేయలేదని, దీనిపై ప్రభుత్వం ఎలాంటి గెజిట్ నోటిఫికేషణ్ జారీ చేయలేదని గుర్తు చేసింది. ఈ నేపథ్యంలో విజయవాడ ఏసిబి సిఐయూలో నమోదైన ఎఫ్ఐఆర్‌లకు చట్టబద్దత ఉండదని పేర్కొంది. సదరు ఎఫ్ఐఆర్‌లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ తీర్పు ఇచ్చారు. ఆదాయానికి మించి ఆస్థులున్నాయనే ఆరోపణలతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన 15 మంది అధికారులు,ఉద్యోగులపై విజయవాడలోని ఏసీబీ సిఐయూ కార్యాలయం ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది.

నోటిఫై కాని పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినందున వాటికి ఎలాంటి చట్టబద్దత ఉండదని, వాటిని కొట్టివేయాలని కోరుతూ 15 మంది అధికారులు వేర్వేరుగా హైకోర్టును ఆశ్రయించారు. పిటీషనర్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ... సిఆర్‌పీసీ సెక్షన్-2(ఎస్) ప్రకారం పోలీస్‌స్టేషన్‌గా గుర్తించేందుకు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుందనా న్నరు. విజయవాడలోని ఏసిబి సిఐయూ కార్యాలయాన్ని పోలీస్ స్టేషన్‌గా నోటిఫై చేస్తూ ప్రభుత్వం ఎటాంటి గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వం >>2



## అమరావతిలో భారీ పార్కులు

### మలేసియాలో వెట్‌ల్యాండ్ పార్కును పరిశీలించిన మంత్రి నారాయణ

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** మంత్రి నారాయణ మలేషియా పర్యటన కొనసాగుతోంది. పుత్రజయ సర్కిల్, వెట్ ల్యాండ్ పార్కును ఆయన పరిశీలించారు. 138 హెక్టార్లలో నిర్మితమైన వెట్‌ల్యాండ్‌ల ప్రపంచ ప్రసిద్ద వృక్ష జాతులున్నాయి. మలేసియా టూరిజంలో కీలకంగా ఉన్న పార్కు గురించి అక్కడి అధికారులు వివరించారు. అమరావతిలో భారీ పార్కుల ఏర్పాటుకు ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. పుత్రజయలో మలేసియా తెలుగు అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. అమరావతి నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని >>2

## తొలి రోజు జైలులో దీనంగా రేవణ్ణ

## రష్యాలో బద్ధలైన అగ్నిపర్వతం

### పరుగులు తీసిన ప్రజానీకం

5లో

## పల్నాడు, రాయలసీమకు భారీ వర్షసూచన

### ఉత్తర తమిళనాడుకు నైరుతి దిశగా ఉపరితల ఆవర్తనం

**గుంటూరు,ఆగస్టు 3,ప్రభాతవార్త ప్రతినిధి :** ఉత్తర తమిళనాడుకు నైరుతి దిశగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజులు పల్నాడుతో పాటు రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రానున్న మూడు రోజులు వాతావరణం వివరాలను ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. సోమ, మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. సోమవారం అనంతపురం, శ్రీసత్య సాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు,మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మంగళవారం పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల,అనంతపురం, శ్రీసత్య సాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.బుధవారం. >>2

## కొడాలి నానిపై మరో కేసు

### నోటీసులిచ్చిన విశాఖ పోలీసులు



**విజయవాడ, ఆగస్టు3, ప్రభాత వార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిపై మరో కేసు నమోదైంది. కొడాలి నాని అధికారంలో ఉన్నప్పుడు మూడేళ్లపాటు చంద్రబాబు,లోకేష్‌లను సామాజిక మాధ్యమాల్లో దుర్భాషలాడారని, ఓమహిళగా ఆ తిట్లు భరించలేకపోయానని ఎయు న్యాయ కళాశాల విద్యార్థిని అంజనప్రియ 2024లో విశాఖ త్రీ టౌన్ పోలీసులు ఫిర్యాదు >>2


ఆదివారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన ప్రధాని మోడీ

## రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోడీ, అమిత్‌షా భేటీ

### అమెరికా సుంకాల ప్రభావం, ఆపరేష్ సిందూర్‌పై చర్చ

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షాలు భేటీ అయ్యారు. ఆదివారం మధ్యాహ్న సమయంలో ప్రధానిమోడీ భేటీ అయితే కొన్ని గంటల వ్యవధిలోనే హోంమంత్రి అమిత్‌షా కూడా రాష్ట్రపతి ముర్మును కలుసుకున్నారు. ప్రస్తుత పార్లమెంటు వర్షాకాల సమావేశాలు కొనసాగుతున్న >>2



## ఎర్త్ డ్యామ్ గ్యాలరీపై ఇంత నిర్లక్ష్యమా?

### అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణంలో మరింత జాప్యం

### గ్యాలరీని నిపుణుల కమిటీ చూడలేదా?

### ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లోపై పొంతనలేని లెక్కలు

**రాజంపేట, ఆగస్టు 03, ప్రభాతవార్త:** ఆసియా ఖండంలోనే రెండు గ్యాలరీలు కలిగిన ఒకే ప్రాజెక్టు ఇది. ముఖ్యంగా ఎర్త్ డ్యాంలో గ్యాలరీ కలిగిన ప్రాజెక్ట్ ఇది. నదీ గర్భంలో ప్రాజెక్ట్ నిర్మాణం సందర్భంగా బయటపడిన సొరంగాలతో ఇబ్బంది లేకుండా కట్టిన ప్రాజెక్టు ఇది. ప్రాజెక్టు నుంచి నీరు లీకేజి అయితే వెంటనే తెలుసుకునేందుకు ఎర్త్ డ్యాం గ్యాలరీ దోహదపడుతుంది. అలాంటి కీలకమైన గ్యాలరీని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ చూడకుండానే వెళ్లిపోయిందా? అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ పరిశీలనకు వచ్చి నేటికి మూడు వారాలు..

ఉమ్మడి కడప జిల్లా రాజంపేట మండలంలో చెయ్యేరు నదిపై నిర్మించిన అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి నిపుణుల కమిటీ నివేదిక కీలకంగా మారనుంది. ప్రాజెక్టును గత నెల 13న రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీకి నాయకత్వం వహించిన కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజనీర్ రమేష్‌కుమార్ నేతృత్వంలో మరో విశ్రాంత జియాలజీ డైరెక్టర్ ఎం.రాజు, హైడ్రో మెకానికల్ ఎక్స్‌పర్ట్ కే.సత్యనారాయణ, సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్ పరిశీలించి వెళ్లారు. ఇదిలా ఉండగా నిపుణుల కమిటీ అన్నమయ్య ప్రాజెక్టును పరిశీలించినప్పుడు అతీ ముఖ్యమైన ఎర్త్ డ్యాం గ్యాలరీని భౌతికంగా పరిశీలించలేదని సమాచారం. ఎర్త్‌డ్యాం కిందనే నిర్మించిన గ్యాలరీకి దారి కూడా ఉంది. ఈ దారికి సంబంధించిన కట్టడం ప్రస్తుతం కనిపిస్తోంది. కాదంటే గ్యాలరీ లోపలికి వెళ్లేందుకు అవకాశం లేదనేది ప్రాజెక్టు అధికారుల అభిప్రాయం. ఎర్త్ డ్యాం గ్యాలరీ వరదల వల్ల పూడి పోయిందని చెబుతున్నారు. కనీసం లోపలికి వెళ్లేవరకైనా నిపుణుల కమిటీ పరిశీలించలేదని సమాచారం. అందుకు తగిన ఏర్పాట్లు కూడ చేయలేదని సమాచారం. ప్రాజెక్టుకు వరదలు వచ్చి ఎర్త్ డ్యాం కొట్టుకుపోయి 4సంవత్సరాలు కావస్తున్న కనీసం ఎర్త్ డ్యాం గ్యాలరీ ఏ పరిస్థితిలో ఉందో ఒక్క >>2




## ఐసియులో జెంఎంఎం నేత శిబుసోరెన్ ఆరోగ్య పరిస్థితి విషమం

**రాంచి,ఆగస్టు 3:** జార్ఖండ్ రాజకీయ కురువృద్ధుడు జార్ఖండ్ ముక్తి మోర్చా వ్యవస్థాపకులు రాజ్యసభ ఎంపి శిబుసోరెన్ ఆరోగ్యం విషమంగా ఉంది. ఢిల్లీలోని సర్‌గంగారామ్ ఆసుపత్రిలోచేరిన శిబుసోరెన్ ఆరోగ్యంపై జెఎంఎం కూడా ఆందోళన వ్యక్తంచేస్తోంది. వైద్యులు నిరంతరం ఆయన్ను >>2

## తిరుమలలో సామాన్యుడికి 'దర్శన' కష్టాలు తప్పవా?

### మూడు, నాలుగు గంటల్లో శ్రీవారి దర్శనం అసాధ్యమే!

### మాజీ సిఎస్ వాఖ్యలపై టిటిడిలో చర్చ



**తిరుమల,ఆగస్టు 3ప్రభాతవార్తప్రతినిధి:** కృత్రిమ మేధస్సుతో (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఎఐ) వేంకటేశ్వరస్వామి దర్శనం సామాన్యభక్తులకు మూడునాలుగుగంటల్లోనే చేయించాలనుకోవడం సంభవమేనా?! అలాంటి ప్రయత్నాలు చేయడం మంచిదికాదా??అనే ప్రశ్నలు ఇప్పుడు టిటిడి వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మొన్నటి వరకు ఎఐ సాంకేతిక వినియోగించుకోవడంలో టిటిడి పాలక మండలి, అధికారులు గూగుల్, టిసిఎస్ సహకారం కోరామని, దశలవారీగా ప్రయోగాత్మకంగా పరిశీలన చేయాల్సి ఉందని ప్రకటనచేశారు. దీనికి తాజాగా ఆదివారం ఉదయం తిరుమలలో టిటిడి మాజీ ఇఒ,ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి సుబ్రమణ్యం వ్యాఖ్యలు టిటిడిని ఇరకాటంలో పడేశాయనేది భక్తుల్లో ఆలోచన.

కృత్రిమ మేధస్సును(ఎఐ)సాంకేతిక పరిజ్ఞానాన్ని మానవుడు తన శక్తితో ఎంత గ్రహించినా ఆలయం లోపల దర్శన పరిమితులు ఉన్నాయని అనుభవపూర్వకమైన వాదన వినిపించారు.

ఇదే సమయంలో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి పెట్టాలని సూచనలతో కూడిన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అసలు ఎఐతో గంట, రెండుగంటల్లోనే శ్రీవారిదర్శనాన్ని చేయిస్తామన్న విధానాన్ని విరమించుకోవాలని సూచనలు చేశారు. ఇప్పటికే కొందరు భక్తుల సంభాషణను విన్నానని, రెండు మూడు గంటల్లోనే దేవుని దర్శనం చేయిస్తామని ఆలోచన విధానం గురించి వారు చర్చించారన్నారు. ఇదీ ఆలయంలోపల అమలుచేయడం సాధ్యంకానిదని అన్నారు. టిటిడి ఈ ఆలోచనలకు స్వస్తిపలకాలని తెలిపారు. ఇప్పటి పరిస్థితుల్లో రోజుకు లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. సరాసరి 70-80వేలమందివరకు మాత్రమే ఆలయం లోపల జయలఘుల వరకే మహాలఘు దర్శనం చేయించగలుగుతున్నారు. గంటకు 4,500మంది భక్తులకు శ్రీవారి దర్శనభాగ్యం కల్పిస్తున్నా మరీ అంతకుమించి భక్తులకు క్షణకాలంకూడా దర్శనం చేయించలేక పోతారనేది వినిపిస్తున్న వాదనలు, ఇప్పటికే ఆలయం లోపల బంగారు వాకిలిలో మహాలఘులో మూడువరుసలు విధానం అమలవుతున్నా ఎక్కడో కులశేఖరపడిదాటాక కొలువైన దేవదేవుడ్ని క్షణకాలం అటుచూసేలోపే సిబ్బంది,శ్రీవారిసేవకులు లాగేస్తుండటంతో భక్తులు సంతృప్తిచెందడంలేదు. తిరుమల ఆలయంలో ఉదయంవేళ ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి బ్రేక్ దర్శనాలు తప్ప మిగిలిన అన్ని రకాల దర్శనాలు మహాలఘువిధానమే అమలవుతోంది.

**ప్రయోగాత్మకంలోనూ సందిగ్ధాలు!:** సామాన్యభక్తుడికి మూడుగంటల్లోనే వేంకటేశ్వర స్వామి దర్శనం చేయించే విషయం ఎలాఉన్నా గత ఏడాదికాలంగా ఎఐ అమలుపై కసరత్తు చేస్తూనే ఉన్నారు. పైగా ఈ విధానం >>2

4-8pg2exHMNWJQE 2nd PG_4-8pg2exHMNWJQE.qxd 8/4/2025 12:06 AM Page 1





ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వద్ద గంగా నదికి భారీ వరద రావడంతో ఆదివారం రాజాపూర్ ప్రాంతంలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు పడవల్లో తరలిస్తున్న దృశ్యం

## మహారాష్ట్రలో రెచ్చిపోయిన ఎంఎన్ఎస్ సేన

**ముంబయి,ఆగస్టు 3:** మహారాష్ట్రలో రాజ్‌ఠాక్రే మద్దతుదారులు మరోమారు రెచ్చిపోయారు. ముంబై సమీపంలోని పన్వేల్‌లో గత రాత్రి డ్యాన్స్‌బార్‌పై దాడి చేసి విధ్వంసం సృష్టించారు. రాయ్‌గఢ్ జిల్లాలో డ్యాన్స్‌బార్లపై మహారాష్ట్ర నవ నిర్మాణ సేన (ఎంఎన్ఎస్) చీఫ్ రాజ్‌ఠాక్రే చేసిన వ్యాఖ్యల అనంతరం ఈ ఘటన చోటుచేసుకుంది. దుండగులు మందిరోపైగా వ్యక్తులు కర్రలతో నైట్ రైడర్స్ బార్‌పై దాడిచేసి, ధ్వంసం చేశారు. లోపలికి చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించారు. ఫర్నిచర్‌తోపాటు మద్యం బాటిళ్లపై ప్రతాపం చూపించారు. బార్‌లోని టేబుళ్లు, అద్దాలు పగిలిపోయినట్టు ఉన్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరాఠీ ఆత్మగౌరవం పేరుతో పదేపదే హింసకు మద్దతిస్తున్న రాజ్‌ఠాక్రే నిన్న పన్వేల్‌లో జరిగిన కిసాన్ మజ్దూర్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ శివాజీ మహారాజ్ రాజధాని అయిన రాయ్‌గఢ్‌లో డ్యాన్స్ బార్లు ఉండటానికి వీల్లేదని అన్నారు. ఆయన వ్యాఖ్యలతో ఎంఎన్ఎస్ కార్యకర్తలు రెచ్చిపోయారు. అర్ధరాత్రి డ్యాన్స్‌బార్‌కు చేరుకుని విధ్వంసం సృష్టించారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించామని, తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. అయితే, ఈ ఘటనను ఎంఎన్ఎస్ నేత సందీప్ దేశ్‌పాండే సమర్థించుకున్నారు. దీనిని ఆయన 'ప్రతీకాత్మక నిరసన' గా అభివర్ణించారు. బార్లు ఉండటం చట్ట విరుద్ధమని, అందుకనే వారు ఆ పని చేశారని చెప్పారు. ప్రభుత్వం వీటిపై దృష్టిసారించాలని సూచించారు.



ప్రమాదం జరిగిన బల్లికురవలోని గ్రానైట్ క్వారీ

# అజెండాలో రైతు సంక్షేమం

>> మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం అమలు చేయనున్నాం. పేదల సేవలో భాగంగా నెలకు వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పింఛను ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేలు, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. కొత్తగా స్పౌజ్ పెన్షన్లు 1.09 లక్షల మందికి ఇస్తున్నాం. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్లను పునరుద్ధరించాం. ఇచ్చిన మాట ప్రకారం ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లేది పార్టీ యంత్రాంగమే. ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజల్లో ఉండాలి.. ప్రజల కోసం పని చేయాలి. ప్రజలు ఓట్లేస్తేనే మనం అధికారంలో ఉన్నామనే విషయాన్ని ఎప్పటికీ మరువొద్దు. గత ఎన్నికల్లో మనకు ఓటేసిన వారు నిత్యం మనతోనే ఉండాలి.. మరింత మంది మన పాలనను మెచ్చాలి. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలిస్తే..ఆనందంలో మనమే గుర్తుకు వస్తాం. మంచి చేసిన వారిని ప్రజలెన్నడూ మరువరు. ప్రజలతో సఖ్యతగా లేకుంటే.. నాకు దగ్గర కాలేరు." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

మనం చేసిన మంచి ఎక్కడికి పోదని... అది మనతోనే ఉంటుందని సింగపూర్ పర్యటనలో స్పష్టమైంది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో లబ్ది పొందిన వాళ్లు.. ఇప్పుడు పెద్ద ఎత్తున సింగపూర్ దేశంలో స్థిరపడ్డారు. సుమారు 40 వేల మంది సింగపూర్ దేశంలో తెలుగు ప్రజలు ఉన్నారు. ఆ దేశ పర్యటనకు వెళ్లినప్పుడు అద్భుతమైన స్వాగతం మన తెలుగు వారి నుంచి లభించింది. ఐదేళ్ల పాటు గత ప్రభుత్వం అన్ని వర్గాలను వేధించింది. పెట్టుబడిదారులను బెదిరించి రాష్ట్ర బ్రాండ్‌ను పూర్తిగా దెబ్బతీశారు. దాన్ని తిరిగి నిర్మించేందుకు శ్రమిస్తున్నాం. పెట్టుబడులు సాధన, రాష్ట్రాభివృద్ధిలో సహకారం కోసం సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో చర్చించాం. ఉమ్మడి రాష్ట్రంలో 1996 నుంచి హైదరాబాద్, రాష్ట్రాభివృద్ధికి సింగపూర్ సహకరించింది. గత ప్రభుత్వం వారిని కూడా వేధించింది. దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరిస్తున్నాం." అని చంద్రబాబు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇంత సంక్షేమం చేస్తుంటే.. కొందరు ఓర్చులేకపోతున్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఇప్పుడు ఇంకా కుట్రలు పన్నుతూనే ఉన్నారు. ఇలాంటి కుట్రల వల్ల రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరుగుతుంది.. దాని వల్ల ప్రజలు, పేదలు ఎలా ఇబ్బందులు పడతారనేది అర్థమయ్యేలా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీనేతలదే. కుట్రలు పన్నుతూ.. అడుగడుగునా అడ్డంకులు కల్పించే దుర్మార్గుల నైజాన్ని ప్రజల్లో ఎండగట్టాలి. గత పాలకులు చెప్పలేనన్ని ఘోరాలు చేశారు. వ్యవస్థలను నిర్వీర్యంచేశారు. వ్యవస్థలను గాడిలో పెడుతూ.. సంక్షేమం, అభివృద్ధి సమానంగానడుపుతూ పాలన చేస్తున్నాం. గతంలో అధికారంలో ఉన్నప్పుడు జరిగిన తప్పులను మళ్లీ మనం చేయకూడదు. చేసిన మంచిని చెప్పుకోవడంలో గతంలో విఫలమయ్యాం. నాడు ప్రతిపక్షాలు చేసిన దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడంలో కొంత అలక్ష్యం ప్రదర్శించాం. ఈసారి అలా జరగకూడదు. మనం అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుంది. ఇది చరిత్ర చెబుతున్న నిజం. ఇక పార్టీలో పనిచేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుంది. ఎవరెవరు ఏం చేస్తున్నారనేది నిరంతరం ట్రాక్ చేస్తూనే ఉన్నాం. పార్టీకోసం పనిచేసిన వారికే నామినేటెడ్ పదవులు ఇస్తున్నాం. గతంలో ఎన్నడూ లేనంతగా నామినేటెడ్ పదవుల భర్తీపై ఫోకస్ పెట్టాం. ఇప్పటికే చాలా వరకు భర్తీ చేశాం.. మిగిలినవి కూడా చేస్తాం. జిల్లా, నియోజకవర్గ నేతలు పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను గుర్తు పెట్టుకోవాలి. ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా ఉండేది పార్టీ కార్యకర్తలే. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి వారితో ఓట్లు వేయించింది కార్యకర్తలేనన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా కోటి కుటుంబాలను కలిశారు. ఇది మంచి పరిణామం అన్నారు. కోటి కుటుంబాలను కలిసిన మనం... వారి మనస్సులను కూడా గెలుచుకునేలా వ్యవహరించాలి." అని సిఎం సూచించారు.

"చెప్పిన విధంగా హామీలు అమలు చేస్తున్నామన్నారు.అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. ఏడాదికి రూ. 20 వేలు చొప్పున అర్హులైన ప్రతి రైతుకూ అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించి మొదటి విడతగా రైతులకు రూ.7 వేలు జమచేస్తాం. ఇందులో రాష్ట్రం వాటా రూ.5 వేలు, కేంద్రం వాటా రూ.2 వేలు ఉంటుంది. 46,85,838 మంది రైతులకు లబ్ధి కలుగుతుంది. అన్నదాత సుఖీభవ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,342.92 కోట్లు విడుదల చేసింది. కేంద్రం రూ.831.51 ఇస్తోంది. అర్హులైన రైతులందరి పేర్లు లబ్దిదారుల జాబితాలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఇప్పటికే ఎమ్మెల్యేలతో సమీక్షలు చేపడుతున్నాం. అప్పటికీ అర్హుల పేర్లు లబ్ధిదారుల జాబితాలో లేకపోతే 155251 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.ఇక ఏపీ రవాణా వ్యవస్థ పటిష్టమవుతుందన్నారు.నిన్ననే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ రాష్ట్రంలో 27 రవాణా ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసారన్నారు.నదులు, కాలువలు పుష్కలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రపంచస్థాయి మన రాష్ట్రంలో డ్రై పోర్టులు మరిన్ని వస్తాయని తెలిపారు. అమరావతిలో 189 కి.మీ ఓఆర్ఆర్ నిర్మించమని సీఎం నితిని గడ్కరీని అడిగినట్లు వెల్లడించారు. విశాఖ, విజయవాడకు మెట్రో ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని, బయో ఇంధనం ఉత్పత్తిలోనూ వేగంగా చర్యలు తీసుకుంటున్నామని చంద్రబాబు వివరించారు. అమరావతి, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు మీదుగా బుల్లెట్ రైళ్లు కావాలని, వీటి ద్వారా 4 కోట్ల మంది ప్రయాణికులకు లబ్ధి జరుగుతుందని చంద్రబాబు అన్నారు. మనం అన్ని చేస్తున్నామన్నారు.వీటిని ప్రజలకు వివరించే బాధ్యతను మంత్రులు, శాసన సభ్యులు కీలకంగా తీసుకోవాలన్నారు.

## భారీ పార్కులు

>>కోరారు. అమరావతి రాజధాని నిర్మాణంపై అవగాహ నకోసం మంత్రి నారాయణ సింగపూర్‌లో పర్యటించారు. అక్కడ నుంచి మలేషియా చేరుకున్నారు. అమరావతి హరిత నగరం గాను, సమస్త వసతులు, విస్తృత రహదారులు, ఉద్యానవనాలు ఏర్పాటు వంటి అంశాలపై మంత్రి నారాయణ విస్తృతంగా దేశంలోని పలు నగరాల్లోను పర్యటించారు. తాజాగా ఆయన సింగపూర్, మలేషియాల్లో పర్యటించారు.

## నానిపై మరో కేసు

>> చేశారు. ఐటీ యాక్టు 353(2), 352, 351(4) సెక్షన్ల క్రింద సిఐ రమణయ్య అప్పట్లో కేసు నమోదు చేశారు. ఆదివారం కృష్ణాజిల్లా గుడివాడలోని కొడాలి నాని ఇంటికి వెళ్లిన పోలీసులు విచారణకు రావాలని 41 సిఆర్‌పిసి నోటీసులు ఇచ్చారు. నానిపై ఇప్పటికే కేసులున్నాయి.ఆయన ఈనడుమ తీవ్ర హృద్రోగ సమస్యకు గురై శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఇప్పుడిప్పుడే జనం మధ్యకు వస్తున్నారు.

## అమిత్ షా భేటీ

>> సమయంలో మోడీ, అమిత్‌షాలు తొలిసారి రాష్ట్రపతితో భేటీ అయ్యారు. అలాగే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రకటించిన సుంకాల తర్వాత వీరి భేటీ ఇపుడు ప్రాధాన్యతను సంతరించుకుంది. అలాగే ఆపరేషన్ సింధూర్‌పై ఉభయసభల్లో జరిగిన చర్చలను కూడా రాష్ట్రపతి ముర్ముతో వీరిరువురూ పంచుకున్నట్లు సమాచారం. ఆగస్టు 12వరకూ జరిగే పార్లమెంటు సమావే శాల్లో చేపట్టే అజెండాపై కూడా వీరిమధ్య చర్చకు వచ్చినట్లు అధికార వర్గాల సమాచారం.

## వర్షసూచన

>> పల్నాడు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు... శ్రీకాకుళం, విజయనగరంపార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, మిగతాజిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

## ఆరుగురు కూలీలు దుర్మరణం

>> నివేదిక, అందజేస్తూ ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.మైనింగ్ డిడి రాజశేఖర్, ఎడి రామచంద్ర, సంతమాగులూరు సిఐ వెంకటరావు, బల్లికురవ ఎస్సై నాగరాజు,సంతమాగులూరు ఎస్సై పట్టాభి ప్రమాద స్థలంలో వివరాలను ఆరా తీస్తున్నారు. ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**మీడియాను సైతం నియంత్రించారు:**

గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రమాద స్థలానికి వెళ్లేందుకు మీడియా ప్రతినిధులను సైతం వారి యాజమాన్యం అంగీకరించలేదు. పోలీసులు సైతం యాజమాన్యానికి వంతపడారు. దీంతో మీడియా ప్రతినిధులు అధికారుల తీరుపట్ల నిరసన వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరిగిన సందర్భంలో గతంలో ఎన్నడు ఇలాంటి మీడియా నియంత్రణ కార్యక్రమాలు చూడలేదని జర్నలిస్టులు ఖండించారు.

**కోటి నష్టపరిహారం చెల్లించాలి: సిఐటియు డిమాండ్**

ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముసుందార్ డిమాండ్ చేశారు. గ్రానైట్ క్వారీలలో కార్మికుల భద్రతను గాలికి వదిలేసిన కారణంగానే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

**బల్లికుర్వ క్వారీ ఘటనపై గవర్నరు అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

బాపట్ల జిల్లా, బల్లికురవ క్వారీలో జరిగిన ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడంతోపాటు మరికొందరు గాయపడిన సంఘటనపై గవర్నరు అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈమేరకు వారు వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. సంఘటనపై విచారణ చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. ప్రమాదంలో ఇంతమంది ప్రాణాలు కోల్పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై అధికారులతో మాట్లాడిన సిఎం.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఇదే ఘటనకు సంబంధించి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారధి.. జిల్లా కలెక్టరు, ఎస్‌పిలతో ఫోన్‌లో మాట్లాడి రెస్క్యూ చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. క్వారీ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగాకోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశించారు. క్వారీప్రమాదంలో ఆరుగురు మరణించడం అత్యంత బాధాకరమని రోడ్లు, భవనాలశాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ తరహా ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు రవాణాశాఖ మంత్రి మండపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి సూచించారు.

# నేడు మండలి శతజయంతి

## స్మృతి సంచిక ఆవిష్కరించనున్న సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఆగస్టు 3,ప్రభాత వార్త ప్రతినిధి:** తెలుగునాట మాతృభాషోద్యమాన్ని ఉద్ధృతం చేసిన అక్షరయోధుడు మండలి వెంకట కృష్ణారావు, దివి సీమ ఉప్పెన సమయంలో ప్రాణాలకు తెగించి సేవలను అందించిన మహనీయుడు. గాంధీజీ బాటలో శుద్ధఅహింసా వాదిగా జీవిత పర్యాంతం నిబద్ధతతో నిలిచిన నాయకుడు. ఆయన శతజయంతి సోమవారం జరుగుతుంది.ఈ నెల 4వ తేదీ ఉదయం అవనిగడ్డ గాంధీక్షేత్రంలో మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాల ప్రారంభ సభ జరుగుతుంది. ఇది ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. సాయంత్రం 6 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండలి వెంకట కృష్ణారావు స్మృతి సంచికను లైట్ ఆఫ్ ది స్ట్రోమ్‌ను ఆవిష్కరిస్తారు. 1926 ఆగస్టు 4న కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా, పల్లెవాడ గ్రామంలో మండలి వేంకట కృష్ణారావు దివిసీమ గాంధీగా ప్రజల మన్ననలనందుకున్నారు. 1997 సెప్టెంబర్ 27న తుదిశ్వాస విడిచారు. 'బాధలలో ఉన్న వారిని మనమే ముందు వెళ్లి ఓదార్చాలని' వారు ఆచరించి చెప్పిన మాటలు దివిసీమ ప్రజలకు భగవద్గీతలా వినిపిస్తూనే ఉంటాయి. మండలి వేంకట కృష్ణారావు కృషి వల్లే దివిసీమలోని నిరుపేదలకు బంజరు భూములను పంచే కార్యక్రమం 1955లో ప్రారంభమైంది. 15 వేల ఎకరాల బంజరు భూములను పేదలకు పంచారు. 1974 లో ఆయన విద్యా - సాంస్కృతిక వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 1975 రాక్షస నామ సంవత్సరం ఉగాదినాడు ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణ కమిటీకి మండలి వెంకట కృష్ణారావు కార్య నిర్వాహక అధ్యక్షునిగా వ్యవహరించారు. తాము ఈ రెండు అంతర్జాతీయ తెలుగు కేంద్రం పేరును 'మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం'గా మార్చారు. వెంకట కృష్ణారావు బాటలోనే ఆయన కుమారుడు పూర్వపు అధికార భాషా సంఘం అధ్యక్షుడు, మాజీమంత్రి,ఇప్పటి జనసేన ఎంఎల్ఏ మండలి బుద్ధ ప్రసాద్ తెలుగు భాషకు సేవలందిస్తున్నారు. దగ్గర, దగ్గర అయిదు ప్రపంచ తెలుగు మహా సభల నిర్వాహణలో ఆయన కీలక భూమికను పోషించారు.

## గడ్కరీ నివాసం పేల్చేస్తామని బెదిరింపు: దుండగుడి అరెస్ట్

**నాగపూర్,ఆగస్టు 3:** కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి నాగపూర్ నివాసాన్ని పేల్చేస్తామంటూ అజ్ఞాత వ్యక్తి నుంచి ఆదివారం ఉదయం 8.46 గంటలకు ఫోన్ కాల్ వచ్చింది. వార్ధారోడ్డులోని గడ్కరి ఇల్లు పేల్చేస్తామని సమాచారం రావడంతో పోలీసులు స్థానిక ప్రతాప్ నగర్ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. ఆ తర్వాత కొద్దిసేపటికే బెదిరింపు కాల్‌చేసిన అనుమానితుని అరెస్టు చేశారు. అతనిని ఉమేష్ విష్ణు రౌత్‌గా గుర్తించారు. మెడికల్ చౌక్ సమీపంలోని స్థానిక సారాదుకాణంలో పనిచేస్తున్నట్టు గుర్తించారు. తన మొబైల్ నెంబర్ నుంచి అతను ఫోన్‌చేశాడు. పది నిమిషాల్లో గడ్కరి నివాసం పేల్చేస్తామని బెదరించాడు. నాగపూర్‌లోని బీమా దవాఖానా సమీపంలో అతన్ని పోలీసులు అరెస్టు చేశారు. తదుపరి విచారణ జరుగుతోంది. అజ్ఞాత వ్యక్తి నుంచి బెదిరింపు కాల్ వచ్చినప్పుడు గడ్కరి నాగపూర్‌లోనే ఉన్నారు. ఆయన క్షేమంగానే ఉన్నారని, అన్ని ముందస్తుచర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు. మంత్రి నివాసం వద్ద గట్టి బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటలకు 112 ఎమర్జెన్సీ హెల్ప్ లైన్‌కు గడ్కరీ ఇంటివద్ద బాంబుపెట్టామని, అది పేలడానికి సిద్ధంగా ఉందని ఒక ఫోన్‌వచ్చిందని, వెంటనే బాంబు స్క్వాడ్‌ను అక్కడికి పంపడంతో పాటు మంత్రి వ్యక్తిగత భద్రతా సిబ్బందినికూడా అప్రమత్తం చేశామని జోన్1 డీసీపీ రిషికేష్ రెడ్డితెలిపారు. గడ్కరినివాసంలో ఎలాంటి బాంబు కనిపించక పోవడంతో అది ఉత్తుత్తి బెదిరింపేనని తేలినట్టు చెప్పారు. పట్టుబడిన నిందితుడికి ఎలాంటి క్రిమినల్ రికార్డు లేదని, అతని ఫోన్ నుంచి కాల్ రావడంతోఅరెస్టుచేసి మరింత సమాచారం రాబడుతున్నామని వివరించారు.

## ఐసియులో జెంఎంఎం నేత శిబుసోరెన్

>> పర్యవేక్షణలో ఉంచారని, ప్రస్తుతం ఐసియులో ఉన్న సోరెన్‌ను పరిమిత వ్యక్తులను మాత్రమే కలిసేందుకు అనుమతి ఉందని చెపుతున్నారు. దిశోంగురుగాపిలుచుకునే తమ నేత సత్వరమే కోలుకుని జార్ఖండ్‌కు రావాలని ప్రజలంతా ప్రార్థిస్తున్నట్లు నాయకులు చెపుతున్నారు. న్యూరాలజీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ నిపుణుల వైద్యబృందం ఆయన్ను పర్యవేక్షిస్తోంది. ఆయనకు బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చిందని ఆకారణంగా ఆయన శరీరంలోని ఎడమభాగం పక్షవాతానికి గురయిందని వైద్యులు తెలిపారు. 81 ఏళ్ల శిబుసోరెన్ చాలాకాలంగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నారు. ఏడాదిగా ఆయనకు డయాలసిస్ చేస్తున్నారు. డయాబెటిస్‌కూడా ఉన్న ఆయన గుండెకు బైపాస్ సర్జరీకూడా చేయించుకున్నారు.

## ఎర్త్ డ్యామ్ గ్యాలరీపై ఇంత నిర్లక్ష్యమా?

>> ఇంజనీర్ కూడ ఏనాడు పత్రికా ప్రకటన చేయలేదు. నిపుణుల కమిటీ కూడ ప్రాజెక్టు పరిశీలించిన తర్వాత ఎర్త్ డ్యాం గ్యాలరీ ఎలా ఉందో చెప్పలేదు. నిపుణుల కమిటీ పరిశీలన తర్వాత కడప చీఫ్ ఇంజనీర్ శ్రీరామ చంద్రమూర్తి మాత్రమే మీడియాతో మాట్లాడారు. ఈ సంధర్భంగా కూడ గ్యాలరీకి సంబంధించిన సమాచారం ఏ మాత్రం వివరించలేదు. దీనికి సంబంధించి 'వార్త' క్షేత్రస్థాయిలో నిపుణుల కమిటీతో పాటు వెళ్లిన ఓ ఇంజనీరింగ్ అధికారిణి ఎర్త్ డ్యాం గ్యాలరీని నిపుణుల కమిటీ పరిశీలించిందా అని ప్రశ్నించగా లోపలికి వెళ్లేందుకు అవకాశం ఉన్నట్లు కనిపించలేదని వ్యాఖ్యానించారు. ఇక పోతే ఎర్త్ డ్యాం గ్యాలరీ అన్నమయ్య ప్రాజెక్టుకు ఎందుకంతా కీలకం అంటే ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సొరంగాలు పడటంతో విదేశి, స్వదేశి నిపుణుల పరిశీలన తర్వాత డ్రిల్లింగ్, గ్రౌటింగ్ పద్ధతిలో లిక్విడ్ సిమెంట్‌తో సొరంగాలను పూడ్చేందుకు చర్యలు చేపట్టారు. డ్రిల్లింగ్ గ్రౌటింగ్ చేపట్టిన తర్వాత 30ఏళ్ల క్రితం జరిగిన ఈ ప్రక్రియ సక్సెస్ అయిందా లేదా తెలుసుకునేందుకు అప్పటి సాంకేతిక పరిజ్ఞానం మేరకు ఎర్త్ డ్యాం గ్యాలరీని నిర్మించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అటు డయా ఫ్రం వాల్ నిర్మాణం కూడ కీలకమైందే. ఎర్త్ డ్యాం గ్యాలరీ డయా ఫ్రం వాల్ ఎర్త్ డ్యాం నిర్మాణం తర్వాత ప్రాజెక్టులో నీటి నిల్వ పరిశీలనకు నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టులో పూర్తి నీటి నిల్వ సామర్థ్యం మేరకు నీరు నిల్వ చేసిన తర్వాత డయా ఫ్రం వాల్ నిర్మాణం పక్కాగా నిర్మించినట్లు తేలింది. అంతేకాకుండా నదీ గర్భంలో బయటపడిన సొరంగాలను డ్రిల్లింగ్, గ్రౌటింగ్ పద్ధతితో పూడ్చిన తర్వాత కూడ ఎలాంటి లీకేజీ లేదని నిపుణుల కమిటీ ఎర్త్ డ్యాం గ్యాలరీని పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంటే ఈ ప్రాజెక్టులో నీరు భూగర్భంలో సొరంగాల ద్వారా ఎర్త్ డ్యాం నుంచి అవతలి వైపుకు నీరు లీకేజ్ కావడం లేదని తెలుసుకునేందుకు ఏకైక మార్గం గ్యాలరీ. గ్యాలరీ నిర్మాణంలో ఎక్కడ సిపేజి కన్పించిన ప్రాజెక్టులో నీటి నిల్వ అనుమానమే. అలాంటి కీలకమైన ఎర్త్ డ్యాం గ్యాలరీని కనీస పరిశీలన ప్రాజెక్టు అధికారులు ఎందుకు చేయలేదు. ప్రాజెక్టులో పూర్తిగా నీటి ప్రవాహం నిలిచిపోయిన తర్వాత కూడ లోపల పరిస్థితి ఎలా ఉంది తెలుసుకునేందుకు కనీస ప్రయత్నం చేయలేదని తెలుస్తోంది. అదేకనుక గ్యాలరీలోపలికి వెళ్లేందుకు అవసరమైన పూడిక తొలగించి ఉన్నట్లు అయితే నిపుణుల కమిటీ ప్రాజెక్టు పునర్నిర్మాణ విషయంలో ఒక అవగాహణకు వచ్చేందుకు అవకాశం ఉండేది. అయితే నిపుణుల కమిటీ మొత్తం ప్రాజెక్టు పునర్నిర్మాణ విశయంలో నదీ అంతర్భాగంలో భౌగోళిక పరిస్థితులు తెలుసునేందుకు 'జియో ఫిజికల్ ఇన్వెస్టిగేషన్' సిఫార్సు చేసినట్లు సమాచారం. ఏది ఏమైనా ఎర్త్ డ్యాం గ్యాలరీ పట్ల ప్రాజెక్టు అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపారని తెలుస్తోంది.

కాగా 2021 నవంబర్ 19 రాత్రి భారీ వరదలు పోటెత్తడం వల్ల ఎర్త్ డ్యాం గ్యాలరీ కొట్టుకుపోయిన విశయం తెలిసిందే. ఈ సంధర్భంగా ప్రాజెక్టుకు ఎన్ని లక్షల క్యూసెక్కుల నీరు వరద వచ్చిందనేందుకు ప్రాజెక్టు అధికారుల వద్ద స్పష్టమైన సమాచారం లేదు. ఎంత వరద వచ్చిందని తెలుసుకోవాలంటే సిడబ్ల్యూసి ప్రాజెక్టు కింది భాగంలో చెయ్యేరు వంతెన వద్ద వరద ప్రవాహాన్ని బట్టి తెలుసుకొనే అవకాశం ఉంది. అంతేకాకుండా చెయ్యేరు నదీ పరివాహక ప్రాంతం నుంచి వచ్చిన వరద నీటిని పెన్నా నదీ క్యాచ్‌మెంట్ ఏరియా నుంచి వచ్చే వరద నీటిలో తీసివేస్తే ఆ రోజున సంగం వద్ద ఎంత వరకు వరద వచ్చిందని తెలిపోయే అవకాశం ఉంది. ఇవన్నీ ఎందుకు ప్రస్తావించాల్సి వస్తుందంటే కేవలం 2.242 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం మాత్రమే కలిగిన అన్నమయ్య ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత కేంద్ర జలసంఘం డిజైన్ ప్రకారం నీటి విడుదల సామర్థ్యం 2.85లక్షల క్యూసెక్కులు. అదే 78 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం ఉన్న రాష్ట్రంలోనే పెద్ద ప్రాజెక్టులలో ఒకరైనా సోమశీల ప్రాజెక్టు నీటి విడుదల సామర్థ్యం కూడ దాదాపు 7లక్షలే. అన్నమయ్య ప్రాజెక్టుకు కేవలం బాహుదా, పింఛా, పాపాగ్ని, చెయ్యేరు నదుల కలయిక ద్వారా వచ్చే వరద నీరు మాత్రమే ఉంటుంది. అదే పెన్నానదికి మరెన్నో నదులు, ఉప నదులు ద్వారా వరద నీరు ప్రవహించి సోమశీలకు చేరుతుంది. ఈ విధంగా పెన్నా నదీ పరివాహక వరద నీటితో పోటెత్తే పరిస్థితితో చెయ్యేరు నదికి వచ్చే వరద నీటిని లెక్క వేస్తే సాంకేతికంగా నామమాత్రంగానే కనిపిస్తుంది. 78టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం కలిగిన సోమశీల ప్రాజెక్టులో నీటి విడుదల లెకానిజంను పరిశీలిస్తే అన్నమయ్య ప్రాజెక్టుకు వరదలు వచ్చినప్పుడు జరిగిన దురదృష్టకర దుర్ఘటనకు ఏదో బలమైన నిర్లక్ష్యం స్పష్టంగా తెలుస్తోంది. అధికారులు చెబుతున్న వరద నీటి లెక్కలు నిజమేనా అన్న అనుమానాన్ని కలిగిస్తున్నాయి. ఏది ఏమైనా నిపుణుల కమిటీ నివేదికలో అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి సంబంధించి స్పష్టమైన సమాచారం బయట పడనుంది. అధికారుల పాత్ర కూడ తేలనుంది.

### వారం - వర్జ్యం

తేది : 04-08-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
దశమి ఉ.11.39
అనూరాధ ఉ.9.11
వర్జ్యం మ.3.17-5.01
దు.ము.12.40-1.31, 2)మ.3.14-4.05
శుభసమయం : ఉ.6.30-7.30
రాహుకాలం - ఉ.7.30-9.00

### వార్తాఫలం

మేషం : ఓర్పు, నేర్పులతో ముఖ్య వ్యవహారాలు సానుకూలపరచుకునే యత్నాలుచేస్తారు.

వృషభం : ఉద్యోగులకు బదిలీల సూచన. వ్యాపారాలలో స్వల్పమార్పులు ఉంటాయి.

మిథునం: స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి. నూతనవ్యక్తుల పరిచయమై మాట సహాయం అందిస్తారు.

కర్కాటకం : నూతన ప్రయత్నాలు నిదానంగా నెరవేరతాయి. ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది.

సింహం:విలాసజీవితం సాగిస్తారు. పాతబాకీలు వసూలవుతాయి. ఆస్తివివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

కన్య : ఇంటర్వ్యూలకు హాజరవుతారు. వివాహ, ఉద్యోగ యత్నాలు సాగిస్తారు. వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి

తుల : రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి యోగదాయకంగా ఉంటుంది. కోపతాపాలకు దూరంగా ఉండండి.

వృశ్చికం:ఆర్థికపరమైన లావాదేవీలలో ఆటుపోట్లు తొలగుతాయి. ఆరోగ్యపరమైన సమస్యలు తొలగుతాయి.

ధనుస్సు: శత్రువులు సైతం మిత్రులుగా మారుతారు. గృహం, స్థలాలు కొనుగోలు యత్నాలు సాగిస్తారు.

మకరం: కోర్టుకేసులు పరిష్కారదశకు చేరుకుంటాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

కుంభం: విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి.

మీనం : భాగస్వామ్యవ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి. అనుకోని అవకాశాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నోటిఫైకాని స్టేషన్‌లో కేసు చెల్లదు..

>> తరపున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ...సాంకేతిక కారణాలు చూపి ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని కోరలేరని తెలిపారు. ఎసిబి విభాగంలోని జాయింట్ డైరెక్టర్ల కార్యాలయాలను పోలీస్ స్టేషన్లుగా గుర్తిస్తూ 2003లో ప్రభుత్వం జిఓ ఇచ్చిందన్నారు. పునర్విభజన చట్టం లోని సెక్షన్లు 101,102 ప్రకారం రాష్ట్ర విభజన అనంతరం ఆ చట్టాలు అమల్లో ఉంటాయని తెలిపారు. విజయవాడ లోని ఏసీబీ సీఐయూ కార్యాలయాన్ని పోలీస్‌స్టేషన్‌గా నోటిఫై చేస్తూ 2022లోనే నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ,కేసులు నమోదు చేసేందుకు వాటికి తాత్కాలికంగా అర్హత ఉంటుందన్నారు.

## 'దర్శన' కష్టాలు తప్పవా?

>> ప్రస్తుతం విదేశాల్లో అమలుచేస్తున్న గూగుల్, టిసిఎస్ సంస్థల సహకారం కోరినా తిరుమలలో తొలుత ప్రయోగాత్మక అమలులోనూ సందిగ్ధాలు ఎదురయ్యాయి. ఓ దశలో దీన్ని అమలుచేయడం కష్టమని సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సంస్థలు వ్యక్తంచేశాయి. దీంతో పాలకమండలి, టిటిడి అధికారులు కూడా ప్రత్యామ్నాయంగా అలిపిరి వద్ద బేస్‌క్యాంప్ నెలకొల్పి సకల సౌకర్యాలు కల్పించాలనే నిర్ణయంతో కార్యాచరణ మొదలుపెట్టారు. దేశం నలుమూలల నుండేగాక విదేశాల నుండి విచ్చేస్తున్న భక్తులకు వసతి,దర్శన సదుపాయాలు మరింత సులభం చేయడానికి వీలుగా తిరుపతి అలిపిరి వద్ద బేస్‌క్యాంపు ఏర్పాటు సిద్ధమవుతోంది. సుమారు 15హెక్టార్ల విస్తీర్ణంలో అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడే భక్తులకు వసతి సౌకర్యంతో బాటు దర్శన టిక్కెట్లు, టోకెన్లు జారీచేసే కౌంటర్ల ఏర్పాటు జరగనుంది. ప్రస్తుత పరిస్థితుల్లో 40వేలమంది భక్తులు దాటితే ఇక క్యూలైన్లు చాంతాండంత దూరం వ్యాపించడం,సర్వదర్శనానికి వారాంతం, రద్దీరోజుల్లో 24గంటల నుండి 30 గంటలు నిరీక్షించాల్సిన పరిస్థితులు వున్నాయి. ఏడుకొండలస్వామి క్షణకాల దర్శనమ్ సామాన్యభక్తుడికి ఇబ్బంది లేకుండా చూడాలనే ఉద్దేశ్యం టిటిడి పాలకమండలి ఛైర్మన్‌తోబాటు టిటిడి ఇఒ,అదనపు ఇఒల ఆలోచన. ప్రతి భక్తుడు గోవిందుని దర్శనానంతరం తిరుగుప్రయాణంలో సంతోషంగా వెళ్లాలనే ఆలోచన అధికారుల్లో బలంగా వ్యక్తమవుతోంది. అన్నిరోజుల్లోనూ సుమారుగా 30వేలమందివరకు ఎలాంటి టిక్కెట్లు, టోకెన్లు లేకుండా సాధారణ సర్వదర్శనమ్‌లోనే స్వామివారిని దర్శనం చేసుకొంటున్నారు.ఈ నేపథ్యంలో రోజువారీగా 80వేలమంది భక్తులకు తిరుమలేశుని దర్శనమ్ చేయించే అవకాశం కలుగుతోంది. మిగిలిన మరో 30-40వేలమందిభక్తులు వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనో, వెలుపల క్యూలైన్లలోనిరీక్షణ తప్పడం లేదు. రెట్టింపవుతున్న భక్తులకు సకాలంలో కిలోమీటర్లు క్యూలైన్లలోగాక మరో వైకుంఠమ్ 3 కాంప్లెక్స్ నిర్మించి సౌకర్యాలు కల్పించడమే మంచిదనే అనుభవజ్ఞుల సూచనలు.

## మెగా డిఎస్సీ తుది 'కీ' పై ఫిర్యాదు

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డీఎస్సీ తుది 'కీ'లోనూ కొన్ని ప్రశ్నలకు జవాబులు తప్పుగా ఉన్నాయని నెల్లూరుకు చెందిన ఓ అభ్యర్థి డీఎస్సీ హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. జులై ఒకటిన ఉదయం విడతలో నిర్వహించిన ఎస్జీటీ పరీక్షలో నాలుగు ప్రశ్నలకు తుది 'కీ'లో తప్పులు దొర్లాయని పేర్కొన్నారు. ప్రాథమిక 'కీ'పై అభ్యంతరాలు తెలిపిన పరిగణనలోకి తీసుకోలేదని వెల్లడించారు. వీటిని పరిశీలించాలని అభ్యర్థించారు. ప్రైమరీ కీలో అభ్యంతరాలు తెలిపినప్పటికి తగిన రీతిలో స్పందించలేదని ఫిర్యాది పేర్కొన్నారు. అభ్యంతరాలు వేటిని పట్టించుకోకుండా తుది కీ విడుదల చేసారన్నారు. దీనిపై సవరణతో పాటు వివరణ కావాలన్నారు.

## అనధికారిక హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలపై
# మార్గదర్శకాలు రూపొందించిందా!
### ప్రభుత్వం వివరాలతో నివేదిక ఇవ్వాలన్న హైకోర్టు

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** హోర్డి ంగ్‌లు, ఫ్లెక్సీలు,బోర్లు ఏర్పాటుకు అనుమతిచ్చే విషయంలో నగరపాలక సంస్థలు,పురపాలక సంస్థలు,స్థానిక సంస్థలకు మార్గదర్శనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా విధానాన్ని రూపొందించిందా? వర్షం,బలమైన గాలులు వీచినప్పుడు వాటి వల్ల ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అందులో పొందుపరి చారా? రాష్ట్రంలో అధికారికంగా ఏర్పాటు చేసిన ప్రచార బోర్డులు,హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఎన్ని అనధికారికంగా ఏర్పాటు చేసినవెన్ని, ఇలాంటి వాటిపై అందిన ఫిర్యాదులెన్ని, వాటిలో ఎన్నింటిని పరిష్కరించారు'అని హైకోర్టు ప్రశ్నించింది. ఈ వివరాలతో నివేదిక ఇవ్వాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్,జస్టిస్ చీమలపాటి రవిలతో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ ఉత్తర్వులిచ్చింది. తగిన సమయంలో పిల్‌పై విచారణ చేపడతామంటూ వాయిదా వేసింది. అక్రమంగా ఏర్పాటు చేస్తున్న హోర్డింగ్‌లు,బ్యానర్లను తొలగించడంలో అధికారులు విఫలమయ్యారంటూ డాక్టర్ అగరాల ఈశ్వర్‌రెడ్డి 2018లో హైకోర్టులో పిల్ వేశారు. ఇటీవల విచారణ జరిపిన ధర్మాసనం నగరాలు,పట్టణాలు ఉన్నది విచ్చలవిడిగా హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడానికి కాదని ఘాటుగా వ్యాఖ్యానించింది. వాటి వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వెల్లడించింది. వీటిని నియంత్రించాలని పేర్కొంది. తాజాగా జరిగిన విచారణలో అమికస్ క్యూరీ వివేక్ చంద్రశేఖర్ అనధికారిక హోర్డింగ్‌లు,ఫ్లెక్సీల బ్యానర్ల తొలగింపుపై గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కోర్టు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి నుంచి నివేదిక కోరింది.

## తిరుమల సమాచారం

## శ్రీవారి పవిత్రోత్సవాలకు నేడు అంకురార్పణ
### రేపటి నుండి మూడురోజులు ఉత్సవాలు

**తిరుమల,ఆగస్టు 3ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవ సాంప్రదాయం ప్రకారం జాతశౌచం, మృతశౌచం వంటి సమయాల్లో తెలిసీతెలియకో భక్తులు, ఆలయ సిబ్బందిచేత కలిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా జరిపించే పవిత్రోత్సవాలకు నేడు(సోమవారం) రాత్రికి అంకురార్పణ జరగనుంది. శ్రీవేంకటేశ్వరస్వామికి ఆగస్ట్ 5వతేదీ (రేపటి)నుండి 7వరకు మూడురోజులు పవిత్రోత్సవాలు అత్యంత శాస్త్రోక్తంగా జరిపిస్తారు. శ్రీవారి ఆలయంలోని సంపంగిప్రాకారంలో కల్యాణోత్సవ మండపంలో మూడురోజులు జరిగే పవిత్రోత్సవాల కారణంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు రద్దుయ్యాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాలలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయ



కుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాల్లో శ్రీదేవిభూదేవి సమేల మలయప్పస్వామికి 5న పవిత్ర ప్రతిష్ట, 6న పవిత్ర సమర్పణ, 7న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయి. ఆలయంలో రేపటి నుండి మూడురోజులు అష్టదళపాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దయ్యాయి.

## డిగ్రీ అడ్మిషన్లకు 18న నోటిఫికేషన్
### 27న సీట్ల కేటాయింపు, 28 నుంచి తరగతులు


**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:**డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి తాత్కాలిక షెడ్యూలు రూపొందించింది. ఈ నెల 19న నోటిఫికేషన్ జారీ చేయాలని భావిస్తోంది. ఈలోగా ఈ నెల 4 వరకు కాలేజీలు కోర్సులను సింగిల్ మేజర్‌లోకి మార్చుకునేందుకు గడువు పొడిగించింది. 7న సింగిల్ మేజర్‌పై నిబంధనలు జారీ చేయనుంది. 9 నుంచి 16 వరకు కాలేజీలకు యూనివర్సిటీలు అఫిలియేషన్లు మంజూరుచేస్తాయి. 18 నుంచి 20 వరకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చు. 21 నుండి 24 వరకు వెబ్ ఆప్షన్ల ఎంపికకు గడువు ఇస్తారు. 27న సీట్లు కేటాయించి, 28 నుంచే తరగతులను ప్రారంభిం చేందుకు అనుమతిస్తారు. కాగా,ఈ ఏడాది నుంచి ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ ధరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించారు. విద్యార్థులు నేరుగా కాలేజీలకు వెళ్ళి దరఖాస్తు సమర్పిస్తారు. అయితే దానిని కూడా ఆన్‌లైన్ చేస్తారు. ఒక వేళ విద్యార్థి ఆఫ్‌లైన్,ఆన్‌లైన్ రెండింటి లోనూ ధరఖాస్తు చేసుకుంటే ఆన్‌లైన్ దరఖాస్తుకు తొలి ప్రాధాన్యత ఇస్తారు. ఆఫ్‌లైన్‌లో కోరుకున్న కాలేజీల్లో సీటు రాకపోతే ఆన్‌లైన్ ఎంపికలు తర్వాతి ప్రాధాన్యతలో ఉంటాయి.

## రైల్వేలో ప్రారంభమైన స్వచ్ఛత పక్షోత్సవం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 3,ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మగాంధీ కలలుగన్న పరిశుభ్రమైన భారతావని సాధించడమే లక్ష్యంగా స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం 11వ వార్షికోత్సవం సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో శుక్రవారం లాంచనంగా ప్రారంభించామన్నారు.

**స్వచ్ఛత అభియాన్-25 షెడ్యూల్:** ఈ సందర్భంగా సంబంధిత ఉన్నతాధికారులు మాట్లాడుతూ స్వచ్ఛత అభియాన్-25 కార్యక్రమం 11వ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం నుంచి స్వాతంత్ర్య దినోత్సవం వరకు ప్రతిరోజు చేపట్టే కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ నెల 4న రైల్వే స్టేషన్‌లు, కాలనీ,రైల్వే పరిసరాల్లో శ్రమదానం, 5న బయోటాయిలెట్ వినియోగంపై అవగాహన, 6,7వ తేదీల్లో వర్క్‌స్పాట్‌లలో పరికరాల శుభ్రత, 8న డస్ట్ బిన్‌ల వినియోగం, 9న ప్లాస్టిక్ వాడకం నిషేధం, 10న రైల్వే స్టేషన్‌లు, కార్యాలయాల్లో దివ్యాంగులటాయిలెట్లు వినియోగం, 11న సఫాయి కార్మికులకు హెల్త్ క్యాంపులు, 12న రైల్వే క్యాంటీన్‌లు, ఫుడ్‌స్టాల్స్,పాంట్రీకార్‌లలో పరిశుభ్రత, 13న నీటి ప్లాంటు, ఫిల్టర్లు, 14న రైలు మార్గాలను శుభ్రం చేయడం, 15న స్వచ్ఛత అభియాన్ పక్షంరోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

## కోదండరామునికి బంగారు తులసి హారం



**తిరుమల,ఆగస్ట్ 3ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబధంగా ఉన్న తిరుపతిలోని కోదండరామ స్వామికి ఓ దాత బంగారుతులసీ హారం విరాళంగా అందజేశారు. బెంగుళూరుకు చెందిన ఆ దాత 257గ్రాములతో 26లక్షలు రూపాయలు విలువైన బంగారు తులసీ దళాలపై గాయత్రి బీజాక్షరాలు చెక్కబడిన హారంను ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ ప్రధాన అర్చకులు ఆనందకుమార్‌దీక్షితులు,ఆలయ ఇన్‌స్పెక్టర్ సురేశ్‌కు అందించారు. ఈ హారాన్ని స్వామి వారికి అలంకరించారు.

## విద్యుత్తులో రెవెన్యూ లోటును సర్దుబాటు చేసుకుంటాం
### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు రంగంలో రెవెన్యూ లోటును సర్దుబాటు చేసుకుంటాం.వినియోగదారుడిపై భారం వేయమని ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ స్పష్టం చేశారు. ప్రతి ఐదేళ్ళకు ఒకసారి రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థల ఆదాయ వ్యయాల నివేదికను సమీక్షించే విధానం 2006-07 నుంచి అమల్లోకి వచ్చింది. ఆ మేరకు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలికి రెవిన్యూ గణాంకాలను సమర్పించాలి.అందులో భాగంగానే 2019-20 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకూ ఆర్థికాంశాల నివేదికను ఈఆర్‌సీకి అందచేశాం. నివేదికలో పేర్కొన్న రెవిన్యూ లోటును వచ్చే వార్షిక ఆదాయ వ్యయాల నివేదిక(ఏఆర్ఆర్)లో సర్దుబాటు చేసుకుంటాం.ఈ నివేదికలపై ప్రభాభిప్రాయ సేకరణలో వచ్చిన అభ్యంతరాలను కూడ పరిగణలోకి తీసుకుంటాం. ఈఆర్‌సీ ఇచ్చిన



నోటీసుకు ప్రభుత్వ నిర్ణయాన్ని ఈ నెల 29న వెల్లడిస్తాం'అని విజయానంద్ పేర్కొన్నారు.

## ప్రత్యేక రైళ్లు సెప్టెంబరు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 3,ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ ప్రస్తుతం నడుపుతున్న ప్రత్యేక రైలు సర్వీసులను సెప్టెంబరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి బుధవారం విశాఖపట్నం నుంచి తిరుపతికి బయలుదేరే నెంబర్ 08547రైలు ఈ నెల 6నుంచి సెప్టెంబరు 24వరకు పొడిగించారు. తిరుగు ప్రయాణంలో ప్రతి గురువారం తిరుపతి నుంచి విశాఖకు బయలుదేరే నెంబర్ 08548ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7నుంచి సెప్టెంబరు 25వరకు పొడిగించారు. అలాగే ప్రతి శుక్రవారం విశాఖ నుంచి చర్లపల్లికి బయలుదేరే నెంబర్ 08579రైలు ఈ నెల 8నుంచి సెప్టెంబరు 26వరకు పొడిగించగా, ప్రతి శనివారం చర్లపల్లి నుంచి విశాఖకు బయలుదేరే నెంబర్ 08580రైలు ఈ నెల 9నుంచి సెప్టెంబరు 27వరకు పొడిగించారు.

## ఎఐతో శీఘ్రదర్శనం అసంభవం
### భక్తులకు మెరుగైనసౌకర్యాలపై దృష్టి పెట్టాలి: తిరుమలలో మాజీ ఇఒ ఎల్వీసుబ్రమణ్యం

**తిరుమల,ఆగస్టు 3ప్రభాతవార్తప్రతినిధి:** కృత్రిమ మేధస్సు(ఎఐ)తో శీఘ్రదర్శనం చేయించడమనేది అసంభవమని, భక్తులకు దేవుని దర్శనం గంట,రెండుగంటల్లో చేయిస్తామని చెప్పడం విరమించుకోవాలని టిటిడి మాజీ ఇఒ,ప్రభుత్వ మాజీ సిఎస్ ఎల్వి సుబ్రమణ్యం సూచించారు. కొందరు భక్తులు ఏఐ గురించి చర్చించుకోవడం విన్నానని, అయితే అలా చేయడం మంచిదికాదన్నారు.భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పనపై దృష్టి పెట్టాలని అన్నారు.ఎఐ పేరుతో టిటిడి నిధులను వృధాచేయడం మానుకోవాలన్నారు. ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చిన ఎల్వి ఉదయం విఐపి బ్రేక్‌దర్శన సమ



యంలో ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడ్ని దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బిఇఎస్ఎస్‌కు ఇఆర్‌సి గ్రీన్ సిగ్నల్

**విజయవాడ,ఆగస్టు 3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం (బీఈఎస్ఎస్)ను అమలు చేసేందుకు విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్‌సీ)ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో పవర్ సిస్టం డెవలప్‌మెంట ఫండ్(పీఎస్‌డీఎఫ్) కింద నిధులు వ్యయం చేసేందుకు కూడ ఈఆర్‌సీ అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఏపీఈఆర్‌సీ ఉత్తర్వుల జారీ చేసింది. సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో పగటి పూట ఉత్పత్తి అయిన విద్యుత్తును రాత్రి సమయంలోనూ వినియోగించుకునేందుకు వీలుగా బ్యాటరీ స్టోరేజీ విధానాన్ని వాడుకోవాలని కేంద్ర ఇంధన శాఖ రాష్ట్రాలకు సూచించింది. ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఇంధన శాఖ నిర్ణయించింది. ప్రధానంగా గిరిజన తండాల్లో సౌర విద్యుత్‌ను బ్యాటరీలో నిక్షిప్తం చేసి రాత్రి సమయంలో వాడుకునే పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు ఇప్పటికే కార్యాచరణను రూపొందించాయి. ఈ కార్యాచరణపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. ఈ ఉత్తర్వును పరిశీలించిన ఈఆర్‌సీ వయబిలిటీ గ్యాఫ్ ఫండింగ్(వీజీఎఫ్) కింద బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంకు నిధులు వ్యయం చేసుకోవచ్చుంటూ ఏపీ ట్రాన్స్‌కోకు అనుమతి ఇచ్చింది. నోడల్ ఏజెన్సీగా ఏపీ ట్రాన్స్‌కో బీఈఎస్ఎస్ కోసం టెండర్లు పిలవనుంది.

## కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు ఒకే విడత రూ.20వేలు చెల్లించాలి

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు అన్నదాతా సుఖీభవ పథకం నిధులు ఒకే విడత కింద రూ.20 వేలు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాధా కృష్ణ, ఎం హరిబాబు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి రైతుకూ అన్నదాతా సుఖీభవ పథకం వర్తింపజేయాలన్నారు. భూమి లేని కౌలు రైతులందరికీ ప్రభుత్వం రూ.20 వేలు ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో ముందస్తుగా వారందరినీ గుర్తించి కార్డులు మంజూరు చేయాలన్నారు. 10లక్షల మంది కౌలు రైతులకు కార్డులివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నా.. ఇప్పటి వరకు 3 లక్షల మందికి కూడా ఇవ్వలేదన్నారు. 2019 పంట సాగు హక్కు చట్టంలో మార్పులు చేసి భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులందరినీ గుర్తించి ప్రభుత్వ పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్భాటం చేసిన టిడిపి ప్రభుత్వం.. నూతన చట్టం మాత్రం అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వంలో 53.58 లక్షల మందికి పెట్టుబడి సాయం ఇవ్వగా, ప్రస్తుతం 46.68 లక్షల మందికి మాత్రమే ఇచ్చారన్నారు. అందులో 6.72 లక్షల మందిని అనర్హులుగా ప్రకటించారన్నారు.

## రోజులతరబడి షెడ్లలో పడిగాపులు మంచిదా!?
### భక్తుల దర్శన ఇబ్బందులు తొలగించేందుకే ఎఐ: టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు



**తిరుమల, ఆగస్టు 3ప్రభాతవార్తప్రతినిధి:** అనాది కాలం నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న సామాన్యభక్తుల రద్దీ ఎక్కువవడంతో రోజుల తరబడి షెడ్లలో, కంపార్టుమెంట్లలో పడిగాపులుకాయడం మంచిదేనా అనే ప్రశ్న టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు గుప్పించారు. ఉచితంగా గూగుల్, టిసిఎస్ సంస్థలు భక్తుల దర్శన కష్టాలను తొలగించి ,జాప్యాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)టెక్నాలజీ ద్వారా సామాన్యభక్తులకు వీలైనంత వరకు దర్శన నిరీక్షణ సమయం తగ్గించాలని చూస్తున్నామన్నారు. ప్రపంచం మొత్తం అన్ని రంగాల్లో ఎఐ విస్తరిస్తుంటే టిటిడిలో భక్తుల శీఘ్రదర్శనాలకు సంబంధించి ఎఐ టెక్నాలజీ నిరుపయోగమని మాజీ ఇఒ,మాజీ సిఎస్ ఎల్వీసుబ్రమణ్యం వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఛైర్మన్ అసహనం చెందారు. దాతల సహాయంతో టిటిడి ఉచితంగా చేస్తున్న పనిని కూడా వృధా అని అనడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. ఇతర సంస్థల సహకారంతో ఎఐ టెక్నాలజీని ఉపయోగించి 2గంటలలోపు భక్తులకు దర్శనం కల్పించాలని టిటిడి పాలకమండలి ముందుకు అడుగేస్తున్న సమయంలో విశ్రాంత ఇఒ అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయడం బాదాకరమన్నారు. దర్శనాల ఆలస్యాన్ని నివారించడానికే ఎఐ వినియోగించాలని ఆలోచన అన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి కాకాని వెంకట రత్నం జయంతి



ఠాగూర్ లైబ్రరీకి 100మంది విద్యార్థు లకు శాశ్వత సభ్యాత్వాన్ని గ్రంథాలయాధికారికి చెల్లిస్తున్న కాకాని తరుణ్

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్గీయ మాజీ మంత్రి కాకాని వెంకటరత్నం 125వ జయంతిని ఠాగూర్ స్మారక గ్రంథాలయం లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మనవడు కాకాని తరుణ్ వెంకటరత్నం యొక్క విశిష్ట సేవలు గురించి ప్రస్తావించారు. గుర్తుగా ఠాగూర్ గ్రంథాలయానికి ఏపీఎస్ఆర్ఎం పాఠశాల లోని 100మంది విద్యార్థులకు శాశ్వత సభ్యత్వం కట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పేద విద్యార్థులకు ఎంతో సేవ చేయొచ్చు అని ఆ విదంగా , నలుగురికి సహాయం చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ గ్రంథాలయానికి విద్యార్థులు వచ్చి చదువుకొనుటకు విద్యార్థుల కొరకు సభ్యత్వం ఇప్పించడం సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు అందరూ కూడా ఉన్నత స్థాయికి చేరటానికి గ్రంథాలయ సంస్థ మరియు సిబ్బంది ఎంతో కృషి చేయుచున్నారని దానిని మీరు అందరూ సద్వినియోగపరచుకొని ఉన్నత స్థానాలు అందుకోవాలని కోరారు. స్వర్గీయ కాకాని వెంకటరత్నం గారి జయంతి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. వెంకటరత్నం గారి పేరుతో ఉన్నటువంటి గ్రంథాలయం ఎంతోమందికి ఉపయోగపడుతున్నందుకు పుట్టినరోజు కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఠాగూర్ గ్రంథాలయం సిబ్బంది అధికారులు నిస్వార్థంగా సేవ చేస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.కాకాని తరుణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు ఠాగూర్ గ్రంథాల అధికారి కే.రమాదేవి తెలియజేశారు.

## వెంకన్న దర్శనానికి 18గంటలు

**తిరుమల,ఆగస్టు3ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతంతో ఆదివారం ఉదయానికి తిరుమల భక్తజనసంద్రంగా కొనసాగుతోంది.వారాంతంలోనేగాక సాధారణరోజుల్లోనూ తిరుమలలో భారీగా భక్తులు ఉంటున్నారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 28కంపార్టుమెంట్లు నిండిపోయాయి. స్వామివారి సర్వదర్శనానికి 18గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరేడుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు



మహాలఘు దర్శనం చేయించారు. శనివారం రాత్రి వరకు 82,367మంది భక్తులు గోవిందుడ్ని దర్శనం చేసుకున్నారు.

## సామర్లకోటలో తల్లి, ఇద్దరు కుమార్తెలు దారుణ హత్య
### ప్రత్యేక క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్లు ఆధారాలు సేకరిస్తున్నాయి: ఎస్పీ బిందు మాధవ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 3 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా,సామర్లకోట సీతారామ కాలనీలో దారుణం జరిగింది. తల్లి, ఇద్దరు కూతుళ్లను దారుణంగా హత్య చేసిన ఘటన చోటు చేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తులు తలలు పగలగొట్టి ముగ్గురిని హతమార్చినట్టు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. మృతులను ములపర్తి మాధురి, కుమారి, జెసిలని తెలిసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రసాద్, మాధురి దంపతులు కూతుళ్ళతో కలిసి స్థానిక సీతారామ కాలనీలో నివాసం ఉంటున్నారు. ప్రసాదు ప్రైవేటు డ్రైవర్గా పనిచేస్తున్నాడు. మాధురి ఇంటిలోనే ఉంటుంది. గత రాత్రి డ్యూటీ కి వెళ్ళిన ప్రసాద్ ఉదయం ఇంటికి వచ్చేసరికి భార్య,ఇద్దరు కూతుళ్లు రక్తపు మడుగులో పడిపోయి ఉండడం చూసి ప్రసాద్ షాక్ గుర



య్యాడు. దాంతో ప్రసాద్ కేకలు అరుపులు పెట్టడంతో చుట్టుపక్కల వారు వచ్చి సంఘటనను చూసి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీతారామ కాలనీలో ఒకేసారి ముగ్గురు హత్యకు గురికావడం స్థానికంగా సంచలనం సృష్టించింది. ఘటనా స్థలాన్ని పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు పరిశీలించారు.

భర్త ప్రసాద్ ఇంట్లో వెనుక వైపు తలుపులు తెరిచి ఉండ టంతో పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తు న్నారు. మృతుల తలలపై దారుణంగా సుత్తితో దుండగులు కొట్టినట్లు పోలీసులు కనుగొ న్నారు. అలాగే వీరికి ఎవరితోనైనా శత్రుత్వం గాని, కుటుంబ కలహాలు ఉన్నాయా అనే కోణం లో పోలీసులు విచారణ చేపట్టారు. ముగ్గురిని మర్డర్ సంఘటన ఇప్పుడు సంచలనం గా మారింది.

ఈ ఘటనపై జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లా డుతూ ములపర్తి మాధవి, ఇద్దరు కూతుర్లు 6,8 సంవత్సరాల పిల్లలు ఇంట్లో చనిపోయి పడి ఉండడం కనిపించారని భర్త ప్రసాదు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చార న్నారు. ఘటన సంబంధించి ప్రత్యేక క్లూస్ టీమ్లు,డాగ్‌స్క్వాడ్లు ఆధారాలు సేకరిస్తున్నాయని త్వరితగతిన నిందితులను పట్టుకునేందుకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాపట్ల జిల్లా క్వారీ ప్రమాదంపై న్యాయ విచారణ జరపాలి: సిపిఎం రాష్ట్రకమిటీ

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** బాపట్ల జిల్లాలో బల్లికురవ సమీపంలో సత్యకృష్ణ గ్రానైట్ క్వారీలో ఈ రోజు బండరాళ్ళు పడి ఏడుగురు మరణించడం పట్ల సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. చనిపోయినవారి కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, గాయపడిన వారికి సరైన వైద్యం, పది లక్షల సహాయం అందించాలని, క్వారీలో సరైన భద్రతా చర్యలు చేపట్టని యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ క్వారీ నిర్వహణకు ప్రభుత్వం అనుమతి లేదన్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపింది. క్వారీ యాజమాన్యం సరైన భద్రతా చర్యలు చేపట్టనందువల్లనే ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా అధికారులు అంచనాకు వచ్చినందున వెంటనే కారకులైన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేసింది. ప్రమాదానికిగల కారణాలపై న్యాయ విచారణకు ఆదేశించాలని సిపిఐ(యం) కోరింది. ఆమేరకు సీపీఎం ఒకప్రకటన విడుదల చేసింది.



## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి

**తిరుమల,ఆగస్టు 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాల ప్రజలకు మంచి కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు.

ఆదివారం ఉద యం తెలంగాణ ఎమ్మెల్యే గంగుల కమలా కర్, డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, తెలంగాణహైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ తదితరులు విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

**దొరవారిసత్రం, ఆగస్టు 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం అక్కరపాక గ్రామ సమీపంలోని బిపిసిఎల్ పెట్రోల్ బంకు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు వివరాల మేరకు నాయుడుపేట మండలం పుదురు గ్రామానికి చెందిన ఎల్లంపాటి భాను ప్రసాద్( 23), మూడునూరు గణేష (17), బట్ట అనీల్ మోటార్ సైకిల్‌లో పుదురు నుండి వరదయ్యపాలెం సమీపంలోని బత్తల వరం సమీపంలో ఉన్న వాటర్ ఫాల్స్ వద్దకు సరదాగా గడపడానికి బయలుదేరారు. అదే మార్గంలో నెల్లూరు నుంచి చెన్నై వైపు వెళుతున్న లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న మోటార్ సైకిల్ ఢీకొంది. ఈ ప్రమాదంలో భవాని ప్రసాద్, గణేషులు అక్కడికక్కడే మృతి చెందారు. బట్టా అనిల్ తీవ్ర గాయాలయ్యాయి.

అనిల్‌ను టోల్ ప్లాజా అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం మెరుగైన వైద్యం కొరకు తిరుపతిలోని ఓప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. అనంతరం ఎస్ఐ అజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సరుకుల నాణ్యతకు అధునాతన యంత్రాలు

**తిరుమల,ఆగస్టు 3ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసాదాల నాణ్యత మెరుగుపరిచి దేవునికి నివేదించే నైవేద్యాలను దిట్టంప్రకారం పాతరోజుల్లాగా గంగాళాల్లో స్వామివారిచెంత నివేదిస్తున్నారు. ఇవంతా నాణ్యతగా ఉండేలా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఇప్పుడు ఇందులో భాగంగా నైవేద్యప్రసాదాల తయారీకి వినియోగించే పరుకులు నాణ్యతగా ఉండాలని చూస్తున్నారు. ఇందుకోసం సరఫరా అయిన ఆహారపదార్థాల సరుకులు ఎంతవరకు నాణ్యత ఉన్నాయని తెలుసుకునేందుకు టిటిడి అధికారులు ఇటీవల 30లక్షలు రూపాయలు విలువచేసే రెండు



యంత్రాలనుకోయంబత్తూరునుండి తెప్పించారు. ఈ యంత్రాలను ఆలయానికి వెనుకవైపు సరుకులు నిల్వ ఉంచే గోదాములో ఏర్పాటుచేశారు. పప్పుదినుసులు, బియ్యం, జీడిపప్పు, చక్కెర, బాదం,ఎండుద్రాక్ష తదితర వాటిని కల్తీ ఉందా లేదా అని తెలుసుకోవడానికి యంత్రాలు ఉపయోగపడుతున్నాయి.

వార్త

మన జీవితానికి ఒక ఉద్దేశం, ఒక లక్ష్యం ఉంటేగాని అది జీవితం అనిపించుకోదు.

-రాచెల్

# ట్రంప్ ప్రేలాపనలు!

కలిసొచ్చే వారితో ఒకలా కలిసిరాని వారితో మరోలా వ్యవహరించడం స్థితప్రజ్ఞత అనిపించుకోదు. సాధారణంగా సామ,దాన భేద దండోపాయాల తర్వాత కానీ ఆఖరి అస్త్రం తీయరు. అది తెలివైనవారి లక్షణం. కానీ శ్వేతసౌధాధినేత ట్రంప్ మాత్రం కేవలం బెదరింపుల ద్వారానే సాటి దేశాలనుతన వైపు లాక్కోవాలనుకుంటున్నారు.యూరోపియన్ దేశాలతో ఆయనకు వాణిజ్య డీల్స్ కొంతమాత్రం కుదిరినా రష్యా, భారత్ వంటి దేశాల శైలి ఆయనకు మింగుడుపడటం లేదు. ఇప్పుడాయన వ్యవహరిస్తున్న తీరును దేశాలన్నీ తప్పుపడుతున్నాయి. ట్రంప్‌కు లొంగని తప్పని పరిస్థితులలో కొన్ని దేశాలున్నాయి. జీ హుజూర్ అంటున్నాయి. ఆ కోవలోనే ట్రంప్ తలపోసినట్లుంది. రష్యా, భారత్‌ల మీద దుర్భాషలతో విరుచుకుపడుతున్నారు. అమెరికా అనగానే పాలకులెవరైనా ఆయుధ వ్యాపారం కోసం ఇతర దేశాలను తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటారని ప్రపంచ చరిత్ర తెలిసిన వారందరికీ విదితమే. తాజాగా అమెరికా సామ్రాజ్యాధినేత మాత్రం తన వాచాలతతో తమతో బంధమున్న వారితో బంధాన్ని బలోపేతం చేసుకోవడం మాని, తెగిపోయే వ్యూహాలను పన్నడం ఆత్మహత్యాసదృశ్యం. తాను వద్దనుకున్న, తనకు కలిసిరాని వ్యాపారాలు చేసుకుంటున్న వారిని పక్కన పెడుతున్నారు.ఏకంగా మాటల యుద్ధం ప్రకటించేశారు.అమెరికాతో భారత్ సంబంధాలు బాగుండేవని, ఒకరకంగా చెప్పాలంటే ఈ రెండు దేశాలు మిత్రదేశాలనీ, ప్రపంచానికంతకూ తెలుసు. అలాగే రష్యాతో కూడా అమెరికా అంటీ ముట్టనట్లుగా ఉంటూనే పరోక్షంగా స్నేహ పాత్రతో వ్యవహరిస్తుందన్నది కూడా నిజమే. ఉక్రెయిన్‌తో సంధి చేసే విషయంలో తొలుత రష్యాను అంటకాగారు. యుద్ధం పరిసమాప్తి కాదని, రష్యా ఆలోచనమరోలా ఉందని అర్థమయ్యాక ట్రంప్ రష్యాను దూరం పెట్టారు. ఆయుధాలిస్తే రష్యాపై దాడులు చేయగలవా? అని ఉక్రె యిన్‌ను ఊరించారు. ఆయుధాలివ్వడం విషయం ఎలాఉన్నా ఆ తర్వాత అమెరికా రష్యాతో మంతనాలు లేవు. కలిసిరాని రష్యా, భారత్‌లతో అమెరికాకు దాదాపు బెడిసి కొట్టినట్లే ఉంది. ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి తమకన్నా చిన్న దేశాలను ఎగుమతి, దిగుమతులపై సుంకాల బేరంతో బెదరించడం మొదలుపెట్టారు. 20 రోజుల నాడు భారత్‌తో 'ట్రేడ్ డీల్' కుదురుతోందని ప్రపంచానికి ప్రకటించి సుకాలం బేరం ప్రారంభించారు. వ్యవసాయ,పాడి ఉత్పత్తుల విషయంలో భారత్ ససేమిరా అనడంతో ఆ 'డీల్' ముందుకు కదిలినట్లు లేదు. రష్యా, భారత్ దేశాల ఆర్థిక వ్యవస్థల్లో ఎలాంటి సంక్షోభమూ లేదు. కనుచూపు మేరలో అలాంటి భయాలు లేవని చెప్పాలి. భారత్‌ను ట్రంప్ అష్టదిగ్బంధం చేయాలనుకుంటున్నారో ఏమోకానీ నేరుగా కార్యాచరణలో దిగారు. ఇరాన్‌తో చమురు వ్యాపారం చేస్తోందన్న కారణంగా '6' భారతీయ కంపెనీలపై అమెరికా ఆంక్షలు విధించింది! ఇప్పటికే భారత్‌పై 25 శాతం సుంకాలతోపాటు పెనాల్టీ కూడా విధించింది.రష్యా,భారత్ దేశాలు ఎలాంటి ఆర్థిక దిగజారుడు ఉన్నా తాము ఆలోచించబోమనీ ట్రంప్ అంటున్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలు ఉక్రెయిన్‌పై దాడులు ఆపాలని కోరుకుంటున్నా రష్యా, భారత్ దేశాలు మాత్రం ఈ విషయాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. భారత్, రష్యా నుంచి ఆయుధాలు కొనుగోలు చేయాలనుకుంటోంది.ఇదీ ఆయన ఆందోళన. రష్యా,భారత్ దేశాలు కలిసిపోయి తమ నిర్జీవ ఆర్థిక వ్యవస్థలను మరింత దిగజార్చుకోనివ్వదని విమర్శించారు. తనతో భారత్ ఇంకా వ్యాపారం 'డీల్' కుదరకపోవడంతోనే అమెరికా వ్యాఖ్యాలున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ట్రంప్ అమెరికా సుంకాల విషయంలో జాతీయ ప్రయోజనాలకు ఏమాత్రం భంగం వాటిల్లకుండాఅక్టోబరు లోగా 'డీల్' కుదుర్చుకుంటామని కేంద్రప్రభుత్వం పార్లమెంటులో ప్రకటించింది.దాంతో తాను కోరగానే భారత్ ముందుకొచ్చేస్తుందని అనుకున్న ట్రంప్‌కు గొంతులో వెలక్కాయపడినట్లుంది. అందుకే రష్యా, భారత్‌లవి మృత ఆర్థిక వ్యవస్థలని శాపాలు పెడుతున్నారు.వాణిజ్య విధానాల్లో ఆలోచనలు విభిన్నంగా ఉన్నంత మాత్రాన దేశాలు శతృత్వ వ్యాఖ్యలు చేసుకోలేవు.కానీ అది 'ట్రంప్'కే చెల్లింది. వారెవరూ ఇంత అత్యల్పస్థాయికి దిగజారి మాట్లాడుకోరు. నోరు పారేసుకోవడం ట్రంప్‌కు కొత్తేమీకాదు. కాగా ఇరుదేశాల వాణిజ్యాన్ని తప్పుపడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేయడమే అభ్యంతరకరం. ఏదయినా ఆచరణాత్మకంగా ఉండాలన్న భారత్ ఆలోచనను గౌరవించడం ట్రంప్ విధి. కాని అతనికి ఆ స్థాయి విజ్ఞత కూడా కావాలి కదా! ఇదే సందర్భంలో భారత్ ఇతర దేశాల వాణిజ్యంతో తీవ్ర స్థాయి సుంకాలతో దోచేస్తోందని సెలవిచ్చారు. తనసొంత సోషల్ మీడియా 'ట్రూత్'లో ఈ విషయాలన్నీ పోస్ట్ చేసి రష్యా, భారత్‌ల పరువు తీయాలనుకోవడం ట్రంప్‌కి ఉచితం కాదు. అయి నా ఆయన నోటికి, ఆలోచనలకు కళ్లెం వేసేవారు లేరు. రష్యాకు అమెరికాకు మధ్య ఎలాంటి వాణిజ్య సంబంధాలు లేవు. అయినా ఆ దేశాన్ని కూడా అమెరికా అధ్యక్షుడు వదిలిపెట్టడం లేదు. రష్యానుంచి ఏనాటి నుంచోవాణిజ్య సంబంధాలున్న భారత్ చమురు, ఆయుధాలు కొనుక్కోవ డమే అమెరికాకు రష్యా కంట్లో నలుసుగా తయారైందనిపిస్తోంది.అమెరికా ప్రధానం తన ఆయుధాలను ఇతర దేశాలకు అమ్మాలనిచూస్తుంది.అందుకుభారత్‌తో వాణిజ్యానికి అమెరికా అంగలారుస్తోంది.కాని ఎటూ తేలక పోయే సరికి ఆందోళనలో పడి,ట్రంప్‌వాచాలత ప్రదర్శిస్తున్నట్లు అర్థమౌతోంది.భారత్‌తో వాణిజ్యానికి అమెరికా కొత్త ప్రత్యామ్నాయాలను ఎదుర్కోవాల్సిందే.!

తెలివిగల వ్యక్తి తన ఆర్థిక విషయాలను, మానసిక సంఘర్షణలను, గృహ సంబంధమైన విషయాలను ఎప్పుడూ రహస్యంగానే ఉంచుతాడు.



శామ్యూల్ జాన్సన్

ధనవంతులుగా మారాలనుకునేవారు చెడు చేయడానికి కూడా పాల్పడే ప్రమాదం ఉంది.



బర్ట్రండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### కొత్త రైళ్లను ప్రవేశపెట్టాలి

మన రైల్వేలు దేశ పౌరుల ఇంద్ర వాహనం కానీ తరచుగా ఇటీవల ప్రమాదాలు జరుగుతుండడం వలన రైల్వే ప్రయాణం అంటే భయభ్రాంతులను కలుగుచున్నవి. మొన్న ముంబైలో జరిగినలోకల్ రైళ్లప్రమాదంలో ప్రయాణికులు చనిపోవడం అత్యంతవిషాదకరమైన సంఘటన. రెండు రైళ్లప్రయాణికుల సంచులు ఒకదానికి ఒకటి తగిలి ప్రయాణికులు క్రింద పడి దుర్మరణం చెందడం భారత రైల్వే చరిత్రలో బహుశా మొదటిసారి కావచ్చు! ప్రయాణికుల రైళ్ళు పెరుగుతున్న జనాభా, అవసరాలకు తగ్గట్టు విస్తరించడం లేదు. ప్యాసింజర్ రైళ్లను ఎక్స్‌ప్రెస్‌లు గా మార్చడం కొన్ని స్టేషన్లలో ఉన్న హాల్ట్‌లను ఎత్తివేయడం జరుగుతున్న కథ. టాయిలెట్స్ శుభ్రంగా ఉండడం లేదు స్లీపర్ భోగిల సంఖ్య తక్కువగా ఉంటుంది.

- డి. రాంచందర్ రావు, హైదరాబాద్

### ఒక్కొక్క పార్టీకి ఒక్కో ఛానెల్

ఒక దశాబ్దనుండి మన తెలుగు చానెల్లో ఒక్క దూరదర్శన్ ఛానల్‌లో తప్పా మిగతా ప్రైవేట్ చానెల్స్ ఎలా మారిపోయాయంటే ఎదో ఒక రాజకీయ పార్టినోఎదో ఒక సామాజిక కులాన్నోమోస్తోన్న వ్యవస్థలుగా మారిపోయాయి. వాళ్ల వాళ్ల మీటింగులు, వారి వారి చెత్త దప్పులు కొట్టుకోవడం చేస్తే ఒకసందర్భంలో కొంతలోనైనా మంచిది. విర్నుద్ధంగా పగవారిని తిట్టించడంఎక్కువై పోయింది. డిబేట్లు అయితే తిట్టు కోవడమే పరామవధి. వక్తలు సహనంకోల్పోయి కొట్టుకోవడం వరకూవెళ్తే మరి వారిని ఫాలో అయ్యే జనాల పరిస్థితి రోడ్ల మీద చూస్తూనే ఉన్నా ము.

- గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### తగ్గిన పేదరికం..

భారత్‌లో పేదరికం భారీగా తగ్గిపోయిందని ప్రపంచ బ్యాంకు గణాంకాలు పేర్కొన్నాయి. ఈ లెక్కలు చెప్పిన వారు పట్టణాల్లో గ్రామాల్లో సర్వేలు చేసే చెప్పాయా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రభుత్వ పథకానికి నోచుకోలేనివారు గంజి నీళ్లకు కష్టపడుతున్నారు.మన దేశం చాలా పేద దేశమని పూర్వ రిజర్వుబ్యాంకు గవర్నరు రఘురామ్ రాజన్ ఈ మధ్యనే అన్నారు. ఈ పేదరికంలోఉద్యోగం చేసి రిటైర్‌అయినవారు కూడా ఉన్నారు.

- ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### పెరుగుతున్న పబ్లిక్ న్యూసెన్స్‌లు

మన పురాణకాలంలో చెడుపై మంచి సాధించిన విజయంగా ప్రజలంతా భావించి దీపాలను వెలిగించి ఆనందంగా దీపావళి పండుగ చేసుకోవటం, అప్పటి నుండి ప్రతిసంవత్సరం పిల్లలు పెద్దలు దీపావళి రోజు టపాసులు కాలుస్తూ పండుగ జరుపుకోవటం ఆనవాయితీగా మారిందని పెద్దలు చెబుతారు. ఐతే ఈ రోజుల్లోఆ దీపావళి టపాసుల వినియోగం నానాటికి పెరిగిపోతూ ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా ముప్పుగా తయారైంది. ఊరేగింపులకూ,శుభకార్యాలకు,అశుభ కార్యాలకు సైతం సాంప్రదాయక వాయిద్యాల స్థానంలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో భారీశబ్దాలతో టపాసులు, బాంబులు పేలుస్తుంటే వాటి వలన వ్యాధిగ్రస్తులు, ముఖ్యంగా గుండె జబ్బులున్న వారికి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇప్పుడు కొందరి వలన మరొక కొత్త జాడ్యం మొదలైంది

- టి. సాంబశివరావు, గుంటూరు

### నీటిపారుదల సౌకర్యాలు కల్పించాలి

రాష్ట్రంలోని పట్టా కలిగిన బీడు భూములను సాగు చేయడానికి ఉపాధి హామీ ద్వారా అవకాశం ఉంది. అయితే భూమి చదును కార్యక్రమాల కింద విస్తృత భూమి సాగులోకి వచ్చే అవకాశం ఉంది. దీనికి ప్రధాన కారణం ఉత్తర తెలంగాణలోనే కాదు దేశంలోనే వ్యవసాయ అవసరాల కోసమే నిర్మించిన శ్రీపాద సాగర్ ఎత్తిపోతల పథకంతో పాటు కరీంనగర్‌లో నిర్మించిన లోయర్ మానేరు డ్యాం ,అప్పర్ మానేరు లాంటి ప్రాజెక్ట్స్‌తో పాటు కాళేశ్వరం ద్వారా నిర్మించిన గొలుసుకట్టు డ్యాంలు తెలంగాణలో నీటి పారుదల సౌకర్యాలు పెరిగినవి. వీటితో పాటు గొలుసు కట్టు చెరువులు అదనం వీటి అన్నింటి మూలంగా భూమి అభివృద్ధి చేయడం చాలా ఉపయోగకరం.

- భారత అవినాష్, జనగామ

### యుద్ధాన్ని ఆపలేరా?

ఇజ్రాయెల్ ఇప్పటికీ గాజా మీద దాడులు చేస్తూనే ఉంది. అమెరికా ట్రంప్ ప్రభుత్వం ఇజ్రాయెల్‌ను సమర్థిస్తూనే ఉంది. ఇండో-పాక్‌ల మధ్య జరిగిన యుద్ధాన్ని నాలుగు రోజు లలోనే ఆపివేశానని గొప్పలు చెప్పుకుంటున్న ట్రంప్ మహాశయుడు ఉక్రెయిన్ రష్యా మధ్య ఏడాది పైగా ఎడతెరిపి లేకుండా జరుగుతున్న యుద్ధాన్నిఆపలేకపోయాడు.ఇజ్రాయిల్‌ను అదుపు చేయలేక పోయాడు. అణుయుద్ధానికి ఏ దేశం ఒడి గట్టినా దాని మూల్యం ప్రపంచ దేశాలన్ని చెల్లించుకోవాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భారత్ స్వయం సమృద్ధి సాధించగలదా?

**భారతదేశ ఎరువుల సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలంటే సాంకేతిక ఆవిష్కరణలు, విధాన స్థిరత్వం, అంతర్జాతీయ సహకారం కలగలిసిన ఒక దీర్ఘకాలిక వ్యూహాత్మక దృష్టి అవసరం. దేశీయ, విదేశీ పెట్టుబడిదారులలో విశ్వాసం కలిగించడానికి ఎరువుల ధరలు, రాయితీలపై స్పష్టమైన, స్థిరమైన విధానం తప్పనిసరి. కొత్త ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడం కూడా కీలకం. అదే సమయంలో ముడిసరుకులు దీర్ఘకాలం పాటు పోటీ ధరలకు స్థిరంగా లభించేలా వనరులు అధికంగా ఉన్న దేశాలతో దౌత్య, ఆర్థిక భాగస్వామ్యాలను భారతదేశం దూకుడుగా కొనసాగించాలి. ఎరువులు, వాటి ముడిసరుకుల ఉత్పత్తి కోసం ఇతర దేశాలలో జాయింట్ వెంచర్లలో పెట్టుబడులు పెట్టే వ్యూహాన్ని మరింతగా పెంచాలి. చివరగా, ఎరువుల రంగంలో నిజమైన ఆత్మనిర్భరత సాధించడం ఒక మారథాన్ లాంటిది, స్ప్రింట్ కాదు. సవాళ్లను అధిగమించి, భారత వ్యవసాయ భవిష్యత్తుకు శక్తినిచ్చే స్థితిస్థాపకమైన, స్వయం సమృద్ధమైన ఎరువుల రంగాన్ని నిర్మించడానికి ప్రభుత్వం, పరిశ్రమలు, రైతు సమాజం నుండి సమష్టి కృషి అవసరం.**

డి. జె మోహన రావు

భారతదేశ వ్యవసాయ రంగానికి ఎరువులు వెన్నెముక లాంటివి. అవి సరైన సమయంలో సరిపడినంతగా అందుబాటులో ఉండటం చాలా కీలకం. మన దేశ జనాభా మొత్తానికి ఆహార భద్రత కల్పించాలంటే ఎరువుల రంగం బలంగా ఉండటం కేవలం ఆర్థిక అవసరమే కాదు వ్యూహాత్మక అవసరం కూడా. అయితే ఈ విషయంలో మన దేశం చాలా సున్నితమైన పరిస్థితిలో ఉంది. ముఖ్యమైన వ్యవసాయ ముడిసరుకుల కోసం దిగుమతులపై ఎక్కువగా ఆధారపడాల్సి వస్తోంది. భారతదేశ ఎరువుల పరిశ్రమ స్థితిగతులను లోతుగా పరిశీలిస్తే, ఉత్పత్తి కొరత, దిగుమతులపై ఆధారపడటం,ఆత్మనిర్భరత లేదా స్వయం సమృద్ధికి ఆటంకం కలిగిస్తున్న సవాళ్లు వంటి సంక్లిష్టమైన విషయాలు మనకు కనిపిస్తాయి. మన దేశంలో అత్యధికంగా వాడే ఎరువు యూరియా అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇందులో నత్రజని అధికంగా ఉండటం, ప్రభుత్వం ఇచ్చే రాయితీల వల్ల రైతులకు చౌకగా లభించడమే దీనికి కారణం. 2023-24 ఆర్థిక సంవత్సరంలో యూరియాకు ఏకంగా 356 లక్షల మెట్రిక్ టన్నుల డిమాండ్ ఉంది. దేశీయ ఉత్పత్తి గణనీయంగా పెరిగి 314 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకున్నప్పటికీ, డిమాండ్‌కు సరిపడా ఉత్పత్తి జరగడం లేదు. ఈ లోటును పూడ్చడానికి పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. దీనివల్ల ప్రపంచయూరియా మార్కెట్‌లో భారతదేశం ఒక పెద్ద కొనుగోలుదారుగా మారింది. అయితే యూరియాపై అతిగా ఆధారపడటం వల్ల భూమిలో పోషకాల సమతుల్యత దెబ్బతింటోంది. రైతులు ఫాస్ఫేట్, పొటాష్ వంటి ఇతర ముఖ్యమైన పోషకాలను విస్మరించడం వల్ల దీర్ఘకాలంలో భూసారం దెబ్బతిని,ఉత్పాదకత తగ్గుముఖం పడుతోంది. డైఅమోనియం ఫాస్ఫేట్ (డీఏపీ), మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (ఎంఓపీ) విషయంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. కీలకమైన ఫాస్ఫేట్ ఎరువైన డీఏపీ వినియోగం 2023-24లో సుమారు 92 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉండగా, దేశీయ ఉత్పత్తి కేవలం 42 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. అంటే, దాదాపు 50-60 శాతం దిగుమతులపైనే మనం ఆధారపడుతున్నాం. ఇక పొటాష్ ఎరువు విషయానికి వస్తే మన దేశంలో దీని ఉత్పత్తి దాదాపు శూన్యం. మొత్తం అవసరానికి దిగుమతే దిక్కు. ఇలాంటి కీలకమైన ఎరువుల కోసం అంతర్జాతీయ మార్కెట్‌పై ఆధారపడటం వల్ల ప్రపంచంలో ధరలు పెరిగినా లేదా సరఫరాలో అంతరాయాలు ఏర్పడినా భారత వ్యవసాయం ప్రమాదంలో పడుతుంది. భారతదేశంలో ఎరువుల తయారీ కర్మాగారాలు గణనీయమైన సంఖ్యలోనే ఉన్నాయి. సుమారు 32 పెద్ద యూరియా ప్లాంట్లు, మొత్తం మీద 200 వివిధ స్థాయిల ఎరువుల యూనిట్లు దేశవ్యాప్తంగా పనిచేస్తున్నాయి. ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం నానో ఎరువుల ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే ఏడు నానో యూరియా, మూడు నానో డీఏపీ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. వీటి లక్ష్యం పోషకాలను మొక్కలు సమర్థవంతంగా వాడుకునేలా చేయడం. ఇంతపెద్ద పారిశ్రామిక పునాది ఉన్నప్పటికీ, పెరుగుతున్న దేశీయ డిమాండ్‌ను తీర్చడానికి ప్రస్తుత సామర్థ్యం సరిపోవడం లేదు. ఉత్పత్తి వినియోగం మధ్య ఉన్న ఈ అంతరాన్ని పూడ్చడానికి భారతదేశం అనేక దేశాల నుండి ఎరువులను దిగుమతి చేసుకుంటోంది. యూరియా కోసం ఒమన్, ఖతార్,సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాలపై



ఆధారపడుతుంటే, ఫాస్ఫేట్, పొటాష్ ఎరువుల కోసం చైనా, సౌదీ అరేబియా, మొరాకో, కెనడా వంటి దేశాల వైపు చూస్తున్నాం. ఈ దిగుమతుల వల్ల ప్రభుత్వ ఖజానాపై భారీ భారంపడుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన ఎరువుల దిగుమతి బిల్లు సుమారు రూ. 86వేల కోట్లు. వస్తువులు,సేవల ఎగుమతులు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు పంపే డబ్బు ద్వారా ఈ విదేశీ మారక ద్రవ్యాన్ని సమకూర్చుకుంటున్నాం. అయితే ప్రపంచ ఎరువుల ధరలలో వచ్చే మార్పులు మన దేశ చెల్లింపుల శేషంపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తాయి. మన దేశంలో సరిపడినంత ఎరువులు తయారు చేయలేకపోవడానికి ప్రధానకారణం ముడిసరుకుల కొరతే.యూరియా ఉత్పత్తి సహజవాయువుపై ఆధారపడి ఉంటుంది. మన దేశంలో సహజవాయువు నిల్వలు చాలా తక్కువ. అందువల్ల ఖరీదైన దిగుమతి చేసుకున్న ద్రవీకృత సహజవాయువుపై ఆధారపడాల్సి వస్తోంది. ఫాస్ఫేట్ ఎరువుల కోసం అవసరమైన రాక్ ఫాస్ఫేట్ విషయంలో దాదాపు పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడి ఉన్నాం. పొటాష్ పరిస్థితికూడా ఇంతే. దేశంలో వాణిజ్యపరంగా లాభదాయకమైన నిల్వలు లేవు. ముడిసరుకుల కోసం ఇతర దేశాలపై ఇలా ఆధారపడటమే స్వయం సమృద్ధికి అతిపెద్ద అడ్డంకిగా మారింది. దేశీయంగా ఎరువుల ఉత్పత్తిని విస్తరించడం అనేక సవాళ్లతో కూడుకున్నది. కొత్తఎరువుల కర్మాగారాలను ఏర్పాటు చేయడానికి భారీగా పెట్టుబడులు పెట్టాలి. భూసేకరణ, పర్యావరణ అనుమతులు పొందడం వంటి ప్రక్రియలు చాలా సమయం తీసుకోవడంతో ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయి. అంతేకాకుండా ఎరువుల ధరలు, రాయితీలపై ప్రభుత్వానికి దీర్ఘకాలిక విధానం స్పష్టంగా లేకపోవడం ప్రైవేట్ పెట్టుబడులను నిరుత్సాహపరుస్తోంది. సహజవాయువు, ఫాస్ఫరిక్ యాసిడ్ వంటి ముడిసరుకుల అంతర్జాతీయ ధరలలో వచ్చే మార్పులు దేశీయ తయారీదారులకు మరో పెద్ద సవాలుగా మారాయి. భారతదేశ ఎరువుల సంక్షోభాన్ని పరిష్కరించడానికి బహుముఖ నిరంతర కృషి అవసరం. దేశీయ ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం అనేక చర్యలు ప్రారంభించింది. కొత్త పెట్టుబడులను ఆకర్షించడానికి 2012లో ప్రవేశపెట్టిన నూతన పెట్టుబడి విధానం, దాని సవరణలు దోహదపడుతున్నాయి.మూతపడిన గోరఖ్‌పూర్, బరౌని, సింద్రీ, తాల్చేర్,రామగుండం ఎరువుల కర్మాగారాలను పునరుద్ధరించడం ఈ దిశగా ఒక ముఖ్యమైన అడుగు. ప్రత్యామ్నాయ, దేశీయ వనరుల వినియోగాన్ని ప్రోత్సహించడం ఒక కీలకమైన దీర్ఘకాలిక పరిష్కారం. మన దేశంలో పుష్కలంగా ఉన్న బొగ్గును గ్యాస్‌గా మార్చి దానిద్వారా యూరియాను ఉత్పత్తి చేయడం ఒక మంచి మార్గం. ప్రభుత్వం ఈ దిశగా చురుకుగా అడుగులు వేస్తోంది. తాల్చేర్ ఎరువుల కర్మాగారం దీనికి ఒక ఉదాహరణ. అంతేకాకుండా, సమతుల్యమైన, సమర్థవంతమైన ఎరువుల వాడకం వైపు రైతులను ప్రోత్సహించాలి. భూసార పరీక్ష కార్డుల ద్వారా పోషకాల ఆధారంగా ఎరువులు వాడటాన్ని ప్రోత్సహించడం, పోషకాలను సమర్థవంతంగా ఉపయోగించుకునే నానో యూరియా, నానో డీఏపీ వంటి వినూత్న ఉత్పత్తులను అభివృద్ధి చేయడం సరైన చర్యలు. సేంద్రియ, జీవన ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని కూడా తగ్గించవచ్చు. భారతదేశ ఎరువుల సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలంటే సాంకేతిక ఆవిష్కరణలు, విధాన స్థిరత్వం, అంతర్జాతీయ సహకారం కలగలిసిన ఒక దీర్ఘకాలిక వ్యూహాత్మక దృష్టి అవసరం. దేశీయ, విదేశీ పెట్టుబడిదారులలో విశ్వాసం కలిగించడానికి ఎరువుల ధరలు, రాయితీలపై స్పష్టమైన, స్థిరమైన విధానం తప్పనిసరి. కొత్త ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడం కూడా కీలకం. అదే సమయంలో, ముడిసరుకులు దీర్ఘకాలం పాటు పోటీ ధరలకు స్థిరంగా లభించేలా వనరులు అధికంగా ఉన్న దేశాలతో దౌత్య,ఆర్థిక భాగస్వామ్యాలను భారతదేశం దూకుడుగా కొనసాగించాలి. ఎరువులు, వాటి ముడిసరుకుల ఉత్పత్తి కోసం ఇతర దేశాలలో జాయింట్ వెంచర్లలో పెట్టుబడులు పెట్టే వ్యూహాన్ని మరింతగా పెంచాలి. చివరగా, ఎరువుల రంగంలో నిజమైన ఆత్మనిర్భరత సాధించడం ఒక మారథాన్ లాంటిది, స్ప్రింట్ కాదు. సవాళ్లను అధిగమించి, భారత వ్యవసాయ భవిష్యత్తుకు శక్తినిచ్చే స్థితిస్థాపకమైన, స్వయం సమృద్ధమైన ఎరువుల రంగాన్ని నిర్మించడానికి ప్రభుత్వం, పరిశ్రమలు, రైతు సమాజం నుండి సమష్టి కృషి అవసరం. •

# హోంగార్డులు దీనస్థితిలో ఇంకెంతకాలం?

అనంతాత్మకుల కొండబాబు

అటెండర్‌కు ఎక్కువ పోలీసులకు తక్కువ అనే విధంగా మారింది రాష్ట్రంలోని హోమ్‌గార్డుల పరిస్థితి. మినీ పోలీసులుగా గుర్తింపు ఉన్నప్పటికీ కనీసం ఉద్యోగి అనే మర్యాద కూడా లేకుండా పోయింది. వెట్టిచాకిరి చేయించుకోవడం కోసమే హోంగార్డులు ఉన్నట్టుగా ఉంది పరిస్థితి. పోలీసుశాఖలో వీరిది కీలకపాత్ర. ఈ శాఖలోని అధికారులకు, వీరికి ఒకటే రంగుయూనిఫాం. అయితే చేసే పని మాత్రం వేరు. జీతం తక్కువైనా రెగ్యులర్ పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్నారు. హోంగార్డుల పని మాత్రం పోలీసు బాస్‌ల ఇళ్ల వద్దే. ఖాకీ యూనిఫాం సర్వీసులో అత్యంత అల్పజీవులుగా చులకన బతుకులు వీరివి. ఉపాధి హామీ కూలీలకైనా ఇన్ని గంటల పని అంటూ ఒక లెక్క ఉంటుంది. వీళ్ల కు అదేం లేదు. బాస్ చెబితే చేయాల్సిందే. లేదంటే అంతే. ఐపీఎస్ అధికారుల దగ్గర నుంచి డిఎస్పీలు, సీఐలు, ఎస్సైల వ్యక్తిగత సేవకు హోంగార్డుల జీవితం అంకితం కావల్సిందే. ఇంటికి కూరగాయలు తీసుకురావడం దగ్గర నుంచి పిల్లలు స్కూల్లో వదిలి రావడం తిరిగి స్కూల్ వదిలినప్పుడు ఇంటికి తీసుకెళ్ళడం వంటి పనులు చేయిస్తున్నారు. పోలీసు స్టేషన్లలో కూడా వీరిని వదిలిపెట్టడం లేదు. ఉదయం, సాయంత్రం సిఐ, ఎస్సైలకు టీ, టిఫిన్ తీసుకురావడానికి ఉపయోగిస్తున్నారన్నది బహిరంగ రహస్యం. అధికారులు చెప్పినట్టు వినకపోయినా, పనులు చేయకపోయినా ఇబ్బందులు తప్పడంలేదు. ఒక వైపు పోలీసు శాఖలో ఆర్డర్లీ వ్యవస్థను రద్దు చేసినట్టు చెబుతున్నా మరోవైపు అధికారులు మాత్రం అనధికారికంగా ఆర్డర్లీ వ్యవస్థను కొనసాగిస్తున్నారు. సెలవులుంటాయా అంటే అదీ లేదు. జీతం అంతంత మాత్రమే. పోనీ ఉద్యోగ భద్రత ఉంటుందా అంటే అదీలేదు. ఒళ్లు వంచి ఏళ్ళ తరబడి పనిచేసినా రిటైర్‌మెంట్ రోజు ఒట్టి చేతులతో ఇంటికీ వెళ్లాల్సిన దుస్థితి వీరిది.అసలు హోంగార్డులు అనేది స్వచ్ఛంద దళం. 1946 డిసెంబర్‌లో భారతదేశంలో మొదటి సారిగా పౌర విఘాతం, మతపరమైన అల్లర్లను నియంత్రించడంలో పోలీసులకు సహాయం చేయడానికి ఈ దళం ఏర్పాటు చేశారు. ఈ స్వచ్ఛంద పౌరుల దళంను అనేక రాష్ట్రాలు ఆమోదించాయి. దేశంలోని హోంగార్డుల మొత్తం బలం 5,73,793. అయితేఇటీవల పెరిగిన బలం చూస్తే 4,33,803 గా నమోదైంది. నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోవడంతో డిగ్రీలు, పిజీలు చేసినవారు సైతం హోంగార్డులుగా పనిచేస్తూ కుటుంబ పోషణ సాగిస్తున్నారు. పోలీసు కానిస్టేబుల్‌తో సమానంగా ఉద్యోగం చేస్తున్న కూడా వీరికి ఎటువంటి భద్రతా, భరోసాలేక చాలిచాలని జీతంతో సమాజంలో ఎటువంటి గుర్తింపులేని బతుకులు బతుకుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హోంగార్డులకు జీతాలు, ఇతర అలవెన్సులు అమలుచేయాల్సి ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తన్నట్టుగా వ్యవహరిస్తున్నాయి.పోలీసుశాఖలో ఎన్నో ఏళ్లుగా హోంగార్డులుగా ఉద్యోగం చేస్తున్న కూడా ప్రభుత్వం నుంచి గుర్తింపేలేదు.వీరు రోజువారీ విధులునిర్వహిస్తే రూ.720లు ఇస్తారు. అదే తెలంగాణ రాష్ట్రంలోని హోంగార్డులకు రూ.వేయి ఇస్తున్నారు.వీరి సంవత్సర ఆదాయం రూ.27వేలకు పరిమితం చేసినాగాని వీరికీఎటువంటి సంక్షేమపథకాలు వర్తించడం లేదు.కుటుంబ పోషణ, పిల్లల చదువులు, అనారోగ్య సమస్యలు, నిత్యావసర ధరలు వీరి పాలిట శాపంగా మారా యి. హోంగార్డుల పరిస్థితి బానిస బతుకుల కంటేఘోరంగా ఉంటుంది. వీరికి గౌరవ వేతనం పేరుతో రోజువారీ వేతనాలు ఇస్తున్నారు.పనిచేస్తేనే వేతనం ఉంటుంది. లేకపోతే ఆరోజు వేతనం కట్, అందరిలాగే వీరికి బాధ్యతలుంటాయి.ప్రభుత్వ ఉద్యోగిగా నమోదు చేసినందున వారికిఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించడంలేదు.దీంతో అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నారు.రాష్ట్రంలో పదేళ్లకుపైగా హోంగార్డుల ఎంపిక జరగలేదు. ఇంకా 5వేల హోంగార్డు పోస్టులుభర్తీ చేయాల్సిఉంది. •

# 9వ షెడ్యూల్‌లో చేర్చితేనే రిజర్వేషన్లకు రక్షణ



అన్నవరపు బ్రహ్మయ్య

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతం స్థానాలు కేటాయిస్తూ ఆ మేరకు రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలంటూ పంపిన ప్రతిపాదన అమలు సాధ్యంకాదని బిజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రకటించారు. ఈ కారణంగానే తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఉద్యమ బాటపట్టారు. స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్ అమలు చేయాలన్న నిర్ణయాన్ని కూడా ఎవ్వరూ న్యాయస్థానంలో సవాలు చేసి నిలుపుదల చేయకుండా ఉండటం కోసం ఈ విధానాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో పొందుపరచాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించింది. ఈ సందర్భంగా అసలు 9వ షెడ్యూలు అంటే ఏమిటి అనే అంశం చాలామందిలో ప్రశ్న తలెత్తుతుంది. భారత రాజ్యాంగానికి 1951లో తొలిగా చేసిన రాజ్యాంగ సవరణ ద్వారా ఈ తొమ్మిదో షెడ్యూల్ ఏర్పడింది. ప్రజలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు లేదా కేంద్ర ప్రభుత్వం తీసుకొనే కీలకమైన నిర్ణయాలను తొమ్మిదో షెడ్యూల్లో పొందుపరిచే పక్షంలో ఆయా నిర్ణయాలపై ఎవరు కోర్టులో సవాల్ చేయకుండా రక్షణ కలుగుతుంది. దేశంలో తొలిసారిగా బిసిలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించే విధంగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం. తీసుకుంది. ఈ నిర్ణయాన్ని ఇతరులు అభ్యంతరం పెట్టకుండా ఉండాలంటే రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో కచ్చితంగా పొందుపరచాల్సి ఉంటుంది. అయినా కీలకమైన అంశాలను 9వ షెడ్యూల్లో పొందుపరచటం కొత్తేమీ కాదు. 9వ షెడ్యూల్ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 284 అంశాలను పొందుపర్చారు. అందులో ఎక్కువ భాగం అగ్ర వర్ణాలకు చెందిన వ్యవసాయ భూములకు సంబంధించిన మినహాయింపులు వంటి అంశాలు రక్షణ పొందుతున్నాయి. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని న్యాయస్థానాలు ఆంక్షలు విధించిన నేపథ్యంలో తమిళనాడులో బిసిలకు సంబంధించి 69 శాతం రిజర్వేషన్లు అమలు కావడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విధానాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో పొందుపరచటం వల్లనే సాధ్యమైంది. లేదంటే 69శాతం రిజర్వేషన్లు అమలు కాకుండాచాలామంది న్యాయస్థానాలలో అడ్డుపుల్లలు వేసి ఉండేవారు. అయితే తెలంగాణ ప్రభుత్వం పంపిన బీసీ రిజర్వేషన్ విధానాన్ని 9షెడ్యూల్లో పొందుపర్చడం సాధ్యంకాదని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడానికి ముందే తెలంగాణ బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు సాధ్యం కాదని ప్రకటించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. సహజంగా అత్యంత కీలకమైన బిసి




బిల్లు అంశాలలో ఒక రాష్ట్ర అధ్యక్షులు ఆ పార్టీ కేంద్రనాయకులతో సంప్రదించకుండా బిసి బిల్లు ఆమోదించడంసాధ్యం కాదని ప్రకటించే అవకాశం వుండదు. అందువల్ల రామచంద్రరావు ప్రకటనను బట్టి తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ విధానాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో పొందుపరచడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని అర్థం అవుతోంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ బిసి వర్గానికి చెందినవారని, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామంటూ నిత్యం బిసిల నామజపం చేసే బిజెపి నేతలు ఆచరణకు వచ్చేసరికి తమ అసలుబుద్ధి ప్రదర్శిస్తున్నారు. బిజెపి చరిత్ర గమనిస్తే అడుగడునా బిసిల పట్ల ద్వేషమే కనిపిస్తుంది. గతంలో మండల కమిషన్ సిఫార్సుల మేరకు విద్యా ఉద్యోగాలలో బిసిలకు 27శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు నాటి ప్రధాని వీపీ సింగ్ ప్రకటించినప్పుడు కూడా మండల సిఫార్సులకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో బిజెపి తమ పార్టీ అనుబంధమైన విద్యార్థి సంస్థ అఖిలభారత విద్యార్థి పరిషత్ రూపంలో వ్యతిరేకించింది. ఎట్టకేలకు మండల్ కమిషన్ సిఫార్సులకు సుప్రీంకోర్టు ఆమోదం తెలపటం వల్ల ఆనాడు సమస్య పరిష్కారమైంది. బిసి కులాలను వర్గీకరణ చేయడం ద్వారా బిసిలలో అత్యంత వెనుకబడిన కులాలకు మేలు చేస్తామంటూ ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన జస్టిస్ రోహిణీ కమిషన్ దేశవ్యాప్తంగా పర్యటించి దేశంలో మొత్తం 3000 బిసి కులాలలో దాదాపు 90శాతం కులాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోక ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి వున్నాయని నివేదిక సమర్పించింది.ఆ నివేదిక సమర్పించి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఆ నివేదిక ఊసే ఎత్తడం లేదు. తెలంగాణాలో ప్రతిపాదించిన స్థానిక సంస్థలలో42శాతం మండల కమిషన్ బిసిలకు కూడా ఎస్సీ ఎస్టీ వర్గాల మాదిరిగానే చట్టసభలలో రిజర్వేషన్ కల్పించాలని కూడా సూచన చేసింది. అయితే చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్ బిల్లు విషయంలో ఎంతో శ్రద్ధ వహించిన బిజెపి ప్రభుత్వం మహిళలకు కేటాయించిన సీట్లలో బిసి మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించాలన్న డిమాండ్‌ను బిజెపి ఖాతరు చేయలేదు. ఈ స్థితిలో చట్టసభలలో బిసిలకు రిజర్వేషన్‌కల్పించాలన్న మండల కమిషన్ సిఫార్సులను బిజెపి అధికారంలో ఉన్నంతకాలం చట్టసభలలో బిసిలకురిజర్వేషన్ అమలు కాదని అర్థమవుతుంది. ఇదేసమయంలో ఆర్థికంగా కులాలకు ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలని ఏ రాజకీయపార్టీ కోరలేదు, ఎవరూ ఉద్యమాలు చేయలేదు. కానీ కేంద్ర ప్రభుత్వం దేశంలో కనీసం 15శాతం కూడా లేని అగ్రకులాలు వారికి పేదరికం పేరుతో పదిశాతం రిజర్వేషన్లు అమలుచేస్తోంది. రిజర్వేషన్లు 50శాతం పెంచకూడదని సన్నాయి నొక్కులు నొక్కిన న్యాయస్థానాలు ఈ అంశంపై అభ్యంతరం చెప్పకపోగా ఆమోదం తెలిపాయి. సనాతన ధర్మం ప్రకారం బిసి కులాలకు చెందిన ప్రజలు అగ్రవర్ణాలకు సేవలు చేయటం మినహా అగ్రవర్ణాలతో సమానంగా అధికారంలో పాలుపంచుకోవడం బిజెపికి ఇష్టం లేదనిపిస్తోంది. కావాలంటే మీకు ఉచితంగా బియ్యమో, గ్యాస్ బండో ఇస్తాం కానీ అధికారం ఎలా ఇస్తాం అనేది ధోరణి బిజెపి నాయకులలో కనిపిస్తోంది. •

# విజయవాడ వార్త

# ఎన్‌హెచ్-30పై కారు ఢీకొని గిరిజన బాలుడి మృతి

**ఎ కొండూరు, ఆగష్టు 3, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం జగదల్‌పూర్ జాతీయ రహదారి-30పై ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు సెంటర్‌లో ఆదివారం మధ్యాహ్నం ఓవర్ స్పీడ్‌తో అదుపు తప్పిన కారు ఒక గిరిజన బాలుడిని ఢీకొట్టడంతో బాలుడు దుర్మరణం చెందాడు.



ఎస్సై సిహెచ్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మండలంలో చీమలపాడు సెంటర్‌కు తండ్రితో పాటు వెళ్లి కిరాణా షాపులో నుండి బైటకు వచ్చే క్రమంలో తండ్రి దూరంగా ఉండగా కేశాతండాకు చెందిన బాణావతు యశ వ్వంత్ నాయక్ అనే బాలుడిని కారు స్పీడుగా ఢీకొనడంతో బాలుడి తలకు శరీరానికి బలమైన గాయాలవడంతో మృతి చెందాడని ఎస్సై కృష్ణ తెలిపారు. బాలుడి శవాన్ని శవ పంచనామా అనంతరం మైలవరం ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సిహెచ్ కృష్ణ తెలిపారు. మృతుడు బాలుడి తల్లితండ్రులకు ఒకడే కుమారుడు కావడంతో మృతుడి తల్లితండ్రుల ఆర్తనాదాలకు అవధులు లేవు. గిరిజన తండా కేశా, గ్యామా తండాలు బాలుని మృతి పట్ల శోక సముద్రంలో మునిగాయి. సర్పంచ్ జరబల జమలమ్మ, పెద్దబాబు, ఈ పేద గిరిజన కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్-30పై మండలంలోని చీమలపాడు, కంభంపాడు సెంటర్లలో రహదారిని ఆక్రమించిన చిరువ్యాపారులు, వాహనదారులు రోడ్డు మార్జిన్‌లో తిష్ట వేయడం వల్ల ఎదురెదురు వచ్చే వాహనాలకు సరైన దారిలేక ఓవర్ స్పీడుతో వెళుతున్న వాహనాలతో యాక్సిడెంట్‌లు జరుగుతున్నా హైవే పోలీసులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఇకనైనా ప్రమాదాలను దృష్టిలో వుంచుకుని జాతీయ రహదారిని ఆక్రమించుకుని వ్యాపారం చేస్తున్న వ్యాపారదారులను వెంటనే తొలగించి ట్రాఫిక్ అదుపుకు రెండు చోట్ల కానిస్టేబుళ్లను నియమించి ప్రమాదాల నివారణకు చర్యలు చేసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు జిల్లా కలెక్టరుకు, ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎంపి చిన్నికి ఫ్రేమ్ ఆర్ట్‌ను బహుకరించిన ఎమెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

**తిరువూరు, ఆగష్టు 3, ప్రభాతవార్త :** విజయవాడ ఎంపి కేశినేని చిన్ని పుట్టినరోజు సందర్భంగా ఆయనకి తనచే రూపొందించిన ఆర్ట్ ఫొటో ఫ్రేమ్‌ను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అందచేశారు. కార్యక్రమంలో వీరితో చెరుకూరి రాజేశ్వరరావు, రేగళ్ల వీరారెడ్డి, గడ్డి కృష్ణారెడ్డి, యనమద్ది పుల్లయ్య చౌదరి, మానుకొండ రామకృష్ణ, నియోజకవర్గ టిడిపి నేతలు పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకు పోయేలా కూటమి ప్రభుత్వం

## ఎన్టీఆర్ జిల్లా వైకాపా అధ్యక్షులు దేవినేని అవినాష్



**విజయవాడ ,ఆగస్టు 3,ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని వ్యవసాయ సంక్షోభంలో కురుకు పోయేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని. వైయస్సార్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ విమర్శించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అవినాష్ మాట్లాడుతూవైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన ఏడాదే నుండి మొదలు రైతు భరోసా 5 సంవత్సరాలు రైతులకు తోడుగా తోడుగా ఉండి ఆదరించమన్నారు.కూటమి ప్రభుత్వం రెండేళ్లకు40 వేలు ఇవ్వకుండా 5వేలు వేసి,ఇంకా 7లక్షల మంది రైతులకు కొట్టడం జరిగిందన్నారు. చంద్రన్న ఉంటే రైతు భరోసా ఉండదని డైరెక్ట్ గా దర్శి లో జరిగిన సభలోని స్పష్టం చేయడం జరిగిందన్నారు.ప్రకృతి విపత్తులు,తెగుళ్ల ఎదుర్కొని పంటలు పండిస్తే రాష్ట్రంలో రైతులకు కనీస చేయూత ఇవ్వలేదన్నారు.రైతులకు యూరియా, కాంప్లెక్స్ ఎరువులు కూటమి ప్రభుత్వం సబ్సిడీ మీద అందించాలని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారుజగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులుకు ఎలాంటి కష్టం వచ్చినా రైతు భరోసా కేంద్రాలు ద్వారా సేవలు అందించడం జరిగిందన్నారు. సబ్సిడీపై విత్తనాలు ఎరువులు యంత్ర సామాగ్రిని సరఫరా చేసి రైతాంగానికి ఎంతో చేయూతనివ్వడం జరిగిందన్నారు. వైకాపాయములు ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల ద్వారా సేవలందించాల్సిన కూటమి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందన్నారుకూటమి ప్రభుత్వ పాలనలో రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత ఏర్పడడంతోపాటు గంటలకు కనీస గిట్టుబాటు ధర లేక అప్పులు ఊబిలో రైతంగం విలువిల్లాడుతుంద న్నారు. మార్కెట్లో ధరలు లేక అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.,రైతులు సుభిక్షంగా సుభిక్షంగా ఉండాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎన్టీఆర్ జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

## జయప్రద ఫౌండేషన్ వారిచే ఉచిత కళ్లజోళ్ళు పంపిణీ

**వత్సవాయి, ఆగష్టు 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వత్సవాయి గ్రామంలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో గాంధీపార్క్ సెంటర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన 309మంది లబ్దిదారులకు ఉచితంగా కళ్ళజోళ్ళు అందచేయడం జరిగింది. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ



సర్వేంద్రియానం నయనం ప్రధానం అను సూక్తిలో భాగంగా నియోజకవర్గంలో ఏ ఒక్కరికి కంటి చూపులోపం ఉండరాధని జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఫౌండేషన్ ముందుగా తన పిల్లలు ప్రారంభించారని, ఇప్పటికి ఈ ఫౌండేషన్ ద్వారా 40వేల మందికి సేవలందించామని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ ఎలెక్ట్ గవర్నర్ శ్రీరామ్, ఎలెక్ట్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మధు, శంకర్ నేత్రాలయ హాస్పిటల్ ఎండి డాక్టర్ స్వాతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, పెద్ది రామారావు, ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్ట నరసింహారావు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## లింగాలలో సంచార వైద్యశాలకు విశేష స్పందన

**వత్సవాయి, ఆగష్టు 3, ప్రభాతవార్త :** ఆరోగ్యమే మహాభాగ్యం పేద బడుగు బలహీన వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్



తొండపు దశరథ జనార్ధన్ స్వగ్రామమైన లింగాలలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సంచార వైద్యశాలను ఏర్పాటు చేసి వినూత్న కార్యక్రమాన్ని రూపొందించారు. దీనిలో భాగంగా గత రెండు రోజులుగా గ్రామంలో ఉచిత వైద్య శిబిరమును విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 210 మందికి సాదారణ చికిత్సలు, షుగర్ రక్తపరిక్షలు 784మందికి, ఈసిజి 40మంది, ఎక్సరే 10మంది, కంటి పరీక్షలు 502 తదితరములకు వైద్య పరిక్షలు నిర్వహించి 102 మందికి విజయవాడ శంకర నేత్రాలయంలో ఆపరేషన్లకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తొండపు జగన్మోహన్‌రావు, సర్పంచ్ చల్లా విజయలక్ష్మి ఎంపిటిసి సభ్యులు వేముల శివ, కోఆర్డినేటర్ వెంకట నరసింహారావు, ఎఎన్ఎంలు ఆశావర్కర్లు ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## విజయవాడలో ఇన్‌స్టామార్ట్ 10 నిమిషాల డెలివరీ విప్లవం

**అమరావతి, ఆగష్టు 3, ప్రభాతవార్త :** నగర మార్గదర్శక త్వరిత వాణిజ్య వేదికగా తమ కార్యక్రమాలు పరిచయం చేసినప్పటినుండి విజయవాడ కొనుగోలు విధానంలో ఇన్‌స్టామార్ట్ వేగంగా కలిసిపోయిందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. వేలాదిమంది విజయవాడ వినియోగదారులు ఇన్‌స్టావైపు మొగ్గుచూపుతూ తమకిష్టమైన ఉత్పత్తుల డెలివరీల్లో సాటిలేని సౌలభ్యాన్ని పొందుతున్నారన్నారు. కిరాణా, ఆహార ఉత్పత్తులు, నిత్యావసరాలు వంటి వస్తువుల కొనుగోళ్ళలో స్పష్టమైన పెరుగుదల వుందన్నారు.

## స్టార్టప్ ఇండియాతో సామ్‌సంగ్ అవగాహన ఒప్పందం

**అమరావతి, ఆగష్టు 3, ప్రభాతవార్త :** దేశంలో మారుమూల ప్రాంతాల నుండి యువ ఆవిష్కర్తలకు సాధికారిత కల్పించడానికి, సామ్‌సంగ్ ఫర్ టుమారోతో దేశ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి అవగాహన ఒప్పందం చేసినట్లు సాంసంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్పీ చున్ ప్రకటించారు. ఈ ఒప్పందం సామ్‌సంగ్ సాల్వ్‌ఫర్ టుమారో, స్టార్టప్ ఇండియా ఇంక్యుబేషన్, మెంటర్‌షిప్, విధాన మద్దతు బలమైన జాతీయ పర్యావరణ వ్యవస్థను మిళితం చేస్తుందన్నారు. మౌలిక సదుపాయాలు, నిపుణుల మార్గదర్శకత ్వం, మార్కెట్‌లింకేజీలు, నిధుల అవకాశాలను అందించడం ద్వారా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలనుండి అధిక సామర్థ్యం, ప్రతిభను గుర్తించి పెంచడంకోసం ఈ భాగస్వామ్యం చేసుకున్నామన్నారు.

## మీనాక్షి చౌదరితో సంతూర్ రాయల్ తాజా టివి యాడ్

**అమరావతి, ఆగష్టు 3, ప్రభాతవార్త :** సంతూర్ రాయల్ విప్రో తో సంరక్షణ, కాంతి అందిస్తుందని, ఇపుడు ఈ సంరక్షణ రేంజ్‌ను కొత్తగా ట్రిపుల్ సాన్డిల్‌ప్యాక్‌తో రూపొందించగా దానిని సినీనటి మీనాక్షి చౌదరి టివి యాడ్లో ప్రచారం చేస్తారని సంతూర్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. మూడు ఉత్పత్తులైన సోప్, స్యాన్డిల వుడ్‌ఫేస్‌ప్యాక్, సాన్డిల ఫేస్‌క్రీం లు మూడు దశల్లో చర్మ సంరక్షణ చేస్తాయన్నారు.

## అక్రమ పొగాకు వాణిజ్యాన్ని ఎదుర్కొటానికి జి2జి చర్చలు అవసరం

**అమరావతి, ఆగష్టు 3, ప్రభాతవార్త :** అక్రమ పొగాకు వాణిజ్యాన్ని ఎదుర్కొనేందుకు సోర్స్, ట్రాన్సిట్ దేశాలతో సాగుతున్న జి2జి చర్చల అవసరాన్ని ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ లో అక్రమ వాణిజ్య నివారణ అధిపతి రోడ్ని వాన్ డూరెన్ నొక్కి వక్కాణించారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన రెండురోజుల భద్రతా సదస్సు, ప్రదర్శనలో నకిలీ నిరోధక, అక్రమ వాణిజ్యం, బ్రాండ్ రక్షణ అక్రమ వాణిజ్య నివారణోపాయాలు వివరించారు. దీనికి అంతర్ మంత్రిత్వ సమన్వయం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.

## శాంసంగ్ గెలాక్సీ జడ్‌ఫోల్డ్ 7కు విశేష స్పందన

**విజయవాడ, ఆగష్టు 3, ప్రభాతవార్త :** సామ్‌సంగ్ గెలాక్సీ జడ్‌ఫోల్డ్ 7కు అపూర్వమైన డిమాండ్ లభిస్తున్నట్లు శాంసంగ్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన మార్కెట్లలో అవుట్‌ఆఫ్ స్టాక్‌గా డిమాండ్ వుందని, ఈ డిమాండ్ తీర్చడానికి నోయిడాలోని తమ కర్మాగారంలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తమ ఏడవ తరం ఫోల్డబుల్ గెలాక్సీ జడ్‌ఫోల్డ్7, గెలాక్సీ జడ్‌ఫ్లిప్ 7, గెలాక్సీ జడ్‌ఫ్లిప్ 7ఎఫ్ఇ కోసం దేశంలో కేవలం 48 గంటల్లో రికార్డుస్థాయిలో 2.10లక్షల ప్రీఆర్డర్లు అందాయన్నారు.

## విజయవాడలో ఘనంగా ముగిసిన నెఫ్రాలజి దక్షిణభారత సంఘం 44వ వార్షిక సదస్సు

**విజయవాడ, ఆగష్టు 3, ప్రభాతవార్త :** ఆగష్టు 1 నుండి 3 వరకు ఆంధ్రప్రదేశ్ నెఫ్రాలజి సంఘం అధ్యక్షులు డా అమ్మన్న, డా శివరామకృష్ణల సారధ్యంలో దక్షిణభారత నెఫ్రాలజి సంఘం 44వ వార్షిక సదస్సు విజయవంతంగా విజయవాడలో నిర్వహించి ఆదివారం




ముగించారు. 600 మందికి పైగా దేశ, విదేశీ ప్రతినిధులు పాల్గొని నెఫ్రాలజి రంగంలో తాజా పరిశోధనలకు ప్రతిబింబిస్తూ 300పైగా శాస్త్రీయ వ్యాసాలు సమర్పించారు. బెంగుళూరులోని ఐఐఎస్‌సి కి చెందిన డా స్వామినాథన్, జెనోట్రాన్స్‌ప్లాంటేషన్ భవిష్యత్ పథాలపై మరియు వైద య పరిశోధనలో జరుగుతున్న విప్లవాత్మక అభివృద్ధులపై ప్రత్యేక ప్రసంగం ఇచ్చారు. కార్యక్రమంలో నెఫ్రాలజి డాక్టర్లు డా మంజూషా, గురుదేవ్, శ్రీభూషణ్‌రాజు, శివకుమార్, రవిరాజు, అనురాధ, గిరీష్ నారాయణ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వారంతా దుర్గమ్మవారిని దర్శించుకున్నారు.

## ఎంపి చిన్ని జన్మదిన వేడుకలో అజ్మీరా దర్గా చాదర్ టోపి అందచేసి శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఎం ఫైజాన్ ,ఎస్ఎం యజ్దాని

**అమరావతి, ఆగష్టు 3, ప్రభాతవార్త :** విజయవాడ ఎంపి కేశినేని శివనాధ్ (చిన్ని) జన్మదిన వేడుకను పురస్కరించుకుని రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఫైజాన్ ఎంపి చిన్నికి మక్కా అంతటి పరమ పవిత్ర పుణ్యక్షేత్రం రాజస్థాన్‌లోని అజ్మీర్ షరీఫ్ దర్గా నుండి తెచ్చిన చాదర్ అండ్ టోపితో సత్కరించి బొకే అందచేసి మతగురువు ఎస్ఎం యజ్దాని దువా (వేడుకోలు) నిర్వహించి ఎంపి చిన్నికి బర్త్‌డే కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపి చిన్నికి అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని సిఎం చంద్రబాబు నారా లోకేష్‌బాబు కూటమి ప్రభుత్వం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రజలకు మంచి సేవ చేయాలని మత గురువు ఎస్ఎం యజ్దాని ఈ సందర్భంగా అల్లాకు దువా (వేడుకోలు) చేశారు. అనంతరం భవానీపురం దర్గా ప్రాంతంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

**విజయవాడ, ఆగష్టు 3, ప్రభాతవార్త :** జయహో వాకర్స్ క్లబ్ విజయవాడ ఆధ్వర్యంలో జాతీయ పతాక రూపశిల్పి పింగళివెంకయ్య జయంతిని వేడుకగా, ఘనంగా ఆదివారం నిర్వహించారు. విజయవాడ దుర్గాపురం పార్కులో వున్న పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కీర్తిస్తూ మాట్లాడిన కొల్లా జయశ్రీ ఆయన మన తెలుగువారు కావడం, అందులో మచిలీపట్నంకు చెందినవారవటం మనకు గర్వకారణమన్నారు. అనంతరం పేదలకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో




సెక్రటరీ సిహెచ్ రమాదేవి, ట్రెజరర్ బి ఆంజనేయ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంలో ఆబాల గోపాలం

**విజయవాడ, ఆగష్టు 3, ప్రభాతవార్త :** విజయవాడలో ప్రజలు ఆబాలగోపాలం పుస్తకపఠనం చేయడానికి ఫన్‌టైంస్ వేదికగా సామూహిక పుస్తకపఠన వేడుకను ఆదివారం పేజ్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిర్వహించారు. డిజిటల్ యుగం ధాటికి కనుమరుగవుతున్న పుస్తకపఠనాన్ని పెంచడానికి చిన్నారులు చేసిన సంకల్పం




మహోద్యమంగా మారి ప్రజల్లో పఠనాసక్తిని పెంచింది. ఈ సందర్భంగా పుస్తక పఠన ప్రాశస్త్యాన్ని ప్రముఖులు వివరిస్తూ ప్రతి ఒక్కరు తమ గృహాలతో పాటు కార్యాలయాల్లో కూడా పుస్తకపఠనం చేయాలనా న్నారు. కార్యక్రమంలో విహాన్‌సాయి వేములపల్లి, ఈషాన్వి నిమ్మగడ్డ, జైదేవ్ చౌదరి అవిర్నేని, మోక్షిత్, రోనక్, బగ్రేచాల స్వప్నం పాల్గొన్నారు.

## అధైర్యపడొద్దు నేనున్నాను : ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరు తూర్పు, ఆగష్టు 3 (ప్రభాతవార్త) :** పేదల చిరునవ్వులే కూటమి ప్రభుత్వానికి ఆశీర్వాదమని తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు వారి తోట మూడో లైనుకు చెందిన బూరుగమల్ల రమాదేవి, సంజీవయ్యనగర్ నాలుగో లైనుకు చెందిన పెరికల ఉషారాణి ఇళ్ళ వద్ద ఆదివారం ఎమ్మెల్యే నసీర్ రూ.10.08లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. వీరిద్దరూ అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. వైద్య ఖర్చుల కోసం ఎమ్మెల్యే నసీర్‌ను సంప్రదించారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారు. ఉషారాణికి రూ.5,06,432, రమాదేవి రూ.5,01,198లు విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. వీటిని ఎమ్మెల్యే నసీర్ బాధితులకు అందించారు. దీంతో లబ్ధిదారులు




సంతోషం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్‌కు రుణపడి ఉంటామని వారు తెలియజేశారు.

## 250 మొబైల్ ఫోన్లు రికవరీ

### ఎస్పీ సతీష్‌కుమార్

**గుంటూరు తూర్పు, ఆగష్టు 3 (ప్రభాతవార్త) :** జిల్లాలో దొంగిలించిన, పోగొట్టుకున్న 250మొబైల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేసినట్లు ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఎస్పీ



కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం లో బాధితులకు అందజేశారు. వీటి విలువ రూ.50లక్షలు ఉంటుందని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. ఇప్పటి వరకు 3115ఫోన్లను ప్రజలకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సెల్‌ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో విడదీయలేని భాగంగా మారిందన్నారు. సెల్‌ఫోన్ పోవడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రజలు తమ ఫోన్ పోయిన వెంటనే సిఇఐఆర్ వెబ్‌సైట్ ద్వారా లేదా 8688831574కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే 1930నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. నకిలీ ఫోన్ కాల్స్ ద్వారా మోసాలు జరుగుతున్నందున అలాంటి కాల్స్‌కి భయపడకుండా వెంటనే బ్లాక్ చేసి సమీప పోలీస్ స్టేషన్ లేదా 1930 నెంబరుకి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## మరణించిన తరువాత జీవించే అవకాశం

# అవయవ దానంతోనే సాధ్యం

### శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్

**గుంటూరు,ఆగష్టు 3, ప్రభాతవార్త ప్రతినిధి**

మరణించిన తరువాత జీవించే అవకాశం అవయవ దానంతోనే లభిస్తుందని శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ అన్నారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి గుంటూరు రమేష్



ఆసుప్రతిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం చందాల గ్రామానికి చెందిన జన సైనికుడు చందు వీర వెంకట వసంత రాయలు కుటుంబాన్ని ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావుతో కలిసి ఆదివారం పరామర్శించారు. పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పుట్టెడు దుఃఖంలో కూడా అవయవ దానం చేయడానికి ముందుకు వచ్చి వసంత రాయలు కుటుంబం మానవత్వంతో కూడిన నిర్ణయం తీసుకుంద న్నారు.ఈ సందర్భంగా పి. హరిప్రసాద్ మాట్లాడుతూ..చందు వీర వెంకట వసంత రాయలు మరణం ఆ కుటుంబానికి, పార్టీకి తీరని లోటు. జన సైనికుడు అకాల మరణం విషయం తెలిసిన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎంతో బాధపడ్డారు. తక్షణం కుటుంబాన్ని పరామర్శించి, పార్టీ తరఫున భరోసా ఇవ్వాలని ఇక్కడికి పంపించార"న్నారు.


పవన్ కళ్యాణ్ స్ఫూర్తితోనే...మృతుడు కుమారుడు సీతారామరాజు మాట్లాడుతూ.. మా నాన్న గారు మరణానంతరం కూడా ఏదో ఒక రూపంలో ఎవరో ఒకరి దేహంలో జీవించే అవకాశం ఉంటుందని అవయవదానానికి అంగీకరించాం. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితోనే మా కుటుంబం అవయవదానానికి అంగీకరించాం. పుట్టిన ప్రతి ఒక్కరు సమాజానికి ఎంతో కొంత ఉపయోగ పడాలని



ఆయన ఆకాంక్షిస్తారు. ఆయనను స్ఫూర్తిని అందిపుచ్చుకొని అవయవదానానికి అంగీకరించాం. డాక్టర్ అనూష మాట్లాడుతూ. పుట్టెడు దుఃఖంలో కూడా అవయవ దానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులు అభినంద నీయులు. కష్ట సమయంలో కూడా నలుగురిని బతికించాలన్న వారి ఆకాంక్ష చాలా గొప్పది. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయినా.. మనో ధైర్యం కోల్పోకుండా అవయవదానం గురించి మేము చెప్పిన వెంటనే ఒప్పుకున్నార"న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బిట్రగుంట మల్లిక, పాకనాటి రమాదేవి, తోట సత్యనారాయణ, చందు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వానికి తెలపండి

**మంగళగిరి, ఆగష్టు 3, ప్రభారవార్త :** రాష్ట్రంలో 29 జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించుటకు వచ్చిన కేంద్ర జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ ని, ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కలిసి,13 ఓబీసీల డిమాండ్లతో కేంద్రానికి తెలపండంటూ విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. స్థానిక మంగళగిరి సి.కే కన్వెన్షన్ లోగడ్కరీ ని మర్యాదపూర్వకంగా కేసనతోపాటు కలిసిన బీసీ బృందం వారికి బొకేల నిచ్చి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేసన మీడియాతో మాట్లాడుతూ, ఈసారి కేంద్రం జరిపే జనగణనతో పాటు సమగ్ర కుల గణనకు నిర్దిష్ట మార్గదర్శకాలతో చట్టబద్ధత కల్పించాలన్నారు.చట్టసభలలో ఓబీసీలకు జనాభా దామాషా మేరకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. 33 శాతం మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళకు సబ్ కోటా నిచ్చేలా సవరణ చేసి మాత్రమే అమలు జరపాలన్నారు. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించ కూడదన్న సుప్రీంకోర్టు పరిమితిని రద్దు చేస్తూ,పార్లమెంటు చట్టం చేయాలన్నారు.జనాభా దామాషాల మేరకు వివిధ సామాజిక తరగతుల రిజర్వేషన్లను పెంచుకునే అధికారం రాష్ట్రాలకు అప్పజెప్పాలన్నారు. ఆయా రాష్ట్రాలు పెంచిన రిజర్వేషన్లను షెడ్యూల్ 9 లో పొందుపరిచి, రాజ్యాంగ రక్షణ కల్పించాలన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ, కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని,ఓబిసి సబ్ ప్లాన్ రూపొందించి, ఆ మేరకు బడ్జెట్లో కేటాయింపులు జరిపి,ప్రత్యేక నోడల్ ఏజెన్సీ పర్యవేక్షణలో అమలు చేయాలన్నారు.ఇంకా మండల్ సిఫారసులన్నింటినీ అమలు చేయాలని,ఓబిసి బ్యాక్ లాగ్ పోస్టులు ఏటా భర్తీ చేయాలని, ఓబిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ లు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ,రాజధాని అమరావతి ఐ ఆర్ ఆర్ఓ ఆర్ ఆర్ లతోపాటు,రాజధానిని అనుసంధానిస్తూ, ప్రధాన రహదారుల నిర్మాణాలకు తగినన్ని నిధులు కేటాయించి,త్వరితగతిన పూర్తి చేయాలని గడ్కరీని కోరుతూ, పలువురు బీసీ నాయకులతో కలిసి వారు మెమోరాండం సమర్పించారు.



## కొప్పోలు మేజర్ వద్ద జంగిల్ క్లియరెన్స్ పనులను
# ప్రారంభించిన జిల్లా ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మీ



**సంతనూతలపాడు, ఆగస్టు 3, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మంగమూరు సమీపంలో గల కొప్పోలు మేజర్ వద్ద ఆదివారం నాడు 10 లక్షలు, 25 వేలు రూపాయలు వ్యయం కాగల జంగిల్ క్లియరెన్స్, పూడిక తీత పనులను జిల్లా ఇరిగేషన్ ఓ అండ్ ఎం. సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీరు డి.వరలక్ష్మీ ప్రారంభించారు. ముఖ్యంగా ఓ అండ్ ఎం ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలోని జంగిల్ క్లియరెన్స్, పూడిక తీత పనులను 42 లక్షల పదిహేను వేల రూపాయలను కేటాయించారు. జిల్లాకు 9 కోట్ల 63 లక్షల రూపాయలను వీటి నిమిత్తం మంజూరు చేసినట్లు జిల్లా ఎస్ఈ వరలక్ష్మీ పేర్కొన్నారు. అద్దంకి, చీమకుర్తి, దర్శి డివిజన్ పరిధిలో సాగర్ కాలువల లో జంగిల్ క్లియరెన్స్, పూడికతీత పనులకు ప్రభుత్వం ఈ నిధులను కేటాయించినట్లు ఎస్ఈ వరలక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఒంగోలు ఓఅండ్ఎం సబ్ డివిజన్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఓ అండ్ ఎం సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.బాపయ్య, జేఈలే ప్రియదర్శిని, సబ్ డివిజన్ జేఈలు అనూష, సుస్మిత, వర్క్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, సంతనూతలపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ సంఘం అధ్యక్షులు రామా శ్రీనివాసరావు, సౌత్ బై అధ్యక్షులు నల్లూరి నారాయణరావు, మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షులు ఏ.శ్రీను,వైస్ ప్రెసిడెంట్ కందుకూరు సుబ్బారావు,మంగమూరు యూనిట్ ఇన్చార్జ్ నల్లూరి యుగంధర్, జనసేన పార్టీ నాయకులు కందుకూరి వాసు, పేర్నమిట్ట సీపీఎం నాయకులు అన్నం సుబ్బారావు, టీడీపీ నాయకులు మొలకలపల్లి శ్రీనివాసరావు, నాదెళ్ల ఆంజనేయులు, ఓఅండ్ఎం ఒంగోలు సబ్ డివిజన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### వైసీపీ నేత సుబ్బారావు తల్లి రత్నమ్మకు పలువురు వైసీపీ నేతలు ఘన నివాళులు



**సంతనూతలపాడు, ఆగస్టు 3, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మైనంపాడు గ్రామంలో ఆదివారం జరిగిన సంస్మరణ సభలో వైసీపీ నేత పెరుగు సుబ్బారావు తల్లి రత్నమ్మకు సంతనూతలపాడు మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి తదితరులు ఘన నివాళులర్పించారు. రత్నమ్మ చిత్రపటానికి చెంచిరెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు మాదాలవెంకటరావు, వైసీపీ నాయకులు మాదాలవెంకటరావు,పెరుగు సుబ్బారావు,పెరుగుకృష్ణ,బన్ను మల్సాని,నల్లూరి రామాంజనేయులు, వై.గణేష్, కే.మహేష్ తదితరులు పాల్గొని రత్నమ్మకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి
### - సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు

**యర్రగొండపాలెం, ఆగస్టు 3 ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం యర్రగొండపాలెం లోని శివాలయం కమ్యూనిటీ హాలులో యర్రగొండపాలెం, మార్కాపురం నియోజకవర్గాల అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అగ్రిగోల్డ్ బాధితుల అండ్ ఏజెంట్ సెల్ అసోసియేషన్ యర్రగొండపాలెం అధ్యక్షుడు జివిఎల్ సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ రెండు నియోజకవర్గాల్లో కంపెనీకి వేలాది ఎకరాల భూములు ఉన్నాయి. [illegible]



# అన్నదాత సుఖీభవ కింద 9061 మంది రైతులకు లబ్ది
### - రూ.6.34 కోట్లకు పైగా నిధులు మంజూరు




**కొనకనమిట్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త**
మండలంలోని అన్నదాత సుఖీభవ కింద 9061 మంది రైతులకు లబ్ది చేకూరిందని మండల వ్యవసాయాధికారి కే.ప్రకాష్ రావు తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రూ.5వేలు, పీఎం కిసాన్ సమ్మనిధి యోజన కింద రూ.5వేలుతో కలిపి రూ.7వేలు చొప్పున 6,34,27000 కోట్ల రూపాయలు రైతులు అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు దర్శిలోని తూర్పు వీరాయపాలెం వద్ద అన్నదాత సుఖీభవ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారన్నారు. ఇంకా ఎవరికైనా అన్నదాత సుఖీభవ పథకం కింద డబ్బులు పడనట్లయితే దగ్గర్లో ఉన్న రైతు సేవ కేంద్రంలోని వీఏఏను సంప్రదించి తగు డాక్యుమెంట్లు సమర్పించాలని తెలియజేశారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక




**కొనకనమిట్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త**
మండలంలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు 36 సంవత్సరాల క్రితం చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా కలిసి ఒకరికి ఒకరు యోగక్షేమాలు అడిగి ఆప్యాయతను పంచుకున్నారు. అప్పట్లో బాల్యంలో ఆడిన ఆటలు, పాడిన పాటలు తదితర వాటిని గుర్తు చేసుకుని సంతోషాన్ని పంచుకున్నారు. మార్ల్లూరు సమీపంలోని ఇండస్ట్రీయల్ ఏరియాలో కలుసుకొని స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాగం వెంకటేశ్వర్లు, డీవీఎస్ ఫణికుమార్, సీహెచ్ సత్యనారాయణ, దొడ్డ రమేష్, ముక్కు శ్రీను, చంద్ర, వెంకటకృష్ణ, గురవయ్య, బిజ్జల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పాలనలో అభివృద్ధి ఘూరిటీల పేరుతో ప్రజలను మోసాలు చేసింది
### - యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఘాటు విమర్శలు



**పెద్దదోర్నాల, ఆగస్టు 3, ప్రభాతవార్త**
టీడీపీ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి, ఘూరిటీల పేరుతో ప్రజలను మోసం చేసి పాలన చేశారని యర్రగొండపాలెం ఎమ్మెల్యేతాటిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు. మండల కేంద్రమైన పెద్దదోర్నాలలో ఆదివారం వైకాపా ఆధ్వర్యంలో మండల కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి అధ్యక్షతన బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ పేరుతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు వైకాపా శ్రేణులు ఘన స్వాగతం పలికారు. స్థానిక నటరాజ్ సెంటర్లో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అక్కడి నుండి నేరుగా సభా ప్రాంగణం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన వాగ్ధానాలన్ని మోసపూరితమైనవని అన్నారు. అభివృద్ధి పేరుతో మోసాలు హామీల పేరుతో దోపిడీలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపీపీ జోగి వెంకట నారాయణ, మాజీ ఉపాధ్యక్షుడు ఎక్కంటి వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడు నాగయ్య, యర్రగొండపాలెం నియోజకవర్గ టీయుసీ అధ్యక్షుడు షేక్ షేక్షావలి, మైనార్టీ నాయకులు షేక్ మాజిద్,వైకాపా నాయకులు గుమ్మాయల్లేష్, పాత్లావత్ చంద్రకాంత్ నాయక్, గోనావత్ లాలూ నాయక్, ఒంటేరు నాగేశ్వరరావు, వల్లభనేని పవన్ కుమార్, సింగా నాగేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు



**కొనకనమిట్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త**
పొదిలి మండలం మాదిరెడ్డిపాలెం సమీపంలో మోటారు సైకిల్ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న రోడ్డు నెంబర్ రాయిని ఢీకొట్టింది. మోటారు సైకిల్ పై వెళ్తున్న సతనూతల ఎస్సీ కాలనీకి చెందిన యేసయ్య తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న 108 వాహన సిబ్బంది హాస్పిటల్‌కు తరలించారు.

# పేకాట శిబిరంపై పోలీసులు దాడి



**కొండపి, ప్రభాతవార్త**
కొండపి మండలంలోని చిన్న కలకుంట పంచాయతీ గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్సై ప్రేమ్ కుమార్ తమ సిబ్బందితో దాడి , చేసి నలుగురు జోదర్లను అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుండి దాదాపు 16,800 స్వాధీనం చేసుకున్నారు స్వాధీనం చేసుకున్న నగదును అదుపులోకి తీసుకున్న జూదార్లను కోర్టుకి అప్పగించినట్లు ఆయన తెలిపారు .


## గ్రానైట్ క్వారీ మృతుల కుటుంబాలకు రూ.14 లక్షల ఎక్స్‌గ్రేషియా
### - జిల్లా కలెక్టర్ వెంకట మురళి






**బల్లికురవ, ఆగస్టు 3, ప్రభాతవార్త**
స్థానిక సత్య కృష్ణ గ్రానైట్ క్వారీలో ఆదివారం ఉదయం 10గంటల ప్రాంతంలో రాయి విరిగిపడి మృతి చెందిన ఆరుగురు గ్రానైట్ కార్మికుల కుటుంబాలకు రూ.14లక్షల ఎక్స్ గ్రేషియాను జిల్లా కలెక్టర్ వెంకట మురళి ప్రకటించారు. నరసరావుపేట గజ్జల బ్రహ్మారెడ్డి వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆదివారం సాయంత్రం ఆయన పరామర్శించారు. అనంతరం కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు, ప్రకటించిన ఎక్స్‌గ్రేషియాను సత్వరం అందజేయడంతో పాటు వారి మృతదేహాలను సొంత రాష్ట్రమైన ఒరిస్సాకు తరలించేందుకు ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రానైట్ క్వారీల భద్రత, యాజమాన్యాల నిర్లక్ష్య ధోరణి పట్ల ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని, ప్రమాదాలకు కారణమైన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## మార్కాపురంలో అభయ - ది డెస్టినీ యూనివర్స్ పుస్తకావిష్కరణ కార్యక్రమం
### - పుస్తక రచయిత్రి అనితకు శుభాకాంక్షలు తెలిపిన ఏపి హైకోర్టు న్యాయవాది సంగమేశ్వరరావు




**మార్కాపురం రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త**
ప్రముఖ పుస్తక రచయిత్రి అనిత రాసిన "అభయ - ది డెస్టినీ ఆఫ్‌యూనివర్స్" పుస్తకా విష్కరణ కార్యక్రమం మార్కాపురం పట్టణంలోని స్థానిక నెహ్రూ బజార్‌లోగల తన కార్యాలయంలో ఆదివారంఅట్టహాసంగాజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది, ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు తోట సంగమేశ్వరరావు (సంగమ్) హాజరై పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏపి హైకోర్టు న్యాయవాది సంగమేశ్వరరావు మాట్లాడుతూ "అభయ" అనే పదం ధైర్యానికి, నమ్మకానికి ప్రతీక అని తెలిపారు. కేవలం ఒక వ్యక్తి సొంతానికి మాత్రమే పరిమితం కాక ఇతరులకు కూడా ధైర్యాన్ని,నమ్మకాన్ని ఇచ్చేటటువంటి పదమని పేర్కొన్నారు.విశ్వం మొత్తానికి అభయపూరిత మైనటువంటి స్థితిని చేరుకోవడం విశ్వం యొక్క గమ్యమని సూచించారు. మహిళలు పురోగమన పూర్వక రచనలు చేయడం చాలా అవసరమని, అలా ముందుకు వచ్చిన డాక్టర్ అనితకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత అనిత, లెక్చరర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెంగళరెడ్డికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే అన్నా



**కంభం,ఆగస్టు 3 ప్రభాతవార్త**
అర్ధవీడులోని ఎస్ఎస్ఆర్ఎం ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన గోగుల దిన్నె వెంగళరెడ్డికి గిద్దలూరు మాజీ శాసన సభ్యులు, మార్కాపురం వైఎస్సార్సీపి ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు శుభాకాంక్షలు తెలిపారు. కంభం పట్టణంలోని వెంగళరెడ్డి నివాస గృహానికి ఆదివారం ఆయన చేరుకుని వెంగళరెడ్డి దంపతులను దుశ్శాలువా, పూలమాలలతో సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ వెంగళరెడ్డి పదవీ విరమణ అనంతరం శేషజీవితం సుఖసంతోషాలతో గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు డాక్టరన భూమా నరసింహారెడ్డి, పలువురు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సాల్మన్ మృతికి ఎమ్మెల్యే మద్దులూరి నివాళి



**చీరాల, ఆగస్టు 3, ప్రభాతవార్త**
పేదల వైద్యులు డాక్టర్ రిచరాడ్స్ సాన్ సాల్మన్ పార్థివ దేహానికి చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య నివాళులర్పించారు. చీరాల ప్రాంతంలో అనేక మంది పేద ప్రజలకు వైద్యం చేసి తన తండ్రి సాల్మన్ బాటలో ఆయన కూడా పేదల వైద్యుడిగా పేరు పొందారు. సాల్మన్ సెంటర్ గ్రామ పంచాయతీ ఆఫీస్‌కి భవనాన్ని కూడా ఈ వైద్యులే దానంగా ఇచ్చారు. ఆ పంచాయతీకి పేరు డాక్టర్ సాల్మన్ పేరు మీద ఇప్పటికి కొనసాగుతూ ఉంది.

## కోతలతో అన్నదాత సుఖీభవ - గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి

**హనుమంతునిపాడు, ఆగస్టు 3, ప్రభాతవార్త**
అన్నదాత సుఖీభవ కింద రైతన్నలను మోసం చేసిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం అన్ని జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైఎస్సార్‌సీపీ హయాంలో 53.58 లక్షల మంది రైతులకు రైతు భరోసా అందిస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాతలు, కోతలతో కేవలం 46 లక్షల మందికి మాత్రమే అన్నదాత సుఖీభవ కల్పించడం రైతుల్ని మోసగించడమేనని, గతంలో కౌలు రైతులకు కూడా నిధులు జమ అయ్యాయని ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రెండో విడతలో ఇస్తామని చెప్పడం సిగ్గుచేటు అని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి అన్నారు.



# దేశాన్ని ప్రపంచ తయారీకేంద్రంగా మార్చండి

పొన్నూరు, ఆగస్టు 3,ప్రభాతవార్త: భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చడం, సమ్మిళిత, స్థిరమైన వృద్ధిని నిర్ధారించడం వంటి లక్ష్యాలు మన ముందున్నాయని ఐఐఎం రాయ్‌పూర్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రామ్‌కుమార్ కాకాని అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆన్‌లైన్ లెర్నింగ్, ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్‌లో ఎంబీఏ, ఎంసీఏ పూర్తి చేసిన విద్యార్థులకు 3వ స్నాతకోత్సవం, పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్



మొదటి స్నాతకోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ డైరెక్టర్ డాక్టర్ రామ్‌కుమార్ కాకాని మాట్లాడుతూ భారతదేశంలో అర్థమను తన లక్ష్యమైన వేప కస్తూరి గురి పెట్టినట్లుగా....విద్యార్థులు కూడా తమ లక్ష్యంపైనే దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. కృషితో ఏ రంగంలోనైనా ఋషులుగా మారొచ్చని చెప్పారు. మెరుగైన సమాజ నిర్మాణం కనుక మనిషి 105సంవత్సరాల జీవితకాలాన్ని సరిపోయేటట్లుగా ప్రణాళికలు రచించుకోవాలని సూచించారు. విద్యార్థులు నేటి సోషల్ ప్రపంచంలో మునిగిపోకుండా వ్యక్తిగత ప్రపంచం, వృత్తిపరమైన ప్రపంచానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. మనమందరం చూడాలని కోరుకునే అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడంలో విద్యార్థులందరూ దోహదపడాలని పిలుపునిచ్చారు. ఒక దేశంగా, మనకు ప్రతిష్టాత్మక లక్ష్యాలు ఉన్నాయని, ఇవి కేవలం విధాన ఆశయాలు కాదని, అవి మీ శక్తి, మీ నైపుణ్యాలు, మీ ఆలోచనలు అవసరమయ్యే మిషన్లని తెలియజేశారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ప్రైవేట్ పెట్టుబడులను పెంచడం, మన విద్య ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడం వంటి అంశాల్లో మీ భాగస్వామ్యం ఎంతో ముఖ్యమన్నారు. 2047నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క ఆకాంక్షలను సాకారం చేసుకోవడానికి, సానుకూల మార్పును నడిపించడానికి మన సమిష్టి జ్ఞానం,నైపుణ్యం, అభిరుచిని ఉపయోగించుకుందామని పిలుపునిచ్చారు. కార్పొరేట్ ప్రపంచం ద్వారా నా ప్రయాణంలో....ఆవిష్కరణ కేవలం సాంకేతికత గురించి మాత్రమే కాదు...ఇది మనస్తత్వం గురించి కూడా అని తెలుసుకున్నానన్నారు. ఇది యథాతథ స్థితిని ప్రశ్నించడం, అడ్డంకులను బద్దలు కొట్టడం, సాధ్యమయ్యే వాటిని తిరిగి ఊహించుకోవడం గురించి వివరిస్తుందన్నారు. మీ మార్గాల్లో ఈ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని విద్యార్థులను కోరారు. మీ డొమైన్ ఏదైనా కావచ్చు....కానీ ఆవిష్కరణ మాత్రమే సరిపోదు...ప్రజల పట్ల బాధ్యతను నేటి ప్రపంచం కోరుతోందని వెల్లడించారు. భారతదేశ భవిష్యత్తును రూపొందించడంలో యువత యొక్క ప్రధాన పాత్రను మీ పాత్రను వికసిత్ భారత్-2047 విజన్ ఆఫ్ యూత్ ఎంతో చక్కగా వివరిస్తుందన్నారు. మీరు రేపటి శ్రామిక శక్తి మాత్రమే కాదని, ఆవిష్కరణ, నాయకత్వం మార్పునకు మార్గదర్శకులని తెలిపారు. ప్రపంచానికి నిపుణులు మాత్రమే కాదు, సమస్యలను పరిష్కారానికి కృషి చేసేవారు, బాధ్యతాయుతమైన పౌరులు అవసరమన్నారు.

**పట్టుదలే పెట్టుబడి:** లక్ష్యాన్ని ఛేదించడంలో పట్టుదలే పెద్ద పెట్టుబడి అని, పట్టుదలతోనే లక్ష్య సాధన సాకారమవుతుందని అలీన్ స్పోర్ట్స్ ఫౌండర్ గల్లా రాధారాణి తెలిపారు. కెరీర్‌లో రాణించడానికి ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు నైపుణ్యాలు పెంపునకు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉపయోగపడతాయని చెప్పారు.

చదువే కాకుండా ఏదో ఒక క్రీడ ఆడితే మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ఉంటుందన్నారు.

**1191మంది విద్యార్థులకు డిగ్రీలు అందజేత:** విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ 3వ స్నాతకోత్సవం, పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ మొదటి స్నాతకోత్సవం సందర్భంగా తమ యూనివర్సిటీ 1191మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేసిందని తెలిపారు. వీరిలో బీబీఏ డిగ్రీ-39, బీసీఏ డిగ్రీ-31, ఎంబీఏ డిగ్రీ-689, ఎంసీఏ డిగ్రీ-397, పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ డిగ్రీ-35 మందికి అందించామన్నారు. అభ్యర్థుల్లో 50శాతం మంది మహిళలు ఉన్నారని చెప్పారు. ప్రస్తుత పాఠశాలలు, కళాశాలల్లో మాత్రమే విద్యను అభ్యసించాలనే అవసరం లేదని, ఎప్పుడైనా, ఎక్కడైనా, ఎవరైనా అనే ఆలోచనతో వచ్చిందే డిస్టెన్స్, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ విధానమన్నారు. ఇది మానవాళి విప్లవాత్మకంగా ఎదగడానికి కారణమవుతోందన్నారు. నిపుణులు మాత్రమే సమాజానికి ప్రతిని అందించగలమన్న నేపథ్యంలో విజ్ఞాన్ యూనివర్సిటీ తీసుకున్న డిస్టెన్స్, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ప్రారంభానికి సంబంధించిన కృషి నిజంగా అభినందనీయమన్నారు.

**సమస్యల గుర్తింపుతో ఆవిష్కరణలు సాధ్యం:** సమస్యల గుర్తింపుతోనే నూతన ఆవిష్కరణలు సాధ్యమవుతాయని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తెలిపారు. విద్యార్థులు ముందుగా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించాలని, ఆ సమస్యల పరిష్కారానికి నూతన ప్రాజెక్టులను చేపట్టి సరికొత్త ఆవిష్కరణలను నాంది పలకాలని పిలుపునిచ్చారు. గతంలో బస్ టికెట్ కౌంటర్ల విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన విజ్ఞాన్ విద్యార్థులు వాటికి పరిష్కారంగా రెడ్ బస్, అభిబస్ వంటి యాప్‌లను నెలకొల్పారని వివరించారు. విద్యార్థులు తమ దృక్పథాన్ని విభిన్నంగా మార్చుకోవాలని, టెక్నాలజీని ఉపయోగించుకోవాలని, అప్పుడే గొప్ప ఆవిష్కరణలు చేయగలరని పేర్కొన్నారు. డిజిటల్ పరివర్తన ఇకపై మనందరికీ ఒక ఎంపిక కాదు....ఇది ఒక అవసరంగా మారిందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతతో మీరు మీ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను ఏకీకృతం చేయాలన్నారు. ఆరోగ్య సంరక్షణకు ప్రాముఖ్యత ఇవ్వడం, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం, మరింత సమ్మిళిత సంఘాలను నిర్మించడం వంటి స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని మీ పనిని కొనసాగించాలన్నారు.

**నిరంతర అభ్యాసం అవసరం:** విద్యార్థులందరికీ నిరంతర అభ్యాసం అవసరమని, అప్పుడే ఉన్నత శిఖరాలకు చేరగలరని విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. అలాగే ఎప్పటికీ భారతీయ విలువలను వదలకూడదన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశాన్ని ఆర్థికంగా ఎదుగుతున్న దేశంగా కాకుండా, ప్రపంచ సాంస్కృతిక నాగరికతకు నాయకత్వం వహించే దేశంగా చూస్తున్నాయన్నారు. విద్యార్థులందరికీ డిజైన్ చేయడం, టీచ్ చేయడం, డిప్లాయ్ చేయగల త్రిడి నైపుణ్యాలు ఇప్పుడు అత్యంత అత్యవసరమన్నారు. భారతదేశంలో డిజిటల్ మార్పులు వేగంగా చోటు చేసుకుంటున్నాయన్నారు. భారతదేశానికి ఇన్నోవేటర్లు అవసరం ఉందన్నారు. ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా భారత్ ఎదిగిందన్నారు.

**అంబరాన్నంటిన సంబరాలు:** డిగ్రీలు చేతబట్టుకున్న వేళ విద్యార్థుల సంబరం అంబరాన్ని అంటింది. కేరింతలతో వర్సిటీ ప్రాంగణమంతా హోరెత్తిపోయింది. విద్యార్థులందరూ గుర్తుగా సెల్ఫీలు దిగారు. దేశభిక్తికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిన బూనారు. విద్యార్థులంతా తలపాగా, కండువా వేసుకొని అచ్చతెలుగు సంప్రదాయాన్ని ప్రదర్శించారు. సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబిస్తూనే సాంకేతిక విద్యా సర్టిఫికెట్లను పొందారు. కార్యక్రమంలో సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యులు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, అకడమిక్ కౌన్సిల్, ఆయా విభాగాల డీన్లు, సీడీఓఈ డైరెక్టర్లు, స్నాతకోత్సవ కన్వీనర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించేందుకు సమన్వయంతో పని చేయాలి

బాపట్ల, ఆగస్టు03,ప్రభాతవార్త: రైతుల సమస్యలను పరిష్కరించేందుకు సమన్వయంతో పని చేయాలని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ఆదివారం కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో చింతాయపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ



సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ మద్దిబోయిన తిరుపతయ్య , మెంబర్స్ మార్పు పద్మారావు ,కొసనా రామయ్యలకు అభినందనలు తెలియజశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, పమిడి భాస్కరరావు, పిట్ల వేణుగోపాల్ రెడ్డి మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ అవార్డు పొందిన భగవంత్‌కేసరి సినిమాలో నటించిన కరణం వెంకటశివను సత్కరించిన రోటరి సభ్యులు

చిలకలూరిపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించబడిన భగవంత్‌కేసరి సినిమా జాతీయ స్థాయిలో ఉత్తమ తెలుగు చిత్రంగా అవార్డు పొందింది. దాని నిర్మాతలైన సాధు గారపాటి, హరీష్ పెద్దిలకు చిలకలూరిపేట రోటరిక్లబ్ సభ్యులు ఆదివారం ఏర్పాటుచేసిన సభలో అభినందనలు తెలియచేశారు.



అదేవిధంగా చిలకలూరిపేట పరిసర గ్రామమైన చిలుకూరివారిపాలెం గ్రామ వాస్తవ్యులు అనిల్ రావిపూడి ఈ చిత్ర దర్శకులుగా ఉన్నతస్థాయికి చేరారు. ఈ చిత్రంలో డాక్టర్ పాత్ర వహించిన చిలకలూరిపేట రోటరిక్లబ్ డైరక్టర్ కరణం వెంకట శివ అత్యుత్తమంగా నటించి చిత్ర విజయానికి తోడ్పడ్డారు. దీనిని పురస్కరించుకొని చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆద్వర్యంలో కరణం వెంకటశివను రోటరిక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పుటూరి ప్రసాద్, బోడి రామసుబ్బారావు, షఫీ, క్లబ్ డైరక్టర్లు ఘనంగా సత్కరించారు.

## రాష్ట్ర పంచాయితీరాజ్ సిఈ జి బ్రహ్మయ్య ఇంజనీరింగ్ విభాగంలో ఎంతో సమర్థవంతంగా పనిచేసిన వ్యక్తి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త: రాష్ట్ర పంచాయితీరాజ్ సిఈ గుర్రం బ్రహ్మయ్య తన 39 సంవత్సరాల

పుల్లారావు అన్నారు. గుంటూరు పట్టణంలోని విఎఆర్ గార్డెన్స్ నందు శనివారం రాత్రి జరిగిన గుర్రం



పదవీ కాలంలో పంచాయితీ ఇంజనీరింగ్ విభాగంలో ఎంతో సమర్ధవంతంగా పనిచేసిన వ్యక్తి అని, అందరితో కలిసిపోయే మంచి వ్యక్తి అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి బ్రహ్మయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన, వీడ్కోలు సభలో ముఖ్య అతిధిగా పాల్గొని బ్రహ్మయ్య దంపతులను సత్కరించారు.

# చంద్రబాబు గట్టిగా దృష్టిపెడితే వైకాపా అడ్రస్సే ఉండదు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త: గత పాలకుల చేతగాని నిర్ణయాలతో గ్రామాలను అభివృద్ధికి దూరం చేశారని, అలాంటి వారిని ఊళ్లలోకి రాకుండా ప్రజలు తరిమికొట్టాలని, సిగ్గులేకుండా ఇంకా ప్రజల ముందుకు వచ్చి తామేదో చేసినట్లు బూటకపు మాటలు మాట్లాడుతున్నారని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. చిలకలూరిపేట మండలం, గణపవరం కొమరవల్లిపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంస్థ సొసైటీల నూతన చైర్మన్‌ల ప్రమాణస్వీకార కార్యక్రమంలో ప్రత్తిపాటి ముఖ్య అతిధిగా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా గణపవరం సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పెంటేల శేషయ్యను కొమరవల్లిపాడు సొసైటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కోడె హనుమంతరావును ప్రత్తిపాటి అభినందించి సత్కరించారు. వైసిపి అవుతుందని అన్నారు. వైసిపి నేతలు తమ స్వార్థం కోసం, అధికారం కోసం కొన్ని గ్రామాలను గతంలో నిబంధనలకు విరుద్ధంగా మున్సిపాలిటీలలో విలీనం చేశారని, దానితో ఆ గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయని ప్రత్తిపాటి తెలిపారు. అటు మున్సిపల్ నిధులు లేక, ఇటు పంచాయితీ నిధులు రాకసమస్యలు పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల బాగోగులు, వారి సమస్యలు పట్టించుకోనివారిని ప్రజలు ఇంకా ఆదరించడం సిగ్గుచేటని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలు తిరిగి పంచాయితీలుగా కొనసాగేలా చర్యలు తీసుకుందన్నారు. గణప వరంలో ప్రతినెలా కోటి రూపాయిల వరకు ఫించన్లు అందిస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఎంతోమందికి అందించడం జరిగింద న్నారు. ప్రభుత్వ పథకాలు అనుభవించేవారంతా పార్టీలకు



నేతలు బ్యాంకుల్ని కూడా మోసగించి ప్రజల సొమ్ము కాజేశారు గత ఐదేళ్ల వైసిపి నేతలు ప్రజలకు ఉపయోగపడే బ్యాంకులను కూడా మోసగించి ప్రజల సొమ్ము కాజేశారని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ చేసిన తప్పులు, మోసాలు, ఆయన పార్టీ నేతల దుర్మార్గాల వల్ల జరిగిన నష్టం ప్రజలు తెలుసుకోవాలని ఆయన అన్నారు. ప్రైవేటు బ్యాంకులు బయట సంస్థలను కోఆపరేటివ్ బ్యాంకులు సొంతింటిలాంటివని, అలాంటి సహకార సొసైటీల సేవలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కొమరవల్లిపాడు సొసైటీలో 29 వేలకు పైగా సభ్యులున్నారని, 7 కోట్లకు పైగా పంటరుణాలు మంజూరు చేశారన్నారు. రూ 12 కోట్ల వరకు దీర్ఘకాలిక రుణాలు ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. నూతన బ్యాంక్ భవనం నిర్మించేవరకు ప్రస్తుతం ఉన్న అద్దెభవనాన్నే వినియోగించ ుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి గతంలో ఉన్న చంద్రబాబు కాదని వైసిపి నేతలు గ్రహించాలి జగన్ అరాచకాలను, కుట్ర రాజకీయాలను సహించే స్థితిలో కూటమి ప్రభుత్వం లేదని ప్రత్తిపాటి తెలిపారు. వైసిపి నేతలు, ఆ పార్టీ సానుభూతి పరులు ఇప్పటికే ప్రభుత్వంపై విమర్శలు చేయడం వారి మంద బుద్ధికి నిదర్శనమని అన్నారు. చంద్రబాబు గతంలో ఉన్న నాయకుడు కాదని, వైసిపి వారిని ఎక్కడ పెట్టాలో ఆయనకు బాగా తెలుసునని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. 2024లో నూతన చంద్రబాబు నాయుడు పరిపాలన చేస్తున్నారని, ఆయన తలుచుకుంటే వైసిపి అడ్రస్సే గల్లంతు అవుతుందన్నారు. సూపర్‌సిక్స్ పథకాలు అమలైతేనే వైసిపి కనుమరుగు అతీతంగా మంచి చేసేవారికి మద్దతు ఇవ్వాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే నిరుద్యోగ యువతకు తమ భవిష్యత్‌పై నమ్మకం ఏర్పడిందన్నారు. వైసిపి సానుభూతి పరులు కూడా తమ బిడ్డల భవిష్యత్‌కోసం చంద్రబాబు నాయత్వాన్ని బలపరచాలని ప్రత్తిపాటి హితవు పలికారు. యంపి కృష్ణదేవరాయలు, పంచాయితీరాజ్ కమీషనర్ కృష్ణతేజ సహకారం మరువలేనిది నరసరావుపేట యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు మంచి ఆలోచనలు ఉన్న గొప్ప నాయకుడని ప్రత్తిపాటి తెలిపారు. అలాంటి నాయకుడు మనకు యంపిగా ఉండటం నిజంగా ప్రజలకు అదృష్టమని అన్నారు. దురాలోచన కలిగిన నాయకులు దోచుక ుందామనుకునే వారితో ఎంత నష్టపోయామో ఇప్పటికైన ప్రజలు ఆలోచించుకుంటే ఎలాగని ప్రత్తిపాటి ప్రశ్నించారు. రాష్ట్ర పంచాయితీరాజ్ కమీషనర్ మైలవరపు కృష్ణతేజ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహాయసహకారాలు అందిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, టిడిపి నాయకులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్‌మోహన్, గంగా శ్రీనివాసరావు, కందుల రమణ, నల్లమోతు హరిబాబు, వీరారెడ్డి, అంబటి సోంబాబు, మద్దుమాల రవి, కెల్లంపల్లి అచ్చియ్య, వలేటి హిమవంతరావు, గాలి బుచ్చయ్య, జాన్‌పాల్, లీలా కృష్ణ, పి హనుమంతరావు, వై ధర్మారావు, కోడె మణి, బొప్పూడి చంద్ర, గంజి శ్రీనివాసరావు, గొట్టిపాటి బాబు, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సామాన్యులకు భారమైన స్మార్ట్ మీటర్లను అడ్డుకుందాం, సీఐటీయు పిలుపు

తెనాలి టౌన్ ఆగస్ట్3(ప్రభాతవార్త): సామాన్య ప్రజల బ్రతుకులకు భారం అవుతున్న స్మార్ట్ మీటర్ల ను అడ్డుకుందామని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం చెంచుపేట లోని ప్రజా సంఘాలకార్యాలయంలో విద్యుత్ వినియోగ దారుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కేబీ.ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రజలు అడుగడుగునా కష్టాలు కడగండ్లు ఏదురుకుంటూ వున్నారని, స్మార్ట్ మీటర్ ద్వారా అడ్డగోలుగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నారని, వారాల తరబడి పవర్ సప్లయ్ పున రుద్దరించుట లేదని చెప్పారు. స్మార్ట్ మీటర్లు మరమత్తు చేసే సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వారు లేనందున ప్రజలు విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నారని, ఎంత పొదుపుగా విద్యుత్ వాడుకొంటున్నా, బిల్లులు వాచి పోతున్నాయని, రెండు మూడు రెట్లు అధికంగా వేలకువేలు అధికంగా బిల్లులు వస్తున్నాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు. స్మార్ట్ మీటర్ల లో రెండు రకాల ఫీచర్స్ యేర్పాటు చేశారని, అందులో ఒకటి ఏఎంఐ అడ్వాన్స్డ్ మీటర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రిమోట్ సిస్టమ్ ద్వారా మన ఇంట్లో బిగించిన మీటర్ కు పవర్ సప్లయ్ ఆపివేయ వచ్చు, తిరిగి ఇవ్వవచ్చు. ఏఎంఆర్ ఆటోమేటిక్ మీటర్ రీడింగ్ దీని ద్వారా గంటకు ఎన్ని యూనిట్స్ వాడుకున్నది తెలుస్తుందని, రాబోయే రోజుల్లో పీక్స్ హౌర్స్ లో వాడు కున్న యూనిట్స్ కు అదనపు చార్జీలు వసూలు చేయడం కోసం దాన్ని అమర్చారని, ట్రూ అప్, మరియు ఇంధన సర్దుబాటు చార్జీలు జీవితాంతం భరించాలని చెప్పారు. రెండువేల సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన విద్యుత్ సంస్కరణల వల్ల ఈ దుష్ఫలితం మనం అనుభవిస్తున్నామని చెప్పారు జిల్లా రైతుసంఘం నాయకులు ఎం.శివసాంబిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏన్నికల్లో ఇచ్చిన హామీ ప్రక్కన పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో రైతులకు కూడా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తారని చెప్పారు. ఉచిత విద్యుత్ కూడా పంగనామా లు పెడతారు అని చెప్పారు. జెవివి నాయకులు అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ రెండు వేల సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాటాన్ని గుర్తుచేశారు. ఆ పోరాటంలో ముగ్గురు చనిపోయారని, ప్రజలు అన్ని నిర్బంధములను ఏదురుకున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్ వలి, పోస్టల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి.జోనేష్, కే.లక్ష్మణ్ రావు ఎం.ఉమా మహేశ్వర రావు సిపిఐఎంల్ నాయకులు జి.సుబ్బారావు, డాల్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.వెంకటసుబ్బయ్య, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జి.రవీంద్ర, ఎస్.సుబ్రహ్మణ్యం, కే.శివశంకర్ రావు, కే.దుర్గా ప్రసాద్, కటకం సాంబశివరావు, మహిళా సంఘం నాయకురాలు, ఎన్ రాజ్యలక్ష్మి, వై.ఈశ్వరి, ముద్దిన సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## పాడి పంటలతో ప్రతి ఒక్కరూ బాగుండాలి

బాపట్ల, ఆగస్టు3, ప్రభాతవార్త: పాడి పంటలతో రైతు సోదరులతో పాటు ప్రతి ఒక్కరు అష్టైశ్వర్యాలతో బాగుండాలని మాజీ ఎమ్మెల్సీ, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. ఆదివారం కొండపాటూరు పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత



తరుణంలో వ్యవసాయ పనులు ముమ్మురంగా కొనసాగి రైతులందరూ పంటలు పండించే విధంగా ఆ అమ్మవారు ఆశీస్సులు అందించాలన్నారు. రైతులందరికీ ఇటువంటి ఆటంకాలు కలగకుండా సకాలంలో వ్యవసాయ పనిముట్లు అన్ని అంది గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరంలో పంటలు మరింతగా పండించే విధంగా రైతులకు అమ్మవారు ఆశీస్సులు చూపాలన్నారు. సంవత్సరంలో అనేకసార్లు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేయడంతో పాటు మొక్కులు తీర్చుకుంటానని ఆయన తెలిపారు. ఈ పూజలలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాష్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామాన వెంకట శివన్నారాయణ, తెదేపా నాయకుడు బీమా కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజి ఎమ్మెల్యే కోన రఘుపతి జన్మదిన వేడుకలు


బాపట్ల, ఆగస్టు03, ప్రభాతవార్త: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామిలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ



సమన్వయకర్త కోన రఘుపతి తెలిపారు. కోనా రఘుపతి 66వ జన్మధిన వేడుకలను ఆదివారం ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కోన రఘువతి జన్మదినోత్సవం సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, వివిద ఆసోసియేషన్ సభ్యులు, అదిక సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన స్వగృహంలో అభిమానుల మద్య భారీ కేక్‌ను కట్ చేశారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర నాయకుడు అన్నం శ్రీనివాసరావు


చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త: విజయవాడ పట్టణంలో పార్క్ఎన్ హోటల్‌లో ఆదివారం ఎస్టి, డిఎన్‌టి సంచార, ఆర్ధసంచార విముక్తి



జాతుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షుడు అన్నం శ్రీనివాసరావు పాల్గొని రాష్ట్ర అధ్యక్షుడిని సత్కరించారు.

## లోక్‌సత్తా ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదానికి గురైన హోంగార్డ్ శ్రీనివాసరావుకు రూ 25వేలు ఆర్థిక సహాయం

చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త: పట్టణ పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డ్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న శ్రీనివాసరావుకు లోక్‌సత్తా రాష్ట్ర కమిటి సభ్యులు మాదాసు భానుప్రసాద్



ఆధ్వర్యంలో వారి మిత్రబృందం సహకారంతో సేకరించిన రూ 25వేలను ఆదివారం శ్రీనివాసరావుకు పట్టన సిఐ పి రమేష్, జర్నలిస్ట్ ఎన్ బాబ్జీరావు చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ రమేష్ మాట్లాడుతూ భానుప్రసాద్ మిత్రబృందం చేస్తున్న సేవలను అభినందించారు. గతంలోకూడా ప్రకృతి వైపరీత్యం వల్ల కేరళ రాష్ట్రంలో ఆస్తినష్టం, ప్రాణ నష్టం జరిగినప్పుడు కూడా భానుప్రసాద్ మిత్రబృందం విరాళాలు అందచేశారని సిఐ గుర్తుచేశారు. వీరి దాతృత్వం హోంగార్డ్ శ్రీనివాసరావులో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి త్వరలో కోలుకునేలా చేస్తుందని ఆకాంక్షించారు.

## కృష్ణానదిలో స్నానానికి దిగి యువకుడు మృతి

కొల్లిపర, అగష్టు 3 ప్రభాతవార్త: కృష్ణానదిలో స్నానానికి దిగి యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రం కొల్లిపర శివారు కొత్తబొమ్మువానిపాలెం రేవు దగ్గర లో జరిగింది. ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తూములూరు గ్రామానికి చెందిన వేము రవికిరణ్ (19) తన స్నేహితులతో కలసి వచ్చాడు. నదిలో రవికిరణ్ ఆడుకుంటుండగా కృష్ణానది ఉరవడికి కొట్టుకు పోయాడు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషనులో తెలపగా వెంటనే ఎస్ కోటేశ్వరరావు సంఘటలనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ళ చేత వెతికించారు. ఎట్టకేలకు రవికిరణ్ మృతదేహం లభ్యం కావటంతో కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం తెనాలి



ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.

## కళామందిర్ సెంటర్ వద్ద వ్యాపార సంస్థ ఆవరణలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఓబుల్‌రెడ్డి

చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త: పట్టణంలోని కళామందిర్ సెంటర్ వద్ద శనివారం రాత్రి ఒక వ్యాపార సంస్థలో ఎవరూ లేని సమయంలో తాడుతో ఉరి వేసుకొని ఓబుల్‌రెడ్డి అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ కలహాల నేపద్యంలో ఆత్మహత్య చేసుకున్నట్లుగా భావిస్తున్నారు. ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి ఓబుల్‌రెడ్డి ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలం చెమట గ్రామస్థుడిగా గుర్తించినట్లు పట్టణ ఎస్ఐ చెన్నకేశవులు తెలిపారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పట్టణ పోలీసులు ఓబుల్‌రెడ్డి భౌతికకాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఓబుల్‌రెడ్డి కుటుంబసభ్యులకు ఈ సమాచారాన్ని అందచేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పేదలను ఆదుకోవటమే ప్రభుత్వ లక్ష్యం

–గుంటూరు..కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ ఆలపాటి రాజే ంద్రప్రసాద్

కొల్లిపర, అగష్టు 3 ప్రభాతవార్త: పేద ప్రజలను ఆదుకోవటమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని గుంటూరు..కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ ఆలపాటి రాజే ంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం కొల్లిపర టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజే ంద్రప్రసాద్ ఆద్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భ:గా ఆలపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్‌లో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చుతుందన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వల్లభాపురం గ్రామానికి చెందిన తాడి బోయిన కమలబాబుకు రూ. 1,34,018, కొల్లిపర గ్రామానికి చెందిన వంగా సంధ్యా



రాణికు రూ. 63,795, బొంతు మంగమ్మకు రూ. 23,200, దావులూరు గ్రామానికి చెందిన పఠాన్‌మగబుల్ రూ. 42,627, దంతలూరు గ్రామానికి చెందిన మున్నంగి సాంబశివరావుకు రూ. 20,524 లు మొత్తం రూ2,84,164 లను 5 గురుకు చెక్కులు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి, నాయకులు భీమవరపు లంక కోటిరెడ్డి, గుదిబండి గోవర్ధనరెడ్డి, కంచర్ల అమృతరాజు, బొంతు చంద్రిక, ఆంజనేయులు, దాసరి నర్సయ్య, పోపూరి వెంకటేశ్వరరావు, విప్పల రమేష్‌రెడ్డి, ఆళ్ళ సురేష్‌రెడ్డి, బొట్టా శ్రీరాములురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ పార్టీసేవకుడు "బుల్లియ్య". నివాళులర్పించి : డాక్టర్ సాంబశివుడు

తెనాలి టౌన్ ఆగస్ట్3(ప్రభాతవార్త): అనారోగ్యంతో ఇటీవల మరణించిన తెనాలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్లపూడి బుల్లియ్య, కాంగ్రెస్ పార్టీకి నిస్వార్ధంగా సేవలు అందించారని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. స్వర్గీయ కర్లపూడి బుల్లియ్య మొదటినుండి కాంగ్రెస్ వాదిగానే ఉంటూ, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారని, ఒక నిస్వార్ధ సేవకుడిని పార్టీ కోల్పోయిందని, చందు సాంబశివుడు గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతికలగాలని రెండు నిముషాలు మోనం పాటించారు. అనంతరం బుల్లియ్య చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం తెలియజేశారు. అలాగే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు, ఈ కార్యక్రమంలో కర్లపూడి ధనరాజు, శ్రీనివాసరావు, రత్నకుమార్, మనోహర్, వెన్నెల, పి.శివకుమార్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మల్లవరపు ప్రసాద్, ఈ.స్టీవెన్ బాబు, రాయప్ప, రమేష్ అయ్యప్ప, కోటేశ్వరావు వీరస్వామి, శ్రీను, కార్తీక్, అఖిల్ మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు

## మనిషికి లభించిన గొప్పవరం "స్నేహం"

గుంటూరు కల్చరల్, ఆగష్టు3, ప్రభాతవార్త : మంచిస్నేహానికి ఎలాంటి బేషజాలు ఎల్లలు ఉండవని, కోపతాపాలు, అలకలు, అసూయలు తలెత్తవని, ఒకవేళ ఏర్పడినా అవి అద్దం మీద ఆవగింజ లాంటివని ఎంత త్వరగా వస్తే అంత త్వరగా జారి పోతాయని అవగాహన సంస్థ నిర్వహించిన ఫ్రెండ్ షిప్ డే వేడుకల్లో పాల్గొన్న సంస్థ సభ్యులు మాటా ్లడారు. అవగాహన సంస్థ కార్యాలయంలో సంస్థ సభ్యులు ఫ్రెండ్‌షిప్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ సజ్జనులతో చేసేస్నేహం మంచి గంధం చెక్కలా కడవరకు సువాసనలు వెదజల్లు తూనే ఉంటుందన్నారు. న్యాయవాది అవధానుల హరి మాట్లాడుతూ విడిపోయి ఏళ్ళు గడిచినా స్నేహితుల మధ్య ప్రేమ ఎంతమాత్రం చెక్కుచెదరదనటానికి కృష ్ణ, కుచేలుల స్నేహమే గొప్ప ఉదాహరణ అన్నారు. మహాభారతంలో స్నేహానికి ప్రతీకగా కర్ణుడు, దుర్యోధనుడు నిలుస్తారన్నారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు, గాయకులు రాజశేఖర్, సాయిబాబు లు స్నేహమేరా జీవితం అంటూ పాటలు ఆలాపించారు.

# 'మహావతార్ నరసింహ' సినిమా రిలీజ్ చేయడం అదృష్టం

## సక్సెస్ మీట్‌లో నిర్మాత అల్లు అరవింద్




**హోంబాలే ఫిల్మ్స్** సమర్పణలో క్లీమ్ ప్రొడక్షన్స్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మహావతార్ నరసింహ. ఈ చిత్రానికి అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించారు. క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హోంబలే ఫిల్మ్స్ సమర్పణలో శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్ చైతన్య దేశాయ్ నిర్మించారు. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా జులై 25న ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ అయిన ఈ చిత్రం అద్భుతమైన విజయాన్ని అందుకొని, భారతదేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన యానిమేటెడ్ సినిమాగా రికార్డ్ క్రియేట్ చేసి, సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు.

సక్సెస్ మీట్ లో నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఈ సినిమాని నేను రిలీజ్ చేసేలా అనుగ్రహించిన నరసింహ స్వామివారికి నమస్కారం. హోంబలే ఫిల్మ్స్ సంస్థతో నాకు మంచి అనుబంధం ఉంది. నిర్మాత విజయ్ ఫోన్ చేసి, ఈ సినిమాని తెలుగులో మీరు విడుదల చేయాలని అని అడిగారు. అంతకుమించి ఏం మాట్లాడుకోలేదు. వెంటనే ఓకే అన్నాను. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు. సినిమా విడుదలైన రోజు మార్నింగ్ షోకి వచ్చిన రెస్పాన్స్‌ని దృష్టిలో పెట్టుకుని ఈవెనింగ్ కొన్ని షోస్ పెంచాం. మరుసటి రోజు నుంచి మరిన్ని స్క్రీన్స్ పెంచుకుంటూ వెళుతున్నాం. 2021లో సినిమాని మొదలుపెట్టి ఎన్నోఒడిదుడుకులు ఎదుర్కొని, పట్టుదలతో సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. ఆ నరసింహ స్వామి వారే వారికి ఈ అద్భుతమైన విజయాన్ని అందించారు. హైదరాబాద్‌లోని ఎంఎంటీలో 200 మంది స్వాములు ఈ చిత్రాన్ని చూడటం నాకు చాలా ఆనందంగా అనిపించింది. ఎప్పుడూ థియేటర్స్ రాని ప్రేక్షకులు ఈ సినిమాని వీక్షిస్తున్నారు. మా కుటుంబంలో, సన్నిహితులు, పరిచయం ఉన్నవారందరిలో సనాతన ధర్మం గురించి పవన్ కళ్యాణ్‌కి తెలిసినంతగా మరెవరికీ తెలియదు. పవన్ సనాతన ధర్మం గురించి ప్రసంగిస్తే అందరూ ముగ్ధులవుతాం. 'మహావతార్ నరసింహ'చిత్రాన్ని ఆయన చూడాలని, దాని గురించి మాట్లాడాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాని ప్రేక్షకులకు తీసుకెళ్లిన మీడియా వారికి, సహకరించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు" అన్నారు. రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు మాట్లాడుతూ, సినిమాలు చూసే ప్రేక్షకులు తప్పకుండా ఈ సినిమా చూడండి. మీ పిల్లల్ని మొట్టమొదట ఈ సినిమాని చూపించండి. దర్శకుడు ఈ కథని మహాద్భుతంగా చూపించారు. ప్రస్తుత సమాజానికి ఏం కావాలో అది ఈ సినిమాలో ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద విలన్ తన కుమారుడున్నే చంపడం ఈ సినిమా కథ. ఇంతకంటే గొప్ప స్టోరీ ఎక్కడైనా ఉంటుందా? కేవలం మన పురాణాల్లోనే వుంటుంది. ఆ కథాంశాన్ని పట్టుకుని దర్శకుడు పరమ అద్భుతంగా చిత్రీకరించారు. విజువల్ ఫైట్స్ సంగీతం ఇవన్నీ పరమ అద్భుతంగా ఉన్నాయి. ఈ సినిమా ఒక డివైన్ వండర్. అల్లు అరవింద్ గీత ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్స్ ద్వారా ఈ దివ్య అద్భుతమైన సినిమా విడుదల చేయడం ఎంతో ఆనందంగా ఉంది. వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను అన్నారు. రచయిత, నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ, అల్లు అరవింద్‌తో ఎప్పుడు కలిసిన ఒక అద్భుతమైన అనుభూతి. ఈ సినిమా గురించి వారు చెప్పటం, ఫ్యామిలీతో కలిసి వెళ్లి చూడటం జరిగింది. మాకు ఒక సినిమా మొదలైన మూడో నిమిషం నుంచే మేము ఒక గుడిలో ఉన్నామని భావన కలిగించిన సినిమా ఇది. దర్శకుడు అశ్విన్ ఈ సినిమాతో యావత్ ప్రపంచానికి విష్ణుమూర్తిని నరసింహ స్వామిని దర్శనం చేయించేశారు. ఈ సినిమా చూడటం పూర్వజన్మల పుణ్యం. ఒక్కసారి కాదు ఎన్నిసార్లు చూసినా ఒక కొత్త అనుభూతి. పరిపూర్ణమైన సినిమా ఇది. అంత పెద్ద నరసింహున్ని నా జీవితంలో చూసి ఎరగను. స్క్రీన్ అంతా నిండిపోయింది. ఒక ఉద్వేగానికి లోనైపోయాం. ఇది రసాత్మకం కళాత్మకం. ఇది తీసిన వారు రాసినవారు చేసిన వారు చూసినవారు అందరూ ధన్యులే అన్నారు. డైరెక్టర్ అశ్విన్ కుమార్ మాట్లాడుతూ, జై నరసింహ స్వామి. జై సనాతన ధర్మం. ఇది సినిమా కాదు ఒక మహాదర్శనమని ప్రేక్షకులే చెబుతున్నారు. ఈ సినిమాకు వచ్చిన ప్రతిఫలం నరసింహ స్వామికే చెందుతుంది. గీతా ఆర్ట్స్‌కి హృదయ పూ ర్వక కృతజ్ఞతలు. వారి సపోర్ట్ తోనే సినిమా ప్రజల్లోకి వెళ్ళింది. ఈ సినిమా ఒక రెవెల్యూషన్ కానుంది. అందరికీ థాంక్యూ అన్నారు. ప్రొడ్యూసర్ శిల్పా ధావన్ మాట్లాడుతూ, ఇది యావత్ భారత్ సినిమా. ఈ సినిమా చేయడం నరసింహస్వామి కృపగానే భావిస్తున్నాం. ఈ సినిమాని ఇంత గొప్పగా ఆదరించిన ప్రేక్షకులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నరసింహస్వామి కృపతోనే ఈ మ్యాజిక్ సాధ్యమైంది. ఈ సినిమాని సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు.

## సంతోషం సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డ్స్ 2025

**సంతోషం** సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డ్స్, సంతోషం ఓటీటీ అవార్డ్స్ 2025 కర్టెన్ రైజర్ ఈవెంట్ శనివారం సాయంత్రం హైదరాబాద్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో ఘనంగా జరిగింది. సీనియర్ నటులు మురళీ మోహన్, నిర్మాత కేఎస్ రామారావు, ఫిల్మ్ నగర్ హౌసింగ్ సొసైటీ సెక్రటరీ కాజా సూర్యనారాయణ, నిర్మాత ఏడిద రాజా, రామసత్యనారాయణ స్పాన్సర్స్ సూర్య సెమ్ డైరెక్టర్స్ అనిల్ మరియు డా. సురేష్ బాబు, వివికె హౌసింగ్ ఇండియా ప్రైవెట్ లిమిట్ అధినేత వల్లూరు విజయకుమార్ తదితరుల ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి విజయ వారాహి మూవీస్ సంస్థ ఈ కార్యక్రమానికి కో స్పాన్సర్‌గా వ్యవహస్తున్నారు. అలాగే మ్యూజిక్ పాట్నర్‌గా ఆదిత్య మ్యూజిక్ వ్యవహరిసున్నారు. ఈ సందర్భంగా అతిథులు చేతుల మీదుగా సంతోషం సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డ్స్, సంతోషం ఒటిటి అవార్డ్స్ 2025 ఫంక్షన్ డేట్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిల్మ్ నగర్ హౌసింగ్ సొసైటీ సెక్రటరీ కాజా సూర్యనారాయణ మాట్లాడుతూ సురేష్ కొండేటితో నాకు సుదీర్ఘ కాల స్నేహం ఉంది. ఆయన మా ఇంటిని అద్దెకు తీసుకుని తన ఫ్యామిలీతో ఒక ఫ్లోర్‌లో ఉంటూ మరో ఫ్లోర్‌లో సంతోషం మేగజైన్ ఆఫీస్ పెట్టుకున్నారు. ఇప్పటికి 24 ఏళ్లుగా సక్సెస్ ఫుల్‌గా ఫిలిం మేగజైన్ నడుపుతున్నారు. ఆయన అందరికీ మిత్రులు. నవ్వుతూ మాట్లాడుతూ ఉంటారు. హైదరాబాద్‌లో ఏదైనా ఈవెంట్ ఘనంగా చేయాలంటే సురేష్ చేయాలి అనేంతగా పేరు తెచ్చుకున్నారు. 24 ఏళ్లుగా సంతోషం ఈవెంట్ చేస్తున్నాం, ఆయనకు ఏం మిగులుతుందో ఏంటో తెలియదు. కష్టపడతాడు. నవ్వుతూ పలకరిస్తాడు. ఆయన సంతోషం సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డ్స్, సంతోషం ఒటిటి అవార్డ్స్ 2025 కర్టెన్ రైజర్ ఈవెంట్ కూడా సక్సెస్ ఫుల్‌గా చేయాలని కోరుకుంటున్నా. అన్నారు. నిర్మాత ఏడిద రాజా మాట్లాడుతూ ఆయన సంతోషం సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డ్స్, సంతోషం ఒటిటి అవార్డ్స్ 2025 ఈవెంట్ ఎంతబాగా చేయబోతున్నాడు అనేది నాకూ చూడాలని ఉంది. సురేష్‌కు ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు. నిర్మాత కేఎస్ రామారావు మాట్లాడుతూ సురేష్ కొండేటి 24 ఏళ్లుగా దిగ్విజయంగా సంతోషం అవార్డ్స్ ఫంక్షన్ చేస్తుండటం మామూలు విషయం కాదు. ఆయనకు సినిమా పరిశ్రమలో ఒక ఇబ్బంది వచ్చినప్పుడు మీడియా మిత్రులు మరింతగా అతనికి అండగా నిలబడాల్సి ంది. నేను ఆ టైమ్ లో సురేష్ కు ఏదో ఒకటి చేయాలని ఎఫ్ఎన్ సీసీ కల్చరల్ కమిటీ అడిషనల్ ఛైర్మన్ గా నియమించాను. కానీ ఏ రోజు సురేష్ బాధపడటం నేను చూడలేదు. నవ్వుతూనే ఉన్నాడు. ఈ 24వ అవార్డ్స్ ఈవెంట్ కూడా సక్సెస్ ఫుల్‌గా చేయాలని కోరుకుంటున్నా. అన్నారు. సీనియర్ నటులు మురళీ మోహన్ మాట్లాడుతూ 24 ఏళ్లుగా అవార్డ్స్ ఈవెంట్ చేస్తున్న ఏకైక మేగజైన్ సంతోషం. తెలంగాణలో పదేళ్ల తర్వాత గద్దర్ అవార్డ్స్ ఇచ్చారు. ఎపిలో త్వరలో ఫిలిం అవార్డ్స్ ఇవ్వబోతున్నారు. ఈసారి ఈవెంట్‌కు స్పాన్సర్స్‌ను ఇస్తున్న మా విజయ్ కుమార్ గారికి మిగతా వారందరికీ థ్యాంక్స్. ఈ సారి ఈవెంట్ ఘనంగా చేయడానికి సపోర్ట్ చేస్తాం. అన్నారు. సంతోషం మేగజైన్ అధినేత సురేష్ కొండేటి మాట్లాడుతూ 35 యేళ్లుగా నేను జర్నలిస్ట్‌గా ఉన్నాను. నాకు చిరంజీవి గారు, నాగార్జున గారు రెండు కళ్లలాంటి వారు. అవార్డ్స్ ఫంక్షన్ అంటే ముళ్ల కిరీటం లాంటిది. నేను ఇబ్బందుల్లో ఉన్న టైమ్‌లో కేఎస్ రామారావు గారు పిలిచి ఎఫ్ఎన్ సిసి అడిషనల్ కల్చరల్ కమిటీ ఛైర్మన్‌గా నన్ను నియమించి ప్రోత్సహించారు. ఆ మధ్య తిరుపతి దర్శనానికి వెళ్లినప్పుడు అనిల్ గారు వారి పాట్నర్‌తో కలిసి నెక్స్ట్ ఈవెంట్ కోసం పది లక్షల రూపాయల అక్కౌంట్‌లో వేశారు. నా స్పాన్సర్స్ అందిరికీ కృతజ్ఞతలు చెబుతున్నా. మీ అందరి సపోర్ట్‌తో ఈసారి ఈవెంట్ కూడా ఘనంగా చేయబోతున్నాం" అన్నారు.



## 'కూలీ' పవర్ ప్యాక్డ్ ట్రైలర్ రిలీజ్



**సూపర్ స్టార్** రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'కూలీ'కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేరతో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్‌ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్లు, సాంగ్స్ సినిమాపై భారీ క్రేజ్‌ను నెలకొల్పాయి. చికిటు, మోనికా సాంగ్, పవర్ హౌస్ పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఎంతగానో ఎదురుచూస్తున్న కూలీ ట్రైలర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఒకడు పుట్టగానే వాడు 'ఎవడి చేతిలో చావాలో తలమీద రాసిపెట్టి ఉంటుంది' అనే నాగార్జున పవర్ ఫుల్ డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ పవర్ ప్యాక్డ్ మూమెంట్స్‌తో గూస్ బంప్స్ తెప్పించింది. 'అడుగు పెడితే విజలు మోగులే' అనే పవర్ ఫుల్ బిజీఎంతో దేవా పాత్రలో రజనీకాంత్ ఎంట్రీ అదిరిపోయింది. రజనీకాంత్ స్వాగ్ ఆడియన్స్ మెస్మరైజ్ చేసింది. డైలాగులు, యాక్షన్ సీక్వెన్స్‌లు అదిరిపోయాయి. నాగార్జున లుక్ ఆడియన్స్‌ని చాలా సర్ ప్రైజ్ చేసింది, నెవర్ బిఫోర్ అవతార్‌లో కనిపించారు నాగార్జున. ఆయన క్యారెక్టర్ సినిమాలో ఎంత పవర్ ఫుల్‌గా వుంటుందో ట్రైలర్ తెలియజేసింది. సూపర్ స్టార్ అమీర్‌ఖాన్, సూపర్ స్టార్ ఉపేంద్ర ఎంట్రీలు అదిరిపోయాయి. సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్ పాత్రలు చాలా ఆసక్తికరంగా వున్నాయి. డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ కూలీ కోసం చేసిన వరల్డ్ బిల్డింగ్ అద్భుతంగా వుంది. ఆయన టేకింగ్ నెక్స్ట్ లెవెల్ ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. అనిరుధ్ బ్యాగ్రౌండ్ నెక్స్ట్ లెవల్‌లో చేశారు. గూస్ బంప్స్ బీజీఎం ఇచ్చారు. గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీ ఎక్స్ ట్రార్డినరీ వుంది. విజువల్స్ చాలా గ్రాండియర్‌గా వున్నాయి. కలానిధి మారన్ సన్ పిక్చర్స్ ప్రొడక్షన్ వ్యాల్యూస్ ఇంటర్నేషనల్ స్టాండర్డ్‌లో ఉన్నాయి. ట్రైలర్‌లో ప్రతి ఫ్రేమ్ నెక్స్ట్ లెవల్‌లో వుంది. ట్రైలర్ చాలా పవర్ ప్యాక్డ్‌గా వుంది. మొత్తానికి ఈ ట్రైలర్ సినిమాపై అంచనాలని డబుల్ చేసింది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూ షన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్ మెంట్స్ గ్రాండ్‌గా విడుదల చేయనుంది. ఈ చిత్రం 2025 ఆగస్టు 14న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది.

## 'కింగ్‌డమ్' సినిమాకి వచ్చినంత పేరు నాకు ఎప్పుడూ రాలేదు : ప్రముఖ నటుడు సత్యదేవ్



**విజయ్ దేవరకొండ** కథానాయకుడిగా నటించిన చిత్రం కింగ్‌డమ్. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. ప్రేక్షకులను మెప్పు పొందుతూ భారీ వసూళ్లను రాబడుతోంది. కింగ్‌డమ్ చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో.. తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన సత్యదేవ్, పలు ఆసక్తికర విషయాలను పంచు కున్నారు.

**కింగ్‌డమ్ లాంటి భారీ సినిమాలో శివ అనే పవర్ ఫుల్ రోల్ చేశారు.. స్పందన ఎలా ఉంది?** ఇప్పటిదాకా ఈ సినిమాకి వచ్చినన్ని ఫోన్ కాల్స్ నాకు ఎప్పుడూ రాలేదు. మొదటి షో నుంచి అందరూ ఫోన్లు చేసి అభినంది స్తూనే ఉన్నారు. గౌతమ్ నాకు కింగ్‌డమ్ కథ చెప్పగానే ఎలాంటి లెక్కలు వేసుకోకుండా వెంటనే ఈ సినిమా చేస్తున్నానని చెప్పాను. అంత నచ్చింది నాకు ఈ కథ. నా నమ్మకం నిజమై, ఇప్పుడు సినిమాకి ఇంతటి ఆదరణ లభిస్తుండటం సంతోషంగా ఉంది. బ్లఫ్ మాస్టర్ సినిమాకి నాకు పేరొచ్చింది కానీ, అది జనాల్లోకి వెళ్ళడానికి సమయం తీసుకుంది. భారీతనం, విజయ్ ఫ్యాన్ ఫాలోయింగ్ వంటి అంశాలు తోడై.. 'కింగ్‌డమ్'సినిమా తక్కువ సమయంలోనే ఎక్కువ మందికి చేరువైంది. **శివ పాత్ర మీ దగ్గరకు ఎలా వచ్చింది?** శివ పాత్ర కోసం మొదట గౌతమ్ నా పేరే రాసుకున్నారట. కానీ, ఏవో కారణాల వల్ల నన్ను సంప్రదించలేదు. మధ్యలో వేరే నటులతో కూడా చేద్దామనుకున్నారు. సరిగ్గా షూటింగ్‌కి వెళ్లడానికి కొద్దిరోజుల ముందు గౌతమ్ నన్ను కలిసి ఈ కథ చెప్పారు. కథ నాకు విపరీతంగా నచ్చి, వెంటనే సినిమా చేస్తున్నాని చెప్పాను. అప్పుడు గౌతమ్ శివ పాత్ర కోసం నేను మొదట ఎవరి పేరు రాసుకున్నానో.. వాళ్లతోనే చేస్తుండటం సంతోషంగా ఉంది. అని చెప్పారు. 'మనం తినే ప్రతి మెతుకు మీద మన పేరు రాసి ఉంటుంది' అంటారు కదా.. అలాగే ఏ పాత్ర ఎవరు చేయాలనేది కూడా రాసి పెట్టి ఉంటుందేమో అనిపించింది. **ఈ సినిమాలో మీ యాక్షన్ సీన్స్‌కి అద్భుతమైన స్పందన రావడం ఎలా అనిపించింది?** ఎప్పుడైనా యాక్షన్ సీన్ ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వాలంటే దాని వెనుక బలమైన ఎమోషన్ ఉండాలని నేను నమ్ముతాము. ఇందులో అలాంటి ఎమోషన్ ఉంది కాబట్టే.. నా యాక్షన్ సీన్స్ కి అంత మంచి స్పందన వస్తోంది. **ఈ చిత్రంలో మీకు ఛాలెంజింగ్ గా అనిపించిన సీన్ ఏంటి?** విజయ్ నా తమ్ముడు అని తెలిసిన తర్వాత జైల్లో మా ఇద్దరి మధ్య సంభాషణ జరుగుతుంది. తమ్ముడంటే మనసులో ఎంతో ప్రేమ ఉన్నా. పైకి మాత్రం అది పూర్తిగా చూపించకూడదు. ఎందుకంటే తమ్ముడు 'నాతో ఉండిపోతాను' అంటాడనే భయం నాలో ఉంటుంది. అసలు గౌతమ్ నా పాత్రను రాసిన తీరే అద్భుతంగా ఉంది. ఓ వైపు తమ్ముడు, మరోవైపు దివి ప్రజలు, ఇంకో వైపు ఒక నిజం తెలుసు కానీ ఎవరికీ చెప్పలేడు. ఇలా ఆ పాత్ర చుట్టూ ఎంతో ఎమోషన్ ఉంది. అందుకే డ్రామా అంతలా పండింది. సినిమాలో ఫిజికల్‌గా ఛాలెంజింగ్ అనిపించిన సీన్ మాత్రం ప్రీ క్లయిమాక్స్ ఎపిసోడ్. ఇప్పుడు ప్రేక్షకుల నుంచి వస్తున్న రెస్పాన్స్ చూశాక.. ఆ కష్టమంతా మరిచిపోయాను. **విజయ్ దేవరకొండ గురించి?** విజయ్‌తో నాకు అంతకముందు పరిచయం లేదు. కలిసిన తర్వాత తెలిసింది విజయ్ చాలా మంచి వ్యక్తి అని. తక్కువ సమయంలోనే మా ఇద్దరి మధ్య మంచి అనుబంధం ఏర్పడింది. విజయ్‌ని నేను నిజంగానే ఒక బ్రదర్ లా ఫీల్ అయ్యాను. విజయ్ అంత మంచి వ్యక్తి కావడం, నాతో అంత మంచిగా ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. అలాగే, విజయ్ గొప్ప నటుడు. సన్నివేశాన్ని కానీ, సంభాషణలను కానీ అతను అర్థం చేసుకొని నటించే తీరు నన్ను ఆశ్చర్యపరిచింది. **నిర్మాత నాగవంశీ గురించి?** నాగవంశీ గట్స్ ఉన్న ప్రొడ్యూసర్. ఒక కథను నమ్మి సినిమా చేద్దాం అనుకున్నారంటే.. ఎక్కడా వెనకడుగు వేయరు, ఏ విషయంలోనూ రాజీపడరు. పరిశ్రమలో వంశీ తనకంటూ ప్రత్యేక పంథాను సృష్టించుకున్నారు కాబట్టే.. సితార ఎంటర్టైన్మెంట్స్ ఇంత పెద్ద నిర్మాణ సంస్థగా ఎదిగింది. **ఈ సినిమాకి మీకు వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ఏంటి?** ఒక్కరిని కాదు. చాలామంది ప్రశంసించారు. ముఖ్యంగా పలువురు సినీ ప్రముఖులు ఫోన్లు చేసి నన్ను అభినందించడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. **తదుపరి ప్రాజెక్టులు?** అరేబియన్ కడలి అనే సిరీస్ చేశాను. అమెజాన్ ప్రైమ్‌లో ఆగస్టు 8 నుంచి స్ట్రీమింగ్ కానుంది. 'ఫుల్ బాటిల్' అనే సినిమా కూడా విడుదలకు సిద్ధమవుతోంది. వెంకటేష్ మహా దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాను. ఆరంభం ఫేమ్ అజయ్ నాగ్ తోనూ ఓ చిత్రం చేస్తున్నాను. వీటితో పాటు మరో రెండు సినిమాలు ఉన్నాయి.

### సిఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు

## 'డేంజర్'అంటూ డ్రగ్స్‌పై హీరో కృష్ణసాయి పోరాటం



**విద్యార్థులు** గంజాయి కోరల్లో చిక్కుతున్నారు. పుస్తకాలు ఉండాల్సి న వారి బ్యాగుల్లో మాదక ద్రవ్యాలు దర్శనమిస్తున్నాయి. డిగ్రీలు పూర్తి చేయక ముందే డ్రగ్స్‌కి బానిసై భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. ఉద్యోగాలు చేయాల్సి న వయ సులో మత్తు అనే ఊబిలో కూరుకు పోతున్నారు. ఇదేంటని అడిగిన తల్లిదండ్రులపై దాడులు చేసే పశు ప్రవర్తనలకు దిగజారి పోతున్నారు.అదే మత్తులో హత్యలు, అత్యాచారాల వంటి ఆరాచకాలు ఎన్నో. అలాంటి డ్రగ్స్‌ను అరికట్టేందుకు తనవంతు బాధ్యతగా హీరో కృష్ణసాయి ప్రచార చిత్రాలను తీస్తున్నారు. డ్రగ్స్‌పై యువతకు అవగాహన కల్పించాలని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందించిన హీరో కృష్ణసాయి పలు ప్రచార చిత్రాలను రూపొందిస్తున్నారు. కృష్ణ సాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్మాణంలో 'ఓ యువతా నీ గమ్యం ఎటు వైపు? 'అనే సందేశంతో రూపొందించిన ప్రచార వీడియోకు మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆవరణలో హీరో కృష్ణసాయి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. హీరో కృష్ణసాయి మాట్లాడుతూ, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి గారి పిలుపు మేరకు, మా బాధ్యతగా డ్రగ్స్‌పై ఓ చైతన్యపూరిత గీతాన్ని రూపొందించాం. ప్రతి సినిమాకి ముందు 'స్మోకింగ్ డేంజర్' అని హెచ్చరికలు చేసే మెసేజ్ వలన యువతలో అవగాహన కలిగడంతో సిగరెట్, తంబాకు, గుట్కా వినియోగం బాగా తగ్గిపోయింది, సినిమా మాధ్యమం వల్ల ప్రజలు ప్రభావితం అవుతారు. అందుకే ఇప్పుడు డ్రగ్స్‌పై అవగాహన పెంచేందుకు మేం రూపొందించిన పాటను 'డేంజర్' అనే సినిమాలోనిది. ఈ సినిమా యువతను మార్పు దిశగా నడిపిస్తుందని నమ్మకం ఉంది," అని అన్నారు. ఇటీవల డ్రగ్స్‌పై పాట రూపొందించిన హీరో కృష్ణసాయి అందులో నటించారు. ఈ ప్రచార చిత్రానికి ప్రముఖుల నుంచి ప్రశంసలు వచ్చాయి. అప్పటి గవర్నర్లు తమిళిసై, దత్తాత్రేయ, కేంద్ర క్యాబినెట్ మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ డీజీపీ జితేందర్, హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ఇతర ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు ఈ డ్రగ్స్ పాటను వీక్షించి హీరో కృష్ణసాయిని అభినందించారు.

## సెప్టెంబర్ 12న రానున్న 'లిటిల్ హార్ట్స్'



"90 మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, ''అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఇటివి విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90 మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు.

ఈ రోజు ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. 'లిటిల్ హార్ట్స్' చిత్రాన్ని సెప్టెంబర్ 12న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా విడుదల చేసిన ప్రోమోలో తండ్రీ కొడుకులుగా మౌళి తనూజ్, రాజీవ్ కనకాల నటించిన సరదా సన్నివేశం ఆకట్టుకుంటోంది. ఫ్యామిలీ ఎమోషన్స్, ఎంటర్ టైన్ మెంట్‌తో రూపొందించిన ఈ సినిమా కంటెంట్ నచ్చి ప్రముఖ నిర్మాతలు బన్నీవాస్, వంశీ నందిపాటి 'లిటిల్ హార్ట్స్' చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. నటీనటులు మౌళి తనూజ్, శివానీ నాగరం, రాజీవ్ కనకాల, ఎస్ ఎస్ కాంచి, అనిత చౌదరి, సత్య కృష్ణన్, తదితరులు. టెక్నికల్ టీమ్: రచన, దర్శకత్వం సాయి మార్తండ్, ప్రొడ్యూసర్: ఆదిత్యహాసన్ పిఆర్ఓ జిఎస్‌కె మీడియా (సురేష్ శ్రీనివాస్), మ్యూజిక్: సింజిత్ యెర్రమల్లి, సినిమాటోగ్రఫీ: సూర్య బాలాజీ, ఎడిటర్ : శ్రీధర్ సొంపల్లి, ఆర్ట్ డైరెక్టర్: దివ్యపవన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: వినోద్ నాగుల, మురళి పున్న.

## 'సు ఫ్రమ్ సో' ఆగస్ట్ 8న విడుదల



**కన్నడలో లేటెస్ట్** సెన్సేషనల్ హిట్ 'సు ఫ్రమ్ సో' ఇప్పుడు తెలుగులో సందడి చేయడానికి సిద్ధంగా ఉంది. ఇది తెలుగు ప్రేక్షకులకు పర్ఫెక్ట్ ఎంటర్‌టైనర్ కావడంతో మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను ఆగస్ట్ 8న గ్రాండ్‌గా రిలీజ్ చేయనుంది. ఈ హిలేరియస్ కామెడీ ఎంటర్‌టైనర్ కు జెపి తుమినాడ్ దర్శకత్వం వహించారు. ప్రధాన పాత్రల్లో షనీల్ గౌతమ్, జెపి తుమినాడ్, సంధ్య అరకెరె, ప్రకాష్ కె తుమినాడు, దీపక్ రాయ్ పనాజే, మైమ్ రాందాస్ అద్భుతమైన నటనతో అలరించారు. శశిధర్ శెట్టి బరోడా, రవి రాయ్ కలసా, రాజ్ బి శెట్టి నిర్మించిన ఈ చిత్రం కన్నడలో క్రిటిక్స్ అప్రిసియేషన్‌తో పాటు బాక్సాఫీస్ వద్ద మంచి ఘన విజయం సాధించింది. ఎస్. చంద్రశేఖరన్ సినిమాటోగ్రఫీ, సుమేధ్ కె సాంగ్స్, సందీప్ తులసీదాస్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కు సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచాయి. ఈ బ్లాక్ బస్టర్ ఎంటర్‌టైనర్‌ని రెండు తెలుగు రాష్ట్రాలలో మైత్రీ మూవీ మేకర్స్ గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. పర్ఫెక్ట్ హ్యూమర్, రిఫ్రెషింగ్ నరేషన్, ఆసక్తికరమైన పాత్రలు కలగలిపిన ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు నవ్వుల పండుగ అందించబోతోంది.

## లక్ కలిసి రాని సిద్ధిక



**2019లో సిద్ధిక** 'ప్రేమ పరిచయం' అనే తెలుగు చిత్రంలో నటించింది. 2012 నుంచి చిత్రసీమలో కెరీర్ పోరాటం సాగిస్తోంది సిద్ధికా శర్మ. ఈ పంజాబీ బ్యూటీ అందచందాలు, ప్రతిభకు యువతరంలో ఫాలోయింగ్ ఏర్పడింది. అయినా లక్ కలిసి రాక, ఆశించిన హిట్లు దక్కక కెరీర్ పరంగా రేసులో వెనకబడింది. 2012లో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఈ బ్యూటీ ఆల్ ది బెస్ట్, గల్లీ కుర్రోళ్లు చిత్రాల్లో నటించింది. ఆ తర్వాత క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ తెరకెక్కించిన పైసాలో నటించింది. ఈ చిత్రంలో నేచురల్ స్టార్ నాని కథానాయ కుడిగా నటించారు. 'పైసా' ఫ్లాప్ షోగా మిగలడం సిద్ధిక టాలీవుడ్ బిగ్ డ్రీమ్స్‌కి గండి కొట్టింది. ప్రతిభావంతుడైన కథానాయకుడు, పెద్ద దర్శకుడు కూడా సిద్ధిక ఫేట్‌ని మార్చ లేకపోయారు. జయా పజయాలతో సంబంధం లేకుండా తెలుగు చిత్రసీమ అవకాశాలు కల్పించింది. మాతృపరిశ్రమ పంజాబీలో ఓయ్ మక్నా అనే చిత్రంలోను సిద్ధిక ఆడిపాడింది. కానీ ఆ తర్వాత అక్కడ నటించలేదు. 2024లో ఆపరేషన్ లైలా అనే చిత్రంతో తమిళంలో కూడా అడుగుపెట్టింది. కానీ అక్కడా పాప్పులుడకలేదు. హిట్టు మాత్రమే కోరుకునే పరిశ్రమలో ఒడిదుడుకుల ప్రయాణానికి సిద్ధిక అలవాటు పడిపోయింది. సిద్ధిక కూడా చాలా పోరాటాల తర్వాత బాలీవుడ్ లోను ప్రయత్నాలు ప్రారంభించింది.




4-8Pg5 GNT 9Pg_4-8Pg5.qxd 8/3/2025 11:37 PM Page 1



# 35 మందుల ధరలు తగ్గింపు

## దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఊరట

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి కేంద్రం భారీ ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా 35 రకాల మందుల ధంలను తగ్గించింది. దేశ ప్రజలకు ప్రజలకు మందులను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీలు విక్రయిస్తున్న 35 ఔషధాల రిటైల్ ధరలను తగ్గించింది. ఈ ఒంటినొప్పులు, గుండె సంబంధిత, మధుమేహం, మానసిక వ్యాధుల చికిత్సకు ఉపయోగించే ఔషధాలపై తగ్గింపు వర్తించనున్నది. దాంతో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఊరట కలుగుతున్నది. రసాయనాలుఎరువుల మంత్రిత్వశాఖ ఈ ఉత్తర్వులను జారీ చేసింది. యేసిలోఫెనాక్, పారాసెటమాల్, ట్రైప్సిన్ కైమోట్రిప్సిన్ ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్, అమోక్సిసిలిన్‌పొటాషియం క్లావ్యులానేట్, అటోర్వాస్టాటిన్, ఎంపాగ్లిఫ్లోజిన్, సిటాగ్లిప్టిన్, మెట్‌ఫార్మిన్ వంటి మందులున్నాయి. డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ విక్రయించే యేసిలోఫెనాక్,పారాసెటమాల్, ట్రైప్సిన్ కైమోట్రిప్సిన్ మాత్రధరను రూ.13గా నిర్ణయించింది. క్యాడిలా ఫార్మాస్యూటికల్స్ విక్రయించే అదే ఫార్ములేషన్ ధరను 15.01గా పేర్కొంది. గుండె సంబంధిత వ్యాధులున్న వారు విస్తృతంగా వాడే మెడిసిన్ అయిన అటోర్వాస్టాటిన్ 40 క్లోపిడొగ్రెల్ 75 మాత్రల ధరలను రూ.25.61గా నిర్ణయించింది. చిన్నపిల్లలకు ఉపయోగించే సెఫ్ క్సిమ్, పారాసెటమాల్ ఓరల్ సస్పెన్షన్స్, విటామిన్ డీ లోపం ఉన్న వారిలో వాడే కోలికాల్సిఫెరాల్ డ్రాప్స్, డైక్లోఫెనాక్ ఇంజెక్షన్ ధర రూ.31.77కి తగ్గించింది. రిటైర్లు, డీలర్లు అందరూ మెడికల్ షాపుల్లో తాజా ధరల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించింది. ఎక్కువకు ధరకు ఆయా మందులను విక్రయిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఔషధ ధరల నియంత్రణ ఆర్డినెన్స్ 2013, ఎసెన్షియల్ కమొడిటీస్ యాక్ట్ 1955 ప్రకారం జరిమానాలు విధించనున్నట్లు తెలిపింది. ఆయా మెడిసిన్ల ధరలు మినహాయించామని అదనంగా జీఎస్టీని చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది. ఔషధ తయారీ కంపెనీలు కొత్త ధరల జాబితాను ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ డేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో అప్‌డేట్ చేసి ఎన్‌పీపీఏ, రాష్ట్రాల డ్రగ్ కంట్రోలర్స్‌కు సమర్పించాలని ఆదేశించింది. తాజా ఆదేశాలతో ఆయా ఔషధాలపై ఇప్పటికే ఉన్న ధరల ఉత్తర్వులు రద్దయినట్లు స్పష్టం చేసింది.



# ఇజ్రాయెల్ దాడిలో 18 మంది గాజా పౌరులు మృతి



**టెల్‌అవీవ్, ఆగస్టు 3:** గాజా, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం ఇంకా కొనసాగుతోంది. యుద్ధంలో ఎంతోమంది అమాయకుల ప్రాణాలు పోతున్నా యుద్ధం మాత్రం ఇరు దేశాలు ఆపడం లేదు. తాజాగా గాజాపై ఇజ్రాయెల్ మరోసారి విరుచుకుపడింది. ఈ దాడిలో 18 మంది సామాన్య ప్రజలు మరణించినట్లు అక్కడి వైద్య అధికారులు తెలిపారు. మృతుల్లో ఎనిమిది మంది సహాయ కేంద్రం వద్ద ఆహారం కోసం పడిగాపులు కాస్తూ ఇజ్రాయెల్ తూటాలకు బలైన వారే కావడం బాధాకరం.

మిగిలిన 10 మంది మధ్య, దక్షిణ గాజా ప్రాంతంలో ఇజ్రా యెల్ నిర్వహించిన వైమానిక దాడుల్లో మర ణించారు. శరణార్థుల కోసం గాజా హ్యూమాని టేరియన్ ఫౌండేషన్ (జిహెచ్‌ఎఫ్) సహాయ కేంద్రం నిర్వహిస్తున్నది. అయితే ఆహారం కోసం సహాయ కేంద్రం వద్దకు ఎక్కువ సంఖ్యలో జనాలు రావడంతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. అదే సమయంలో ఇజ్రాయెల్ సేనలు కాల్పులు జరపడంతో అమాయక ప్రజలు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. అయితే తాము నిర్వహిస్తోన్న సహాయ కేంద్రాల వద్ద అలాంటిదేదీ జరగలేదని జిహెచ్‌ఎఫ్ పేర్కొంది. కాల్పులకు గుర్కై మరణించే అవకాశాలుండీ సహాయ కేంద్రాల వద్ద పెద్దసంఖ్యలో గాజా వాసులు గుమిగూడటం ఆ ప్రాంతంలో నెలకొన్న తీవ్ర క్షామ పరిస్థితులకు నిదర్శనమని అంతర్జాతీయ సంస్థలు అంటున్నాయి. మరోవైపు పౌష్టి కాహార లోపం కారణంగా ఏడుగురు పాలస్తీనీయులు గడచిన 24 గంటల్లో మరణించారని స్థానిక ఆరోగ్య శాఖ తెలిపింది.

జనవరిలో ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చినప్పటికి ఇజ్రాయెల్ విరమణకు విరుద్ధంగా గాజాపై మళ్లీ దాడులకు తెగబడింది. దీంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. గాజాబెల్ట్‌లో ఉన్న హమాస్ అనేది ఇజ్రాయెల్‌కు విరుద్ధంగా పోరాటం చేసే ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థ. గాజాలో హమాస్ అధికారంలోకి రావడం, ఇజ్రాయెల్‌తో హింసాత్మక సంబంధాలను మరింత పెంచింది. హమాస్ తరచూ ఇజ్రాయెల్ మీద రాకెట్ దాడులు చేసింది. దీంతో తనని తాను రక్షించుకోవడానికి ఇజ్రాయెల్ తిరిగి గాజాపై దాడులు చేస్తోంది.

# వరదలతో వారణాసి, ప్రయాగరాజ్‌లు అతలాకుతలం



**వారణాసి,ఆగస్టు 3:** ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల కురిసిన వర్షాలతో వారణాసి, ప్రయాగ్‌రాజ్‌లో అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రస్తుతం పరిస్థితి చాలా దారుణంగాఉంది. వరదల తాకిడికి వారణాసి ప్రయాగ్‌రాజ్ అతలాకుతలం అయింది. పవిత్ర నగరాలైన వారణాసి, ప్రయాగ్‌రాజ్ వరదల తీవ్రతకు చిగురుటాకుల్లా వణుకుతున్నాయి. గంగా, యమునా నదులు ఉప్పొంగి పొర్లుతూ తీరప్రాంతాల్లోని జనజీవితాన్ని ముంచెత్తుతున్నాయి. రహదారులు జలమయమై, ఇళ్లలోకి నీరు ప్రవేశించి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. రక్షణ బృందాలు, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది పునరావాస పనుల్లో నిమగ్నమవుతున్నారు. నదుల ఉద్ధృతి తగ్గకపోతే పరిస్థితి మరింత విషమించవచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు. వారణాసిలో గంగా నది ప్రమాద స్థాయిని దాటి అనేక ప్రాంతాల్లోకి నీరు చొచ్చుకొచ్చింది. ప్రయాగ్‌రాజ్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. నదీ జలాలు పెరిగి, నగరంలోని పలు ప్రాంతాలు నీటిలో మునిగాయి. రోడ్లన్నీ నీటితో నిండిపోవడంతో, ప్రజలు పడవల్లో ప్రయాణిస్తూ పలు ఇళ్లు, ఆఫీసులకు వెళ్తున్నారు. రోడ్డు మీద కారు కాదు, పడవల్లో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రయాగ్‌రాజ్‌లోని కరేలా బాగ్ ప్రాంతంలో ఉదయం 8 గంటల నుంచే నీరు నిలిచిపోయింది. ససూర్ దేరీ నది ఉప్పొంగడంతో ఈ పరిస్థితి వచ్చిందని స్థానికులు తెలిపారు. ఇంకా వర్షం కూడా కురుస్తోందని, చాలా ఇబ్బందిగా ఉందన్నారు. ఉత్తరప్రదేశ్ మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ ఆదివారం హమీర్‌పూర్‌లో వరద ప్రభావిత ప్రాంతాలను హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు. వరదల వల్ల ఇళ్లు కోల్పోయిన వారి కోసం చేసిన ఏర్పాట్లను కూడా సమీక్షించారు. ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని తెలిపారు. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ ఈ సందర్భంగా బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రయాగ్‌రాజ్‌లో స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కోసం 20 వేల కోట్లు ఖర్చు చేసినా, నీటి నిల్వ తప్ప ఏం సాధించారని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. స్మార్ట్ సిటీ అనే ఆలోచనను నీళ్లలో కలిపేసిన బిజెపి వాళ్లు ఎక్కడికి పడవలు తీసుకొని పారిపోయారని తనదైన శైలిలో ప్రశ్నించారు. రాష్ట్రంలో మరో 24 గంటలపాటు ఈదురు గాలులతోకూడిన వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండి హెచ్చరించింది. లక్నో, వారణాసి, గోరఖ్‌పూర్, మో, బలియా, సోన్‌భద్ర, మీర్జాపూర్, జౌన్‌పూర్, ఘాజిపూర్, కుషీనగర్, సీతాపూర్, బరాబంకీ, బహ్రైచ్, గోండా, లఖింపూర్ ఖేరీ, మొరాదాబాద్ వంటి 55 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో బహ్రైచ్, బలరాంపూర్, లఖింపూర్ ఖేరీ, సీతాపూర్, గోండా, శ్రావస్తి లాంటి ఉత్తర జిల్లాల్లో కూడా వరద పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని ముందస్తు హెచ్చరికలు జారీచేసింది.

# అన్ని నేరాలకు షేక్ హసీనాయే మూలం

## బంగ్లాదేశ్ మాజీ పిఎంపై విచారణ మొదలు



**ఢాకా, ఆగస్టు 3:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మానవాళికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినట్లు 'ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్' (ఐసిటి) అభియోగాలు మోపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆదివారం ఆయా కేసుల్లో హసీనాపై విచారణను ప్రారంభించింది. తాత్కాలిక ప్రభుత్వం నియమించిన చీఫ్ ప్రాసిక్యూటర్ తాజుల్ ఇస్లాం.. హసీనాను అన్ని నేరాలకు మూలకేంద్రంగా పేర్కొన్నారు. ఆమెకు గరిష్ఠ శిక్ష విధించాలన్నారు. ఈ కేసుల్లో మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్, మాజీ ఐజిపి చౌదురి అబ్దుల్లా అల్ మామున్‌లు సహ నిందితులుగా ఉన్నారు. విద్యార్థుల ఆధ్వర్యంలో గత యేడాది జూలై-ఆగస్టులో జరిగిన ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రయత్నాలు చేసినట్లు హసీనా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. భారీ సంఖ్యలో ఉద్యమకారులను చంపించడం, హింసించడం వంటి నేరాభియోగాలను ఆమెపై మోపారు. వీటిపై ఐసిటి ఆదివారం విచారణ ప్రారంభించింది. హసీనా, అసదుజ్జమాన్ ఇప్పటికే దేశాన్ని వీడారు. మామున్ ఒక్కరే కస్టడీలో ఉన్నారు. ఈ కేసులో సాక్షిగా మారేందుకు ఆయన అంగీకరించినట్లు తెలుస్తోంది. నిరసనల సమయంలో గాయపడిన వ్యక్తులు, ప్రత్యక్షసాక్షుల నుంచి ఆధారాలు సమర్పిస్తామని ప్రాసిక్యూషన్ తెలిపింది. గత యేడాది రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని పదవి కోల్పోయి, దేశం వీడిన షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు హోంశాఖ మాజీ మంత్రి కూడా బంగ్లాదేశ్‌ను వీడారు. ఈ క్రమంలోనే స్థానికంగా నోబెల్ పురస్కార గ్రహీత యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. ఆయా కేసుల్లో విచారణ కోసం హసీనాను అప్పగించాలని భారత్‌ను అభ్యర్థిస్తోంది. ఇదిలా ఉండగా జూలై 10న హసీనా, కమల్, మామున్‌లపై ఐసిటి అభియోగాలు మోపింది. అంతకుముందు కోర్టు ధిక్కరణ కేసులో ఆమె ఆరు నెలల జైలు శిక్ష విధించింది.



## తొలిరోజు జైలులో దీనంగా ప్రజ్వల్ రేవణ్ణ

**బెంగళూరు,ఆగస్టు 3:** మాజీ ప్రధాని దేవగౌడ మనవడు, మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు ప్రజాప్రతినిధుల కోర్టు శాశ్వత జైలు శిక్ష విధించిన నేపథ్యంలో అతడిని బెంగళూరులోని పరప్పన అగ్రహార సెంట్రల్ జైలుకు శనివారం పోలీసులు తరలించారు. అనంతరం అతడికి ఖైదీ నెంబర్ 15528ను కేటాయించారు. అయితే అతడు గత రాత్రి అంటే శనివారం రాత్రి చాలా విచారంతోపాటు కొంత ఒత్తిడితో కనిపించారని జైలు అధికారులు ఆదివారం తెలిపారు. ఇక శనివారం రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత ప్రజ్వల్ ఆరోగ్యాన్ని వైద్యులు పరీక్షించారని చెప్పారు. అతడి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వెల్లడించారన్నారు. వైద్యుల పరీక్షిస్తున్న సమయంలో సైతం అతడు ధీనంగా ఉన్నడని అలాగే తన బాధను వారికి వ్యక్తం చేశాడని చెప్పారు. మరోవైపు ప్రజా ప్రతినిధుల కోర్టు ఇచ్చిన తీర్పుపై తాను హైకోర్టుకు వెళ్తానని సిబ్బందికి తెలియజేసినట్లు తెలుస్తోంది. ఇంకోవైపు అతడిని భారీ భద్రత ఉన్న సెల్‌లో ఉంచామన్నారు.

# కాలువలోకి దూసుకెళ్లిన కారు: 11 మంది మృతి, మరో నలుగురికి గాయాలు





**గోండా(యూపి),ఆగస్టు 3:** ఉత్తరప్రదేశ్‌లో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భక్తులతో వెళుతున్న ఒక వాహనం అదుపుతప్పి కాలువలో పడటంతో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయ విదారక ఘటన యూపిలోని గోండా జిల్లాలో జరిగింది. ఈ ప్రమాదంలో మరో నలుగురు గాయపడ్డారు. మోతిగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిహగావ్ గ్రామానికి చెందిన 14 మంది ఒక బొలెరో వాహనంలో ఖర్గుపూర్‌లోని పృథ్వీనాథ్ ఆలయానికి పూజల కోసం బయలుదేరారు. మార్గమధ్యంలో వీరి వాహనం సరయూ కాలువలోకి దూసుకెళ్లింది. వాహనం నీటిలో మునిగిపోవడాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కొందరు గ్రామ పెద్దకు విషయం చేరవేశారు. సమాచారం అందుకున్న ఇటియాథోక్ పోలీసులు, స్థానికులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. నీటిలో మునిగిపోయిన వాహనం నుంచి మృతదేహాలను వెలికితీశారు. మృతులలో పురుషులు, మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. ఈ దుర్ఘటనపై జిల్లా ఎస్పీ వినీత్ జైస్వాల్ మాట్లాడుతూ, ఆలయానికి వెళుతుండగా బొలెరో వాహనం కాలువలో పడిపోవడంతో 11 మంది మరణించారు. స్వల్ప గాయాలతో బయటపడిన నలుగురిని రక్షించి జిల్లా ఆసుపత్రికి తరలించామని తెలిపారు. ఈ ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు తలా రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి పీఎంఎన్ ఆర్‌ఎఫ్‌నుంచి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం అందిస్తామని ప్రధానమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# సంక్షిప్తంగా..

## కేరళలో 'రెండు రూపాయల డాక్టర్' ఇక లేరు



**తిరువనంతపురం, ఆగస్టు 3:** పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నిస్వార్థ సేవకుడు. డాక్టర్ ఎకె రైరూగోపాల్ అలియాస్ 'రెండు రూపాయల డాక్టర్' ఆదివారం కన్నుమూసారు. ఉత్తర కేరళలోని కన్నూర్‌లో వేలాది మంది జీవితాల్లో నిస్వార్థ సేవ చేసిన డాక్టర్ గోపాల్ పేదలు, అణగారిన ప్రజలకు దశాబ్దాలుగా రెండు రూపాయలకే వైద్యం అందించారు. డాక్టర్ ఎకె రైరూ గోపాల్ 50 యేళ్లపాటు అతి తక్కువకే రూ. 2కే వైద్యం చేసేవారు. అందుకే ఆయనను అందరూ 'రెండు రూపాయల డాక్టర్.. రెండు రూపాయల డాక్టర్' అని పిలుస్తుంటారు. ఇతర డాక్టర్లు ఒక్క ఒపికి వందల్లో ఛార్జ్ చేస్తుంటే డాక్టర్ గోపాల్ మాత్రం పేషంట్ స్తోమతను బట్టి రూ. 40, రూ. 50 మాత్రమే తీసుకునేవారు. అలా వైద్యం ఖరీదైన తరుణంలో డాక్టర్ గోపాల్ మాత్రం వైద్యంలో దాతృత్వం, నీతికి చిహ్నంగా నిలిచారు. వైద్యుడిగా సేవలందిస్తుండగా.. ఓ రోగి దారుణమైన పరిస్థితిని చూసి చలించిపోయారు. అలా ఆయన ప్రయాణం స్వచ్ఛంద సేవతో ప్రారంభమైంది. నాటి నుంచి రోజూవారి దినసరి కూలీలు, విద్యార్థులకు, పేదలకు అందుబాటులో సరసమైన వైద్యాన్ని అందించేందుక తనను తాను అంకితం చేసుకున్నారు.

# ధర్మస్థలిలో బయటపడుతున్న మరిన్ని మానవ అవశేషాలు

## బెల్తంగడి స్టేషన్‌లో మొత్తం రికార్డులు ధ్వంసం




**ధర్మస్థలి(కర్ణాటక),ఆగస్టు 3:** కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మస్థలంలో జరుగుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తవ్వకాలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. రెండు దశాబ్దాలుగా వందలాది మందిని హత్య చేసి పూడ్చిపెట్టారన్న ఆరోపణల నేపథ్యంలో, అధికారులు తవ్విన కొద్దీ పుర్రెలు, మానవ ఎముకలు బయటపడటం తీవ్ర కలకలం రేపుతోంది. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే 2000-2005మధ్య సంభవించిన అసహజ మరణాల రికార్డులను ఒక పద్ధతిప్రకారం తొలగించినట్లు తేలింది. ఆర్టీఐ దరఖాస్తుతో మొత్తం వెలుగులోకి వచ్చింది. ఇదే అంశాన్ని ఆర్టీఐ కార్యకర్త జయంత్ సిట్‌కు ఫిర్యాదు చేసారు.తమ వద్ద ఉన్న పత్రాలు, రికార్డులు, రిపోర్టులు, వాల్‌పోస్టర్లు, నోటీసులు, ఫోటోగ్రాఫ్‌లు సాధారణపరిపాలన ఆదేశాలమేరకు నాశనంచేసినట్లు బెళ్తంగడిపోలీసులు చెప్పారని జయంత్ ఫిర్యాదులో వివరించాడు. దీనితో మొత్తం సమగ్ర తవ్వకాల్లో ఒకచోట చిరిగిన ఎరుపు రంగు జాకెట్‌తో పాటు లక్ష్మి అనే మహిళకు చెందిన పాన్ కార్డు కూడా దొరకడం దర్యాప్తులో కీలక ఆధారంగా మారింది. ఈ కేసు విచారణ కొనసాగుతుండగానే, నేడు జయన్ టి. అనే మరో సాక్షిముందుకొచ్చాడు. 15 ఏళ్ల క్రితం 15 ఏళ్ల బాలిక మృతదేహాన్ని రహస్యంగా పూడ్చిపెట్టడం తాను చూశానని ఆయన చెప్పడంతో సిట్ అధికారులు ఆ దిశగా కూడా దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు, ఈ కేసులో మీడియా కవరేజీని నిలుపుదల చేస్తూ గతంలో జారీ అయిన గ్యాగ్ ఆర్డర్‌ను కర్ణాటక హైకోర్టు రద్దు చేసింది. 19952014 మధ్య కాలంలో ధర్మస్థల పరిసరాల్లో దాదాపు 250 మిస్సింగ్ కేసులు నమోదైనట్టు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. 2013 నాటి సౌజన్య అనే విద్యార్థిని హత్య కేసు అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తాజా ఆరోపణల నేపథ్యంలో పాత కేసుల దస్త్రాలు మళ్లీ తెరుచుకుంటున్నాయి. ధర్మస్థల దేవాలయం శ్మశాన వాటికగా మారిపోయిందని సిపిఐ నేత నారాయణ తీవ్రంగా ఆరోపించారు. ఆలయ ట్రస్ట్ సభ్యులను వెంటనే అరెస్ట్ చేసి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. సిట్ దర్యాప్తు ముమ్మరంగా సాగుతుండటంతో, ఈ హత్యల వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరనేది త్వరలోనే తెలుతుందని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## ఓటరు సరళిని మార్చేందుకు ఎన్నికల సంఘం కుట్రలు

### కేంద్ర మాజీ మంత్రి చిదంబరం ధ్వజం



**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** రాష్ట్రాల ఎన్నికల నిర్మాణం, ఓటరు సరళిని మార్చేందుకు ఈసీ ప్రయత్నిస్తోందని ఇది అధికార దుర్వినియోగం అవుతుందని కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం ఆరోపించారు. దీన్ని రాజకీయంగా, చట్టబద్ధంగా వ్యతిరేకించాలన్నారు. బీహార్‌లో 65లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కునే కోల్పోయే ప్రమాదం ఉందని తమిళనాడులో 6.5లక్షల మంది ఓటర్లు పెరగడం ఆందోళనకరమైన చర్యఅని, చట్టవిరుద్ధమని సోషల్ మీడి యా పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రజలు శాశ్వ తంగా వలస వచ్చా రని చెప్పడం వలన కార్మికులను అవమానించడమేనని తమిళనాడు ప్రజలు ప్రతినిధులను ఎన్నుకునే హక్కులో ప్రత్యక్ష జోక్యమన్నారు. ఛత్‌పూజ వంటి పండుగల సమయాల్లో వసల కార్మికులు తమ సొంత రాష్ట్రానికి తిరిగి రాగలిగినప్పుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో తిరిగి రాలేరా అన్న ప్రశ్నను ఆయన లేవనెత్తారు.



## రష్యాలో బద్దలైన అగ్నిపర్వతం

### పరుగులు తీసిన ప్రజానీకం

**మాస్కో,ఆగస్టు 3:** రష్యాలో ప్రకృతి ప్రకోపం కొనసాగుతోంది. ఒకవైపు భారీ భూకంపం, మరోవైపు అగ్నిపర్వతాల విస్ఫోటనంతో అటుడుకుతోంది. ఆదివారం కురిల్ దీవుల్లో శక్తివంతమైన భూకంపం సంభవించగా, సమీపంలోని కమ్చట్కా ద్వీపకల్పంలో అగ్నిపర్వతాలు లావాను వెదజల్లుతున్నాయి. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.0గా నమోదైనట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే, జపాన్ వాతావరణ శాఖ ధృవీకరించాయి. భూకంపం ధాటికి భవనాలు తీవ్రంగా కంపించడంతో, ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. దీని తీవ్రత దృష్ట్యా రష్యా అత్యవసర సేవల మంత్రిత్వ శాఖ కొన్ని ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలను జారీ చేసింది. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. దాదాపు 600 సంవత్సరాలుగానిద్రాణంగా ఉన్న క్రాషెన్నినికోవ్ అగ్నిపర్వతం ఒక్కసారిగా విస్ఫోటనం చెందింది. ఈ విస్ఫోటనంతో సుమారు 6,000 మీటర్ల ఎత్తు వరకు బూడిద ఎగసిపడినట్లు రష్యా అధికారులు తెలిపారు. దీనితో పాటు, అత్యంత చురుగ్గా ఉండే క్ల్యూచెస్కీ అగ్నిపర్వతం కూడా బద్దలైనట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# అమెరికా జైలులో తెలుగు యువకుడి ఆత్మహత్య



**ఎడ్మండ్ (యుఎస్ఎ), ఆగస్టు 3:** అత్యాచారం కేసులో అమెరికా జైలులో శిక్ష అనుభవిస్తున్న తెలుగు యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ముగ్గురు బాలికలపై అత్యాచారానికి పాల్పడిన కేసులో జైలులో ఉన్న జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం నెల్లుట్లకు చెందిన కుర్రె ముల సాయికుమార్ (31) జులై 26న కారాగారంలోనే ఆత్మ హత్య చేసుకున్నాడు. నెల్లుట్లకు చెందిన ఉప్పలయ్య, శోభ దంపతుల కుమా రుడు సాయికుమార్ పదేళ్ల క్రితం అమెరికా వెళ్లాడు. అక్కడే ఉద్యోగం చేస్తూ ఒక్లహామా రాష్ట్రంలోని ఎడ్మండ్‌లో భార్యతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో 15 ఏళ్ల బాలుడిగా నటిస్తూ ముగ్గురు బాలికలపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అలాగే తనతో శారీరక సంబం ధానికి అంగీకరించని మరో 19 మంది బాలికల అసభ్య చిత్రాలను సోషల్ మీడియాలో పోస్టు చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ మేరకు బాధితులు అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు 2023 అక్టోబర్‌లో సాయికుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులదర్యాప్తులో సాయికుమార్‌పై ఆరోపణలు నిజమేనని తేలింది. ఈ కేసులో దోషిగా తేలిన అతనికి ఈ ఏడాది మార్చి 27న అమెరికా కోర్టు 35 ఏళ్ల జైలు శిక్ష విధించింది. దీంతో మానసిక వేదనకు గురైన సాయికుమార్ గతనెల 26న జైలులోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దాంతో అతని కుటుంబసభ్యులు అమెరికాకు వెళ్లి, అక్కడే అంత్యక్రియలు పూర్తి చేసినట్లు సమాచారం.


## లేట్‌నైట్ పార్టీలకు వెళ్లొద్దంటూ పోస్టర్ల కలకలం




**అహ్మదాబాద్, ఆగస్టు 3:** లేట్ నైట్ పార్టీలకు హాజరు కావద్దని, అలా వెళ్తే, రేప్ లేదా గ్యాంగ్ రేప్‌కు గురయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తూ కొన్ని పోస్టర్లు అహ్మదాబాద్ నగరంలో దర్శనమిచ్చాయి. మరికొన్ని పోస్టర్లలో నిర్జన ప్రాంతాల్లోకి మీ స్నేహితునితో కలిసి వెళ్లకండి, అలా వెళ్లేవారిపై రేప్ లేదా గ్యాంగ్ రేప్ జరిగితే అన్న హెచ్చరికలు కనిపించాయి. ఈ పోస్టర్ల ను అహ్మదాబాద్ నగర ట్రాఫిక్ పోలీసులు స్పాన్సర్ చేసినట్లు వార్తలు రావడంతో బీజేపీ పాలిత గుజరాత్‌లోని ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. దీంతో వీటిని తొలగించారు. దీనిపై ట్రాఫిక్ విభాగం డీసీపీ (వెస్ట్) నీతా దేశాయ్ మాట్లాడుతూ, తాము రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లను మాత్రమే స్పాన్సర్ చేశామని, మహిళల భద్రతపై కాదని చెప్పారు. ట్రాఫిక్ పోలీసుల అనుమతి లేకుండా సతర్క గ్రూప్ అనే ఎన్‌జీవో ఈ వివాదాస్పద పోస్టర్లను తయారు చేసిందన్నారు.దీనిపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందిస్తూ గడచిన మూడేండ్లలో రాష్ట్రంలో 6,500 రేప్‌లు, 36 గ్యాంగ్ రేప్‌లు జరిగాయని ధ్వజమెత్తింది.

# ఆలయదర్శనానికి వెళుతూ నలుగురు వృద్ధులు దుర్మరణం





**న్యూయార్క్,ఆగస్టు 3:**అమెరికాలో నాలుగు రోజుల కిందట అదృశ్యమైన భారత సంతతికి చెందిన కుటుంబం కథ విషాదంతమయ్యింది. గతనెల 29న ఓ ఆధ్యాత్మిక కేంద్రానికి వెళ్తూ వీరు కనిపించకుండాపోయారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురైలోయలోకి దూసుకెళ్లినట్టు గుర్తించారు. న్యూయార్క్‌లో నివాసం ఉండే భారత సంతతికి చెందిన ఆశా దివాన్ (85),కిషోర్ దివాన్ (89), శైలేష్ దివాన్ (86), గీతాదివాన్(84)లు వెస్టు వెర్జీనియాలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం ప్రభుపాద ప్యాలెస్ ఆఫ్‌గోల్డ్‌కు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమా దంలో మృత్యువాతపడ్డారు. శనివారం రాత్రి నలుగురు వృద్ధుల మృతదేహాలను గుర్తించినట్టు మార్షల్ కౌంటీ షెరీఫ్ మైక్ డౌగర్టీ ఆదివారం వెల్లడించారు.

## భారీ వర్షాలతో ముందుగానే ముగిసిన అమర్‌నాథ్ యాత్ర!



**రుద్రప్రయాగ్, ఆగస్టు 3:** ప్రతియేటా అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగే అమర్‌నాథ్ యాత్ర ఈ ఏడాది అనుకున్న దానికంటే ముందుగానే ముగిసింది. ప్రతికూల వాతావరణం, భారీ వర్షాల కారణంగా యాత్రా మార్గాలు తీవ్రంగా దెబ్బతినడంతో, యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని యాత్రను నిలిపివేస్తున్నట్లు జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 9న రక్షాబంధన్ రోజున ముగియాల్సిన యాత్రను, ఆగస్టు 3 నుంచే నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేసింది.

4-8Pg6exHMNWJQE 10 PG_4-8Pg6exHMNWJQE.qxd 8/3/2025 11:46 PM Page 1





కేశినేని శివనాథ్ దంపతులకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఇఓ శీనానాయక్

# నేడు దుర్గమ్మవారి హుండీ లెక్కింపులు



**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 3, ప్రభాతవార్త :** దుర్గమ్మ వారి కి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలు సోమవారం లెక్కిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

**దుర్గమ్మ సేవలో ఎంపి కేశినేని:** దుర్గమ్మవారిని ఆదివారం విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. వారికి ఇఓ వికె శీనా నాయక్ దుర్గమ్మ వారి ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మ భక్తుల రద్దీ :** దుర్గమ్మ వారిని ఆదివారం పెద్దఎత్తున దర్శించుకున్నారు. వారికి సజావుగా దర్శనమయ్యేలా ఇఓ వికె శీనా నాయక్ చర్యలు తీసుకున్నారు. శ్రావణమాసం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన సేవలు ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు కొనసాగిస్తామని ఇఓ తెలిపారు.



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

# రాజ్యాంగంతోనే దేశం ఐక్యంగా ఉంది

## కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

**కుప్పం, ఆగస్టు 3 ప్రభాతవార్త:**డా॥బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే నేడు భారతదేశం ఐక్యంగా ఉందని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన కుప్పంలో మీడియాతో మాట్లాడారు. గతంలో ఎన్నడూలేని రీతిలో దళితులు కష్టాలు, కన్నీటితో ఉన్నారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి)లో అంటరానితనం కన్పిస్తోం దని దీన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్యమతం పేరిట బైబిల్ చదివే ఓ నిరుపేద ఫార్మసిస్ట్‌ను ఉద్యోగం నుంచి తొలగించడం చాలా దారుణమన్నారు. సమీపంలోనే ఉన్న వేలూరు లోని క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ (సిఎంసి)లో వేలమంది హిందువులు, ముస్లింలు పనిచేస్తున్నారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణను అందరూ వ్యతిరేకిస్తున్నారన్నారు. బిజెపిపాలనలో అరాచకం స్పష్టంగా ఉందన్నారు. అ ంబేద్కర్ రాజ్యాంగంతోనే నేడు దేశంలో అన్ని కులాలు, మతాలు, భాషలను కలుపుతోందన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుప్పం నుంచి మొదలైన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర విజయవంతం కావాలని అందుకు సంపూర్ణమద్దతు ప్రకటిస్తున్నట్లు చెప్పారు.



కుప్పంలో మొదలైన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

# ఎస్సీల ఆత్మగౌరవం కాపాడేందుకే రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

## రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అశోక్‌బాబు

## కుప్పంలో మొదలు ఇచ్ఛాపురం దాకా ప్రజల్లో చైతన్యం కలిగిస్తాం

**కుప్పం, ఆగస్టు 3 ప్రభాతవార్త:**ఎస్సీల ఆత్మగౌరవం కాపాడడంతో పాటు వర్గీకరణను వ్యతిరేకిస్తూ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టినట్లు రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అశోక్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలోని అంబేద ్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ పరిరక్షణ యాత్రను కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ ఎస్సీల జనాభా పెరిగిందని అందుకు అనుగుణంగా దళితులకు ఇరవై శాతం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. కుప్పం నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం దాకా ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దళితులపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారన్నారు. రాజకీయాలకు అతీ తంగా ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. వర్గీకరణ అంశాన్ని సిఎం చంద్రబాబునాయుడు వెనక్కు తీసుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో మాలలు తమ సత్తా చాటుతామన్నారు. అంతకు ముందు డా॥ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పలువురు వక్తలు ప్రస ంగించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచి దళిత నేతలు హాజరై పాదయాత్రకు సంఘీభావం పలికారు. కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు యమలా సుదర్శన్, చెన్నకేశవులు, వెంకయ్య, మహానంది, ఆకుల గజేంద్ర,దాము, కిషోర్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో గుర్రపు పందేల బెట్టింగ్

## రూ.8.34 కోట్లు కాజేసిన ముఠా సభ్యులు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** ఆన్‌లైన్‌లో గుర్రపు పందేల బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. తోకల నగేష్, వెంకయ్య చౌదరి, చల్లా రమేష్‌బాబు, సునీల్‌లు ఒక ముఠాగా ఏర్పడి ఆన్‌లైన్ బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. షైన్‌వెల్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో 105 మందితో వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసిన నిందితులు ఇప్పటివరకు పలువురి నుంచి దాదాపు రూ. 8.34 కోట్లు కాజేసినట్లు పోలీసులు గుర్తించారు. విశ్వసనీయ సమాచారం మేరకు జవహర్‌నగర్ పోలీసులు దమ్మాయిగూడలో సోదాలు నిర్వహించి నిందితులను ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 2 లక్షల నగదు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ముఠా సభ్యుల వెనక ఉన్న చైన్ లింక్‌ను త్వరలోనే చేధిస్తామని పోలీసులు తెలిపారు.

# 7 నెలల్లో 227 మంది సైబర్ నేరగాళ్ల అరెస్టు

## టిజిసిఎస్‌బి మరో ఘనత..

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) మరో ఘనతను అందుకుంది. ఈ యేడాది జనవరి నెల నుంచి జూలై నెలాఖరు వరకు 228 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసింది. ఇందులో 27 మంది మహిళలు కూడా ఉన్నారు. దీనికి సంబంధిం చిన వివరాలను టిజిసిఎస్‌బి డైరెక్టర్ శిఖా గోయల్ ఆదివారం మీడియాకు వెల్లడించారు.

# అభద్రతా భావనతో ఉలిక్కిపడుతున్న జగన్: మంత్రి పార్థసారధి



**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం చూసి జగన్ లో ఫ్రస్టేషన్ పెరిగిపోయి వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నాడని సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. ఈ రోజు ఉదయం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడారు.రాష్ట్రంలో వైసీపీ చేస్తున్న రాజకీయాలు, ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్న తీరు, వారి విధ్వంసకర విధానాలు చూస్తుంటే రాజకీయ నేతగా చాలా బాధేస్తున్నదని మంత్రి చెప్పారు. రాజకీయ నేపథ్య కుటుంబం నుంచి వచ్చిన తనకు మూడు దశాబ్దాల అనుభవం ఉందని గుర్తుచేస్తూ.. నాలుగైదు దశాబ్దాల నుంచి రాజకీయాలను చాలా దగ్గరి నుంచి చూస్తున్నానని తెలిపారు. అయితే, వైసీపీ నేతలు వ్యవహార తీరును తాను ఏనాడూ చూడలేదని చెప్పారు. ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఎంత ఘాటుగా విమర్శించినా కూడా ఎక్కడా ఎవరూ వ్యక్తిగత దూషణలకు పాల్పడలేదని మంత్రి పార్థసారథి చెప్పారు. నేతలను కించపరిచేలా మాట్లాడటం, అప్రజాస్వామికంగా మాట్లాడటం ఎక్కడ కూడా తాను చూడలేదన్నారు. అధికార పక్షాన్ని కించపరచడం కోసం అరాచక శక్తులని ప్రోత్సహించడం ఎప్పుడూ చూడలేదన్నారు. హుందాగా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజా సమస్యలే ప్రాధాన్యంగా పోరాటాలు చేసేవారని చెప్పారు. ఈరోజు వైసీపీ, ఆ పార్టీ అధినేత జగన్ తీరు చూస్తుంటే చాలా బాధేస్తుందని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. గెలుపు ఓటములు సర్వసాధారణం కానీ గెలిచినా ఓడినా నైతిక రాజకీయాలు చేయాల్సిన బాధ్యత ప్రతీ రాజకీయ నేతపై ఉందన్నారు. బహుశా వైనాట్ 175 నుంచి 11 స్థానాలకు పడిపోవడం మూలంగా జగన్ ఈ విధంగా అనైతికంగా, అప్రజాస్వామికంగా విధ్వంసకర పరిస్థితులను ప్రోత్సహించే విధంగా ప్రవర్తిస్తున్నారు అనిపిస్తోందని మంత్రి తెలిపారు.

# లిక్కర్ కుంభకోణం కేసు పూర్తిగా కల్పితం

## మాజీ మంత్రి అంబటి రాంబాబు



**విజయవాడ,ఆగస్టు 3,ప్రభాతవార్తప్రతినిధి:**లిక్కర్ కుంభకోణం కేసు పూర్తిగా కల్పితమని, కేవలం వైసీపీ ఇమేజ్ ను దెబ్బతీసి, ఆ పార్టీ నాయకులను వేధించేందుకే ఈ కేసును బనాయించారని మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అనుచరుడికి సంబంధించిందంటూ ప్రచారంలో ఉన్న వీడియో, అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నంలో భాగమేనని విమర్శించారు. ఆ వీడియోలో కనిపిస్తున్న రూ.2000 నోట్ల కట్టలే ప్రభుత్వ కుట్రకు నిదర్శనమని అంబటి పేర్కొన్నారు. "ఎన్నికలు జరిగింది 2024 మే నెలలో. రూ.2000 నోట్లను రిజర్వ్ బ్యాంక్ మే 2023 నాటికే చెలామణి నుంచి ఉపసంహరించుకుంది. ఇప్పుడు బయటపెట్టిన వీడియోలో స్పష్టంగా రూ.2000 నోట్ల కట్టలు కనిపిస్తున్నాయి. దీన్నిబట్టి ఎన్నికల్లో లిక్కర్ వ్యాపారంతో వచ్చిన డబ్బును చెవిరెడ్డి పంపిణీ చేశారన్న ఆరోపణ అబద్ధమని వారే ఒప్పుకున్నట్టు కాదా?" అని అంబటి ప్రశ్నించారు. ఈ వీడియోను లిక్కర్ కేసుకు ముడిపెట్టడం ద్వారా, చంద్రబాబు వేసిన సిట్ కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ కేసులో సిట్ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, అందుకే కేవలం గాలి మాటలు చెబుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కేసులో భాగంగా సీజ్ చేసిన రూ.11 కోట్ల నగదు విషయంలో ఏసీబీ కోర్టు ఇచ్చిన ఆదేశాలతో ప్రభుత్వ కుట్ర బయటపడిందని తెలిపారు. ఆ నోట్ల సీరియల్ నంబర్లను నమోదు చేసి, ఫోటోలు తీయమని కోర్టు ఆదేశించినప్పటికీ, సిట్ అధికారులు ఆ ఆదేశాలను పక్కనపెట్టి, ఆధారాలను నాశనం చేసేందుకు ఆ నగదును హడావుడిగా బ్యాంకులో జమ చేశారని ఆరోపించారు. దీనిపై నిందితుల తరఫు న్యాయవాదులు కోర్టును ఆశ్రయించగా, స్వాధీనం చేసుకున్న నోట్లను విడిగా ఉంచాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని గుర్తుచేశారు.

కోర్టు ఆదేశాల ప్రకారం ఆ నోట్లను పరిశీలిస్తే, అవి ఎప్పుడు, ఎక్కడి నుంచి విడుదల య్యాయో తేలిపోతుందని అంబటి వివరించారు. ఒక తప్పును కప్పిపుచ్చుకోవడానికి చంద్రబాబు ప్రభుత్వం మరొక తప్పు చేస్తోందని, అక్రమ అరెస్టులు, తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని దుయ్య బట్టారు. రాష్ట్ర ప్రజలు ఈ పరిణామాలన్నింటినీ నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. 2019-24 మధ్య వైసీపీ హయాంలో లిక్కర్ కుంభకోణం జరిగిందని, సుమారు రూ.3,500 కోట్ల మేర అక్రమాలు జరిగాయని సిట్ ఆరోపిస్తోంది. దీనిపై విచారణ కొనసాగుతోంది.

# అవయవదానంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

## ఘనంగా జాతీయ అవయవదాన దినోత్సవం: జిల్లా కలెక్టర్ ఆనంద్



అవయవదాన అవగాహన సదస్సును జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** ప్రజల ప్రాణాలను కాపాడే మహత్తరమైన శక్తి అవయవదానానికే ఉందని, అవయవదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం జాతీయ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని కస్తూర్బ కళాక్షేత్రంలో కార్పొరేట్ వైద్యశాలలు, ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ ఆనంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని కలెక్టర్, కమిషనర్, వైద్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ అవయవదానంపై అవగాహన చాలా తక్కువగా ఉందని, ఎందరో జీవితాల్లో వెలుగులు నింపే ఈ గొప్ప కార్యక్రమంపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, వైద్యులు కూడా తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. నెల్లూరు ప్రధాన ప్రభుత్వ వైద్యశాలలో ప్రతిరోజు కూడా సుమారు 1000 మంది రోగులు వస్తుంటారని, వీరందరికీ అవయవదానంపై అవగాహన కల్పించేందుకు హాస్పిటల్ వైద్యులు, మెడికల్ కళాశాల వైద్యులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఒకరి అవయవ దానం పది మంది జీవితాల్లో వెలుగులు నింపుతుందని, అపోహాలు వీడి అవయవ దానం గొప్పతనం తెలుసుకొని ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తొలుత విశాఖపట్నం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ వైద్యులు రాంబాబు అవయవ దాన ప్రాధాన్యతను, అవయవ దానం చేసే ప్రక్రియను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విద్యార్థి దశ నుంచే అవయవ దానంపై కల్పించాలని, భారతదేశంలో ప్రతి సంవత్సరం ఐదు లక్షల మంది అవయవాల కొరతతో చనిపోతున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ప్రతి ఒక్కరు కూడా జీవన్ థాన్ ఆన్లైన్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ మహత్తర కార్యక్రమంలో పదిమంది ప్రాణాలు నిలబెట్టేందుకు ముందుకు రావాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఒక అవయవ దానం అంటే ఒక వ్యక్తి, వారి సమ్మతితో, వారి అవయవాలను చట్టబద్ధంగా తొలగించి మరొక వ్యక్తికి మార్పిడి చేయడానికి అనుమతించే ప్రక్రియ, ఇక్కడ దాత జీవించి ఉండవచ్చు లేదా చనిపోయి ఉండవచ్చు దగ్గర బంధువు కావచ్చని వివరించారు. అవయవ దానం అనేది స్వచ్ఛందంగా ప్రభుత్వ నిబంధనల మేరకు జరిగే ప్రక్రియ అని, దళారులు మాటలు విని మోసపోవద్దని డాక్టర్ రాంబాబు పేర్కొన్నారు. అనంతరం జ్యోతి అనే మహిళ బ్రెయిన్ డెడ్‌తో మరణించగా ఆమె అవయవాలను దానం చేసి పలువురు జీవితాల్లో వెలుగులు నింపిన ఆమె భర్త వెంకటరమణను కలెక్టర్, వైద్యులు ఘనంగా సత్కరించారు. ఇదే స్ఫూర్తి పదిమందిలో కలగాలని వారు సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, డిఎం అండ్ హెచ్వో సుజాత, వైద్యులు మాధవి, రాజేశ్వరి, శ్రీరామ్ సతీష్, దొర సానమ్మ, సతీష్, రంజిత్, నర్సింగ్ విద్యార్థులు, ఆసుపత్రుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవయవదానంలో ఆలిండియా టాపర్‌గా తెలంగాణ

## గతేడాది 188 మంది డోనర్ల ద్వారా 725 మందికి అవయవ మార్పిడి

## జీవన్‌దాన్‌కు అవార్డు అందజేసిన కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా

## మంత్రి దామోదర రాజనర్సింహ హర్షం



**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** అవయవ దానంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది. 2024లో ప్రతి పది లక్షల జనాభాకు దేశంలో సగటున 0.8 ఆర్గాన్ డొనే షన్స్ జరిగితే.. తెలంగాణలో ప్రతి పది లక్షల జనాభాకు 4.88 డొనేషన్స్ జరిగాయని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. అవయవ దానంలో ప్రథమ స్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రానికి నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యు ట్రాన్స్ ప్లాంటేషన్ ఆర్గనైజేషన్ (ఎన్‌వోటి టివో) అవార్డు ప్రకటించింది.

శనివారం ఢిల్లీలో జరిగిన జాతీయ అవయవదాన దినోత్సవాల్లో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా జీవన్‌దాన్ ప్రతినిధులకు ఈ అవా ర్డును అందజేశారు. అవయవదానంలో తెలంగాణ టాపర్‌గా నిలవడం పట్ల రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హర్షం వ్యక్తం చేశారు. అవయవాలు పాడైపోయిన వ్యక్తుల ప్రాణాలు కాపాడే లక్ష్యంతో ఉమ్మడి రాష్ట్రంలో 2012లో జీవన్‌దాన్ ప్రారంభించామని మంత్రి గుర్తు చేశారు. పేద, ధనిక తేడా లేకుండా అవసరమైన వారందరికీ అవయవాలు అందేలా ఇటీవలే తోట యాక్ట్‌ను అడాప్ట్ చేసుకున్నామని మంత్రి తెలిపారు.

బ్రెయిన్ డెడ్ కేసులలో అవయవాలు వృథా పోకుండా, దానం చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా అవయవమార్పిడి చికిత్సను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. 2024లో 188 మంది బ్రెయిన్ డెత్ డోనర్ల నుంచి.. 725 అవయవాలను ఇతరులకు అమర్చి, వారి ప్రాణాలు కాపాడ గలిగామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.

# దేవుడి దగ్గరికి వెళ్తున్నానంటూ.. ఐదో అంతస్తు నుంచి దూకి గృహిణి ఆత్మహత్య

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** మూఢనమ్మకంతో ఓ గృహిణి అయిదో అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన నారాయణగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. హిమాయత్‌నగర్ ఉర్దూహాల్ ఎదురుగా ఉన్న అపార్టుమెంట్ అయిదో అంతస్తులో నివసించే వ్యాపారి అరుణ్‌కుమార్ జైన్‌కి 2002లో పూజాజైన్ (43)తో వివా హమైంది. వీరికి ఒక అమ్మాయి. అబ్బాయి ఉన్నారు. గత అయిదేళ్లుగా పూజా మానసిక సమస్యతో చికిత్స పొందు తోంది. ఇటీవల ఆమె ఆధ్యాత్మికత వైపు అడుగులు వేశారు. శనివారం ఉదయం భర్త కార్యాలయానికి వెళ్లిపోయారు. కొడుకు, కూతురు, పని మనిషి ఇంట్లో ఉన్నారు. మధ్యాహ్నం వరకు ఒంటరిగానే కూర్చున్న పూజాజైన్ ఒక్కసారిగా అయిదో అంతస్తుపై నుంచి దూకేశారు. తీవ్ర గాయాలతో ఉన్న పూజాను హైదర్‌గూడలోని ఒక ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆమె చనిపోయిందని వైద్యులు తెలిపారు.

ఆత్మహత్యకు ముందు పూజ కూర్చున్న గదిలో ఉత్తరం కనిపించింది. అందులో 'అనునిత్యం దైవధ్యానంలో ఉంటూ.. ఆత్మార్పణ చేసుకుంటే దేవుడికి దగ్గరవు తాం.. స్వర్గం ప్రాప్తిస్తుంది' అనే అర్థం వచ్చేలా జైన గురువుల సూక్తి రాసుకుందని ఎస్సై నాగరాజు తెలిపారు.

# గోదావరిలో వరద మిగులు జలాలు లేవు

## మా నీటి హక్కుల కోసం మాట్లాడటం.. ప్రాంతీయతత్వం రెచ్చగొట్టడం కాదు

## తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ బనకచర్ల కోసం వరద నీరు తీసుకుపోతే ప్రాంతీయతత్వం రెచ్చగొడుతున్నారని అనడం తగదని, గోదావరిలో వరద మిగులు జలాలు లేనవి మా నీటిహక్కుల కోసం మాట్లా డటం ప్రాంతీయతత్వం రెచ్చగొట్టడ కాదని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో లోకేష్ వ్యాఖ్య లపై అభ్యంతరం తెలుపుతూ నికర జలాలు, మిగులు జలాలు, వరద జలాలు గురించి ముందు తెలుసుకోండని ఆంధ్ర ప్రదేశ్ మంత్రికి హితవు చెప్పారు. తెలంగాణకు ఆనాడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో నీటి లభ్యత దృష్ట్యా 968 టిఎంసి లు తెలంగాణకు, 531 టీఎంసీలు ఆంధ్రప్రదేశ్ కి ఇచ్చిన తరువాత ఆ నికర జలాల మీద మిగులు జలాలు తీసుకున్న తర్వాత వరద జలాల గురించి ఆలోచించాలని ఆయన కోరారు.

వరద జలాల లభ్యత పైన ప్రాజెక్టులు నీటి వినియోగం పూర్తి అయిన తరువాత వరద జలాలు లెక్కలోకి వస్తా యి. ఆది తెలవ కుండా ప్రజలను మభ్యపెట్టి ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేసే విధంగా ప్రయత్నం జరుగుతున్నదని ఆయన ఆరోపిం చారు.

తెలంగాణ ప్రజలకు సంబంధించిన హక్కు లు ఆనాడు ట్రిబ్యునల్‌లు కేంద్ర ప్రభు త్వాలు నిర్ణయించిన విధంగా మా నీటిని ఒక చుక్క కూడా వదులుకోమని ఆయన స్పష్టం చేశారు. నీటికి సంబంధించిన అంశాల పై ఇరు రాష్ట్రాలు ఘర్షణ వాతావరణం తెచ్చుకునే పరిస్థితి మంచిది కాదు అని ఆయన సూచించారు. మా కోటా మా వాట మా నీటి వినియోగం పూర్తికాకముందే మీరు వరద జలాల పేరు మీద ప్రాంతీయ అసమానతలు రెచ్చగొడుతున్నారని అనడం ఆయన స్థాయికి మంచిది కాదని హితవు చెప్పారు మా రాష్ట్ర ప్రయోజనాలు మా రైతుల హక్కుల కోసం బాజప్త మాట్లాడతామని తెలిపారు. మా రాష్ట్ర హక్కులు మేము కాపాడుకుంటామని మీ రాష్ట్ర ప్రయో జనాలు కాపాడుకోండి కానీ ప్రజలను మోసం చేసే విధంగా తప్పుడు సమాచారం ఇవ్వద్దు అని పొన్నం లోకేష్‌కు తెలిపారు.

# అర్చకులు, పురోహితులు అనుమతి లేకుండా ఇతర కార్యక్రమాల్లో పాల్గొనకూడదు

## ఆదేశాలు జారీ చేసిన తెలంగాణ దేవాదాయ శాఖ

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** ప్రభుత్వ అనుమతి లేకుండా దేశ, విదేశాలు, అంతర్ రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలో దేవాదాయ శాఖ పురోహితులు, అర్చకులు,వేద పండితులు పాల్గొన కూడదని ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇక నుంచి ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే ప్రత్యేక పూజలు, హోమాలు,శుభ కార్యాలలో దేవాదాయ శాఖకు చెందిన పురోహితులు, అర్చకులు, వేద పండితులు దూరంగా ఉండాలని సూచనలు చేసింది. స్వామి వారి పేరు ప్రతిష్టలు విశ్వవ్యాపం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం, అధికారిక కార్యక్రమాల్లో మాత్రమే అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాలొనాలని రాష్ట్రదేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 'సృష్టి' కేసులో మరొకరి అరెస్ట్

## 12కు పెరిగిన నిందితుల సంఖ్య

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** అక్రమ సరోగసీ, నవజాత శిశువుల విక్రయాలపై నమోదైన యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో పోలీసులు మరో వ్యక్తిని అరెస్ట్ చేశారు. డాక్టర్ నమ్రతకు ఏజెంట్‌గా వ్యవహరించిన కృష్ణ అనే వ్యక్తిని ఆదివారం గోపాలపురం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ అరెస్ట్‌తో ఇప్పటి వరకు అరెస్టైన నిందితుల సంఖ్య 12కు చేరింది. శనివారం ఏజెంట్లు హర్షరాయ్, సంజయ్, రిసెప్షనిస్ట్ నందినిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. కాగా, నవజాత శిశువుల విక్రయాల్లో ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతకు ఏజెంట్లుగా హర్షరాయ్, సంజయ్, కృష్ణ తదితరులు వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే పిల్లలను కొనుగోలు చేసేందుకు సహాయపడిన ఏజెంట్ల కోసం పోలీసులు గాలిస్తున్నట్లు తెలుస్తోంది. అనైతిక సరోగసీ, మరోవైపు సరోగసీ పేరుతో శిశువుల అక్రమ రవాణాకు పాల్పడిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. అరెస్ట్ అయిన వారి నుంచి పోలీసులు కీలక విషయాలను రాబట్టే పనిలో ఉన్నట్లు సమాచారం.

# 'గృహజ్యోతి'కి సాంకేతిక ఇబ్బందులు


## వెబ్‌సైట్‌లో ఓపెన్‌కాని గ్యాస్ ఆప్షన్!

### కొత్త రేషన్‌కార్డుదారుల ఉత్సాహంపై నీళ్లు

### రాష్ట్రంలో ఏకకాలంలో 5.61 లక్షల కొత్తరేషన్‌కార్డులు మంజూరు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తెల్లరేషన్‌కార్డులు కొత్తగా పొందినవారు గృహజ్యోతి, రాయితీగ్యాస్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఉత్సాహం చూపుతున్నా వెబ్‌సైట్‌లో గ్యాస్ ఆప్షన్ ఓపెన్ కాకపోవడంతో దిగాలు పడుతు న్నారు. గృహజ్యోతితో జీరో బిల్లు పొందాలనుకొనే వారికి కూడా సాంకేతిక పరమైన ఇబ్బందులు తలెత్తున్నాయి. తెల్ల రేషన్‌కార్డులు కొత్తగా పొందిన వారికి ఉచిత విద్యుత్తు, రాయితీపై గ్యాస్ సిలిండర్ తదితర సంక్షేమ పథకాలు వర్తించనున్నాయి.కొత్త రేషన్‌కార్డుల జారీతో జిల్లాలో గృహజ్యోతి లబ్దిదారుల సంఖ్య పెరగనుంది.ఈ పథకం నిరుపేదలు, బలహీనవర్గాల ప్రజలకు వరంగా మారింది. ప్రభుత్వం నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించుకున్న వారికి జీరో బిల్లు ఇస్తున్నారు. పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం తాజాగా అవకాశం కల్పించింది. పదేళ్లుగా రేషన్‌కార్డులు మంజూరు కాకపోవడంతో అర్హతలు ఉన్నప్పటికి ప్రభుత్వంలో వివిధ పథకాలకు చాలా మంది అర్హులు దూరమయ్యారు. ప్రస్తుత రేషన్‌కార్డులు మంజూరు చేయడంతో లబ్దిదారుల్లో ఆశలు చిగురించాయి. వీరితోపాటు గతంలో రేషన్‌కార్డులు కలిగి ఉండి పథకాలు పొందనివారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చు దరఖాస్తుల స్వీకరణకు మున్సిపల్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.

తెలంగాణ వ్యాప్తంగా నూతనంగా 5.61లక్ష రేషన్ కార్డులను అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా పలు పథకాలను అమలుచేస్తోంది. వీటిలో ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కే వంటగ్యాస్, గృహజ్యోతిలో 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు వంటి వాటికి రేషన్‌కార్డులు తప్పనిసరి చేసింది. దీంతో కార్డులేని కుటుంబాలు పథకాలు పొందలేకపోయారు. ప్రభుత్వ నిర్ణయంతో ఈ సమస్య తీరనుంది.గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన మండల పరిషత్తు కార్యాలయాల్లో,పట్టణాల్లో లబ్దిదారులు మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. రాయితీ గ్యాస్ కోసం లబ్దిదారులు తమ ఆధార్‌కార్డు, తెల్లరేషన్ కార్డు జిరాక్స్ కాపీలతోపాటు గ్యాస్ కనెక్షన్ ధ్రువీకరణ పత్రాలు కౌంటర్లలో సమర్పించాలి. ప్రస్తుతం వెబ్‌సైట్‌లో రాయితీ గ్యాస్ ఆప్షన్ ఓపెన్ కావడం లేదని గృహజ్యోతి పథకం ఆప్షన్ మాత్రమే సెలెక్ట్ అవుతుందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం కొత్తగా తెల్లరేషన్ కార్డులు అందజేస్తుండగా ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వం నమోదుకు ఆదేశాలు జారీ చేస్తే జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో గృహజ్యోతి లబ్దిదారులు పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే లబ్దిదారులకు అవకాశం కల్పిస్తామని విద్యుత్తు అధికారులు తెలిపారు.



ఆదివారం బిఆర్‌కె భవన్‌లో ఏర్పాటైన పోలీసు కంప్లయింట్ అథారిటీని ప్రారంభిస్తున్న విశ్రాంత జడ్జి జస్టిస్ శివశంకర్‌రావు

# రాష్ట్ర పోలీసు కంప్లయింట్ అథారిటీ ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోలీసు అధికారులపై వచ్చే ఫిర్యాదులపై చర్యలు తీసుకునేందుకు ఎట్టకేలకు పోలీసు కంప్లయింట్ అథారిటీ ఏర్పాటయింది. బిఆర్‌కె భవన్‌లో ఇంతకు ముందు కాళేశ్వరం కమిటీ కార్యాలయం వున్న ఛాంబర్‌లో ఏర్పాటయిన పోలీసు కంప్లయింట్ అథారిటీని ఛైర్మన్‌గా నియమితులైన విశ్రాంత జడ్జి జస్టిస్ శివశంకర్‌రావు ఆదివారం ప్రారంభించారు. డిఎస్‌పి అంతకు పైస్థాయి అధికారులపై వచ్చే ఫిర్యాదులను ఈ విభాగం స్వతంత్రంగా విచారిస్తుందని ఈ సందర్భంగా జస్టిస్ శివశంకర్‌రావు తెలిపారు. పోలీసు కంప్లయింట్ అథారిటి ప్ర జలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. పోలీసు అధికారులపై వచ్చే ఫిర్యాదులను తమ సంస్థ నిస్పక్షపాతంగా విచారించి తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసు కంప్లయింట్ అథారిటి ఎంతో కీలకమైనదని ఆయన వెల్లడించారు. ఇటువంటి విభాగాల వల్ల ప్రజలకు ప్రభుత్వంపై, ప్రజా స్వామ్యంపై మరింత నమ్మకం కలుగుతుందని ఆయన తెలిపారు. పోలీసు అధికారులు తప్పిదాలకు, అక్రమాలకు పాల్పడితే ప్రజలు ధైర్యంగా ముం దుకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదిదారుల వివరాలను గోప్యంగా వుంచుతామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పోలీసు కంప్ల యింట్ అథారిటిలో సభ్యులుగా వున్న విశ్రాంత ఐజి ప్రమోద్ కుమార్, విశ్రాంత జిల్లాజడ్జి వర్నే వెంకటేశ్వర్లు, వై.అరవింద్‌రెడ్డి, రాంనరసింహా రెడ్డి, రాజేందర్, శాంతిభద్రతల ఎఐజి రమణకుమార్ కూడా పాల్గొన్నారు.

## పదోన్నతుల్లో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లకు

# న్యాయం చేయాలి

### 'సెటా' అసోసియేషన్ విజప్తి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:**రాష్ట్రంలోని ఉపాధ్యాయులకి పదోన్నతులు కల్పిస్తున్న నేపథ్యంలో స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్‌జిటిలకి న్యాయం చేయాలని స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ (సెటా) రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాజేంద్రప్రసాద్ ప్రధాన కార్యదర్శి అట్ల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ పదోన్నతుల్లో ఎస్‌జిటి స్పెషల్ ఎడ్యుకేషన్ వారికి అవకాశం కల్పించాలన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులుగా స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు. స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ గత సంవత్సర కాలంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నప్పటికీ జాబ్ చార్ట్ ప్రభుత్వము విడుదల చేయటంలో జాప్యం జరుగుచున్నదని రాజేంద్రప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ పదోన్నతులలో దాదాపుగా 50 శాతం పైగా పాఠశాలలో ఖాళీగా ఉన్న దృష్ట్యా ప్రస్తుతం పని చేస్తున్న ఎస్‌జిటి స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులకు కనీస సర్వీసును మినహాయింపు చేస్తూ పదోన్నతుల సీనియార్టీ లిస్టులలో చేర్చుటకు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని పిఆర్‌టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డికి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతుల్లో స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్‌జిటిలకి న్యాయం చేసేలా చూడాలని కోరారు.

# కాంప్లెక్స్‌కు యూరియా లింక్

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని ఈ రెంటికీ కంపెనీలు లింక్ పెడుతున్నారు. అంతే కాకుండా ఎరువుల విక్రయాల్లో కొత్త కొత్త నిబంధనలు తీసుకొస్తూ రైతులపై భారం మోపుతుండటంతో ఇక వాటిని అడ్డం పెట్టుకుని కొందరు వ్యాపారులు రైతులపై అదనపు భారాలు మోపుతున్నాయనే అరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. రవాణా చార్జీలు ప్రయివేటు డీలర్లపై రవాణా చార్జీలు పడుతుం డటంతో ఆ భారాన్ని వారు రైతులపై వేస్తున్నారు. మరోవైపు లింకు ఎరువుల పరిమాణం పెంపుతోనూ సతమతం అవుతున్నారు. దీనిలో భాగంగా ద్రవ రూపంలో ఉండే నానో యూరియా, డీఏపీల వాడకాన్ని పెంచేందుకు చర్యలు చేపడుతున్నాయి.

రూ.6 లక్షల విలువైన కాంప్లెక్స్ ఎరువులు విక్రయిస్తేనే రూ.లక్ష యూరియా సరఫరా చేస్తామని షరతు పెడుతున్నట్లు తెలుస్తోంది. మరోపక్క రవాణా చార్జీల భారాన్ని వేస్తున్నాయి. ఫలితంగా డీలర్లు బస్తా ఎరువుపై రూ.30కు పైగా అదనపు చార్జీని రైతుల నుంచి వసూలు చేస్తుండటం వివాదాస్పదమవుతోంది.

# జడ్చర్లలో నకిలీ ఆటోమొబైల్ పరికరాల గుర్తింపు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** నకిలీ ఆటోమొబైల్ పరికరాలను విక్రయి స్తూ వాహనదారులను మోసగిస్తున్న అక్రమార్కుడిని ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జడ్చర్లలోని బాబా రాందేవ్ ఆటోమొబైల్ దుకా ణంలో పలు బ్రాండ్ల వస్తువులను లేబుల్ స్టిక్కర్లతో కొంతకాలంగా అమ్మకాలు చేపడుతున్నాడు. హీరో, షైన్, యూనికాన్, బజాజ్, తదితర వాహనాల స్పేర్‌పార్ట్‌లు విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఇన్‌స్పెక్టర్, సిబ్బంది తనిఖీలకు వెళ్లి గోదాంను పరిశీలించగా పెద్ద ఎత్తున నకిలీ విడిభాగాలు బయటపడ్డాయి. సుమారు 3.50లక్షల విలువ ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు సైతం తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రానికి చెందిన జై ఇండస్ట్రీస్ సాయి జెన్యూన్ పార్ట్స్ బిల్లులను దిగుమతి చేసుకొని కలాపాలు సాగిస్తున్నారని గుర్తించారు.



# విద్యార్థుల సమస్యలు పరిష్కరించే దాకా పోరాడుతాం

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 3, ప్రభాతవార్త:** హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాడతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. ఆదివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, బీసీ యువజన సంఘం అధ్యక్షుడు జి.అంజిల ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్టళ్లు, గురు కులాలకు స్వంత భవనాలు నిర్మించాలని, అద్దె బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో విద్యార్థులతో కలసి భారీ ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ మన రాష్ట్రంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గత 27 యేళ్లుగా నిర్వహిస్తున్న బీసీ హాస్ట ళ్లల్లో ఒక్క దానికి కూడా స్వంత భవనం లేక పోవటం అన్యాయమన్నారు. మంత్రుల కోసం ఇళ్లు కట్టిస్తారు, మంత్రులు కారుల్లో తిరిగేందుకు ఫ్లైఓవర్స్ నిర్మిస్తారు, కానీ బడుగు, బలహీనవర్గాల విద్యార్థులు చదువుకునే హాస్టల్ భవనాలు నిర్మాణం చేయటానికి మాత్రం నిధులు లేవా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను వేలం వేసి, అమ్మా లని ప్రభుత్వం చూస్తోందని, ఈ ఆలోచనను తక్షణమే విరమించుకొని, ఆ భూములలో హాస్టళ్లు, గురుకులాలకు స్వంత భవనాలు కట్టాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థుల వ్యక్తిగత ఖర్చుల నిమిత్తం బాలికలకు 1,000 రూపాయలు, బాలురకు 800 రూపా యలు పాకెట్ మనీ మంజూరు చేయాలని, ప్రతి హాస్టల్‌లో విద్యార్థుల అవస రాలను బట్టి కంప్యూటర్‌లు ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై నమ్మకం ఉందని, త్వరలోనే హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ధర్నా కార్యక్రమంలో నాయకులు శివ, పగిళ్ల సతీష్, అనంతయ్య, రాజేందర్, జి.మల్లేష్‌యాదవ్, పృధ్విగౌడ్, రవికుమార్ యాదవ్, మణికంఠ, నిఖిల్, ఆశిష్‌గౌడ్, వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలి వచ్చిన హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం

# బిజెపి ఎంపిలు రాజీనామా చేయాలి

### రేపు ఇందిరాపార్కు వద్ద మహాధర్నా

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపిలు పార్లమెంటులో ఒత్తిడి చేయాలని.. లేకపోతే తమ పదవు లకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5న ఇందిరాపార్కు దగ్గర మహాధర్నాను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో కులగణన జరిపి దాని ఆధారంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జరపడానికి అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిస్తే, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిసిల రిజర్వేషన్లలను అడ్డుకుంటుందని జాన్ వెస్లీ విమర్శించారు. రాష్ట్ర సర్కార్ ఆర్డినెన్స్ తీసుకొచ్చి గవర్నర్‌కు పంపిస్తే .. గవర్నర్ కూడా జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. దాంతో స్థానిక సంస్థల ఎన్నికలు కాలయాపన జరుపుతూ, కేంద్రం నుండి గ్రామ పంచాయితీలకు రావాల్సిన నిధులు కూడా రాకుండా బిజెపి ఆటంకం కలిగిస్తుందన్నారు. అసెం బ్లీ సమావేశాల్లో అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని... బిజెపి మాత్రం బిసి రిజర్వేషన్లలో ముస్లిం లను తొలగించాలనే కుటిల డిమాండ్‌ను తీసు కొస్తుందన్నారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజ స్థాన్ బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వే షన్లు అమలు చేస్తూ, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం అమలు చేయకూడదని చెప్పి అడ్డుపడు తుందని జాన్‌వెస్లీ విమ ర్శించారు. ఈ అంశంపై సామాజిక న్యాయం కోరే శక్తులన్నీ ఆలోచిం చాలన్నారు.

ముస్లింలలో దూదేకుల, అత్తర్‌సాహెబ్‌లు, రాళ్లు కొట్టుకుని బతికేవాళ్లు, పకీర్లు లాంటి చిన్నచిన్న వృత్తులవారు, కూలి చేసుకుంటున్న వారికి బిసి రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయన్నారు. డబ్బున్న ధనిక వర్గాలకు కాదని.. హిందూ బిసిలకు రిజర్వేషన్లు అమలు చేసి, ఇస్లాం స్వీకరించిన బిసిలకు రిజర్వేషన్లు ఉండకూడదన్నది ఎట్లాంటి న్యాయమని ప్రశ్నించారు. ఇదెట్లా సామాజిక న్యాయం అవుతుందన్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైందన్నారు. ప్రభుత్వరంగాన్ని ప్రయివేటుపరం చేస్తూ రిజర్వేషన్లను, రాజ్యాంగాన్ని నిరుపయోగంగా చేస్తుందన్నారు. బిసిలకు అనుకూలంగా ఉంటామని, రిజర్వేషన్లను బిజెపి ఎంపిలైన బండి సంజయ్, కిషన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బిజెపి ఎంపిలున్నారని .. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు జరపడానికి కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అది చేయకుండా రిజర్వేషన్లకు అడ్డుపడే చర్యలకు కేంద్రంలోని బిజెపి అడ్డు పడుతోందన్నారు. రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపిలు పార్లమెంటులో రిజర్వేషన్లకు అనుకూలంగా వ్యవహరించకపోతే వారి రాజీనామాకు ఒత్తిడి చేస్తూ ఆందోళనా కార్యక్రమాలకు చేయాల్సి వస్తుందని జాన్ వెస్లీ హెచ్చరించారు. సిపిఎం ఆధ్వర్యంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఆందోళనా కార్యక్రమాలను నిర్వ హిస్తుందని.. పార్లమెంటులో బిల్లును ఆమోదించి చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5న ఇందిరాపార్కు దగ్గర మహాధర్నాను నిర్వహి స్తున్నట్టు తెలిపారు.

# రాష్ట్ర శిశు హక్కుల కమిషన్‌తో దివ్యాంగుల అభివృద్ధి బృందం భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** బౌద్ధిక, అభివృద్ధిపరమైన దివ్యాంగుల రంగంలో దేశస్థాయి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి ఒక నిపుణులు బృందం రాష్ట్ర శిశు హక్కుల సంరక్షణ కమిషన్‌ను ఆదివారం మర్యాద పూర్వకంగా కలి సింది. ఈ బృదం పునరావాసం, విద్య, దివ్యాం గుల శక్తికి అంకితమైన ఈ నిపుణుల బృందం, కమిషన్ ఛైర్‌పర్సన్ సీత దయాకర్ రెడ్డి, కమిషన్ సభ్యులు వందనగౌడ్, అపర్ణ, చందన, సరితతో కలిసి ముచ్చటించింది ఈ సమావేశంలో వికలాంగ పిల్లల హక్కుల పరిరక్షణ, ప్రోత్సా హంపై కమిషన్ చేస్తున్న కృషిలో భాగస్వామ్యం కావాలన్న ఆసక్తిని బృందం వ్యక్తం చేసింది.పిల్లల పునరావాసం, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న కార్యక్రమాలలో తమ సహకారాన్ని అందిం చేందుకు వారు సిద్ధమన్నారు. ఛైర్‌పర్సన్, సభ్యులు, బాల హక్కుల పరిరక్షణ, పునరావాసం, సమగ్ర అభివృద్ధి కోసం ఈ నిపుణులు జాతీయ స్థాయిలో అందిస్తున్న విలువైన సేవలను ప్రశంసించి అభినందించారు.ప్రతిపిల్లవాడు సమా నంగా అభివృద్ధి చెందడానికి న్యాయమైన అవకా శాలను పొందేందుకు రాష్ట్రంలో ఇలాంటి జాతీయ స్థాయి సంస్థలతో సహకారాన్ని కొనసాగిం చాలన్న దృఢ సంకల్పాన్ని కమిషన్ వ్యక్తం చేసింది. ఈ సమావేశంలో బృందం సభ్యులు శిల్పమణగోమ, కనివన్నన్, దత్తాత్రేయ, మమత అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడి కోసం భర్తను హత్య చేసిన భార్య

### యేడాది తరువాత ఫోన్ సిగ్నల్‌తో వీడిన మిస్టరీ

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** కొంతకాలంగా భర్తలను భార్యలు హత్య చేస్తున్న ఉదంతాలు పెరుగుతుండడం తెలిసిందే. ఈ తరహా హత్య ల్లో స్వల్ప వ్యవధిలోనే నిందితులను పోలీసులు అరెస్టు చేస్తున్నారు. అయితే దేశ రాజధాని ఢిల్లీలో ప్రియుడి కోసం ఓ మహిళ తాళి కట్టిన భర్తను హత్య చేయగా ఏడాది తరువాత ఫోన్ సిగ్నల్ కారణంగా ఈ హత్యోదంతం వెలుగుచూసింది. దీంతో పోలీసులు నిందితులను కటకటాల్లోకి నెట్టారు. వివరాలు ఇలావున్నాయి. ఢిల్లీలోని అలీపూర్‌కు చెందిన ప్రీతం ప్రకాష్ (42) ఒక రౌడీషీటర్. అతడిపై మాదకద్రవ్యాలు, ఆయుధాల చట్టం సహా ఇ తర కేసులు పదికిపైగా వున్నాయి. ఇతనికి భార్య సోనియా (38)తో పాటు ఇద్దరు పిల్లలు వున్నారు. అయితే కొన్నేళ్లుగా సోనియా హరియాణాలోని సోనిపట్‌కు చెందిన రోహిత్ (40) అనే మరో నేరగాడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. భర్త తరచూ జైలుకు వెళుతుండడం, పోలీసు కేసుల్లో అరెస్టవుతుండడంతో సోనియా భర్తను శాశ్వతంగా దూరం చేయాలనుకుంది. ఇందులో భాగంగా 2024 జూలై ఐదవ తేదీన భర్త ప్రీతంతో సోనియా గొడవ పడింది. అదే రోజు రాత్రి నిద్ర పోయిన ప్రీతంను సోనియా బంధువు అయిన విజయ్ సహకారంతో తలపై ఇనుపరాడ్‌తో కొట్టి చంపేసింది. దీని తరువాత భర్త శవాన్ని ప్రియుడు రోహిత్‌తో కలిసి సమీపంలోని అగ్వాన్‌పూర్ డ్రైనేజిలో పడవేశారు. ఈ తతంగాన్ని నిందితులు వీడియో తీశా రు. ఇక భర్తను హత్య చేసిన తరువాత సోనియా గత ఏడాది జూలై 20వ తేదీన అలీపూర్ పోలీసు స్టేషన్‌లో తన భర్త కనిపించడం లేదని అమా యకంగా నటించి ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టారు. అయితే నెలలు గడిచినా ప్రీతంకు సంబంధి ంచిన ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో పోలీసులకు అనుమానం వచ్చింది.

ఈ కేసును మూసివేయాలని అనుకుంటున్న దశలో ఏడాది త రువాత అంటే జూలై మూడవ వారంలో ప్రీతం మొబైల్ నంబర్ సోనిపట్‌లో యాక్టివ్ అయినట్లు పోలీసులు గుర్తించారు. ప్రీతం ఫోన్ సోనియా ప్రి యుడు రోహిత్ వద్ద వుండడంతో అతన్ని అనుమానించి విచారించగా మొత్తం బండారం రట్టయ్యింది. తాను సోనియా ప్రియుడినని, ఆమె భర్తను హత్య చేశామని, శవాన్ని డ్రైనేజిలో పడవేసినట్లు రోహిత్ పోలీసులకు తెలిపాడు. ప్రీతం హత్యకు సోనియా నాలుగున్నర లక్షల రూపాయలను ఇచ్చి ందని, ఈ డబ్బులు ఇంట్లో ప్రీతంకు సంబంధించిన ఆటోను అమ్మితే వచ్చిందని రోహిత్ పోలీసులకు తెలిపాడు. ప్రీతం హత్య తరువాత అతని ఫోన్‌ను సోనియా తనకు ఇచ్చి కొంతకాలం స్విచ్ ఆఫ్ చేయమని చెప్పిందని, ఏడాది తరువాత తాను దీనిని ఆన్ చేశానని రోహిత్ తెలిపాడు.

కాగా ప్రీతం శవాన్ని అంతకు ముందు ఢిల్లీ పోలీసులు గుర్తు తెలియని శవాంగా గుర్తించి పోస్టుమార్టం చేయించి అనాథ శవంగా అంత్యక్రియలు నిర్వహి ంచారు. అయితే ఫోరెన్సిక్ లాబ్‌లో వున్న కొన్ని అవయవాల నమూనాలకు డిఎన్ఎ పరీక్ష చేయించగా ఈ మృతదేహం ప్రీతందేనని తేలింది. కాగా ప్రీతం హత్య కేసులో ప్రధాన నిందితుడు విజయ్ పరారీలో వుండగా ఇతర నిందితులు సోనియా, రోహిత్‌లను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. రో హిత్‌పై హత్య, ఆయుధాల చట్టం సహా నాలుగు కేసులున్నాయని పోలీసులు గుర్తించారు.

# కొలిక్కిరాని సాదాబైనామా దరఖాస్తులు

### రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల్లో 40 శాతం సాదాబైనామావే

### క్రమబద్ధీకరిస్తే 20 లక్షల ఎకరాలకుపైగా పట్టాలు

### ఉత్తుర్వుల కోసం ఎదురుచూస్తున్న రెవెన్యూ శాఖ అధికారులు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తెల్ల కాగితాలపై చేసుకున్న భూకొనుగోలు ఒప్పందాల (సాదాబైనామాల)ను క్రమబద్ధీకరిం చాలంటూ సామాన్యుల నుంచి పెద్దఎత్తున డిమాండ్ ఉంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల్లో 40 శాతం వీటిపైనే ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 8.90 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్త రెవెన్యూ చట్టం భూభారతిలో క్రమబద్ధీకరణకు పలు సెక్షన్లను చేర్చడంతో బాధితులు ఆశతో ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో 2016లో తొలిసారి సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేపట్టారు. 2014 జూను ముందు జరిగిన ఒప్పందాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నాడు ఉత్తర్వులు జారీ చేసింది.11.19 లక్షల మంది రైతులు దరఖాస్తు చేయగా 6.18 లక్షల మందిని అర్హులుగా గుర్తించి పట్టాలు పంపిణీ చేశారు.2020లో మరోసారి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఆ ఏడాది అక్టోబరు 12 నుంచి 30 వరకు ఇచ్చిన గడువులో 2.24 లక్షల దరఖాస్తులు వచ్చాయి. గడువును నవంబరు 10 వరకు పొడిగించగా 6.66 లక్షలు వచ్చాయి. మొత్తం 8.90 లక్షల మంది దరఖాస్తుదారులు దాదాపు 20 లక్షల ఎకరాల క్రమబద్ధీకరణకు క్రమబద్ధీకరణకు ఎదురు చూస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో అందిన సాదాబైనామా దరఖాస్తులన్నీ రెవెన్యూశాఖకు చెందిన ఆన్‌లైన్‌లో ఉన్నాయా లేదా అనే సందేహాలు తలెత్తుతు న్నాయి. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా గతంలో ఒక దఫా దరఖాస్తుల పరిశీలన చేపట్టారు.అదే సమయంలో దరఖాస్తులేవీ పెండింగ్‌లో ఉండొ ద్దంటూ ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశా లతో కొన్ని జిల్లాల కలెక్టర్లు ఎడాపెడా ఆన్‌లైన్‌లో తిరస్కరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 22,509 దరఖాస్తులు రాగా, 12,947 తిర్కరించారు. మహబూ బాద్‌లో 37,129 దరఖాస్తులు రాగా 20792 తిరస్కరించారు.అదే విధంగా నిజామా బాద్‌లో 10,122కి 9504 తిరస్కరించగా వనపర్తిలో 3654కి 3408, నల్గొండలో 14,409కి 14,166, సంగారెడ్డిలో 3669 దరఖాస్తులు రాగా 2726 దరఖాస్తులను తిరస్క రించారు.

రాజన్న సిరిసిల్లలో వచ్చిన 5842 సాదా బైనామా దరఖాస్తులన్నింటిని తిరస్క రించడం గమనార్హం.ప్రస్తుతం ఈ రైతుల్లో అనేక మంది రైతులు తాజాగా నిర్వహించిన రెవెన్యూ సదుస్సుల్లో దరఖాస్తు చేసి ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు.భూ దస్త్రాల యాజమాన్య హక్కుల చట్టం ఆర్వోఆర్ 1971 సాదాబైనామాల క్రమబద్ధీకరణకు వీలు కల్పిస్తోంది.ఆ చట్టాన్ని 2020 అక్టోబరు 29న ప్రభుత్వం రద్దు చేసింది. కొత్తగా ఖితెలంగాణ పాసుపుస్తకాలు, యాజమాన్య హక్కుల చట్టంఖి ఆర్వోఆర్ 2020ను అమల్లోకి తెచ్చింది. సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేయడం లేదంటూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయిం చారు. ఆర్వోఆర్ 2020లో సాదాబైనామాల క్రమబద్ధీకరణకు వీలుకల్పించే సెక్షన్లు ఏవీ లేవని న్యాయస్థానం పేర్కొంది. ఆర్వోఆర్ 1971 చట్టం అమల్లో ఉన్న సమయంలో ప్రభుత్వానికి వచ్చిన దరఖాస్తులకు మాత్రం అవకాశం కల్పించింది. దాని ప్రకారం 2020 అక్టోబర్బు 29కి ముందు అందిన 2.24 లక్షల దరఖాస్తుల క్రమబద్ధీకరణకు వీలు ఏర్పడింది.కానీ అన్ని అర్జీలను దృష్టిలో పెట్టుకుని చట్ట సవరణ చేయడానికి వీలుగా ఆర్డినెన్స్ తీసుకురావాలని నాటి ప్రభుత్వం భావించినా ముందడుగు పడలేదు. ఈ కేసు కోర్టులో కొనసాగుతూనే ఉంది. కోర్టు నుంచి వచ్చే ఆదేశాలకు అనుగుణంగా క్రమబద్ధీకరణ విషయంలో ముందుకు వెళ్లాలని రెవెన్యూ శాఖ నిర్ణయించింది.

# రూ.5 వేల కోట్ల రుణం

### రిజర్వ్ బ్యాంక్‌కు సర్కార్ ఇండెంట్!

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో గ్యారంటీ పథకాలు, ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు, పెండింగ్ బిల్లుల తదితర అవసరాల కోసం రాష్ట్ర సర్కార్ రుణాన్ని సమీకరించాలని నిర్ణయించింది. ఇందుకు గాను రిజర్వ్ బ్యాంకు నుంచి రూ.5 వేల కోట్లు తీసుకునేందుకు కసరత్తులు చేస్తోంది. దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్‌కు ఇండెంట్ పెట్టింది. ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టడం ద్వారా ఈ మొత్తాన్ని సేకరించనుంది. 19 ఏళ్ల కాలపరిమితితో రూ.1,000 కోట్లు, 22 ఏళ్ల కాలపరిమితితో రూ.1,000 కోట్లు, 23 ఏళ్ల కాలపరిమితితో రూ.2 వేల కోట్లు, 24 ఏళ్ల కాలపరిమితితో మరో రూ. 1,000 కోట్లు రుణం తీసుకోనున్నట్లు ఆర్థిక శాఖ అధికవర్గాల ద్వారా తెలియవచ్చింది. కాగా తెలంగాణ సర్కార్ గత నెలాఖరులో రూ.3,500 కోట్ల రుణం తీసుకుంది. దీంతో ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ నెలాఖరు వరకూ తొలి త్రైమాసికంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.17,400 కోట్ల రుణ సమీకరణ చేసింది. రెండో త్రైమాసికం జూలై నుండి సెప్టెంబరు వరకూ రూ.12,000 కోట్లు రుణం తీసుకుంటామని రిజర్వ్ బ్యాంక్‌కు ప్రతిపాదనలు పంపించింది. అయితే, ఒక్క జూలైలోనే రూ.8.500 కోట్లు సేకరించింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్బీఐ నుంచి ఇప్పటి వరకూ రూ.25,900 కోట్లు రుణాన్ని సేకరించింది.

# 1,817 ఎకరాల భూములను స్వాధీనం చేసుకున్న దేవాదాయ శాఖ

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎండోమెంట్ భూముల రక్షణ కోసం ప్రభుత్వం నిర్మాణాత్మచర్యలు తీసుకుందని రాష్ట్ర దేవాదాయశాఖ పేర్కొన్నది.ఇప్పటి వరకు 1,817.01 ఎకరాల భూమని స్వాధీనం చేసుకున్నటు ఈ శాఖ ప్రకటించింది.ఎండోమెంట్ భూముల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంది. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకొని అక్కడి సలంలో బోరులు ఏర్పాటు చేసినటు తెలిపింది.సంబంధిత ఆలయానికి చెందినది అంటూ సమగ్ర వివరాలు వెలడించామని తెలిపింది. వివాదాల నేపథ్యంలో రెవెన్యూ శాఖ పరిధిలో, కోరు పరిధిలో కొనసాగుతున్న కేసులతో పోరాడి 560.23 ఎకరాల భూమిని స్వాదీనం చేసుకున్నామని,వీటికి సంబంధించిన తీర్పులు తమకు అనుకూలంగా వచ్చాయని, రక్షణ చర్యలో భాగంగా రెవెన్యూ,సర్వే అధికారుల సమన్వయంతో సర్వే నిర్వహించి కంచె వేసి సరిహద్దులు గుర్తించామని అధికారులు తెలిపారు.సాగు చేయలేని ఖాళీ భూములను రక్షించేందుకు ఆలయానికి ఆదాయ వనరులను ఉత్పత్తి చేయడానికి సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు ఐదు జిల్లాలో 231.05ఎకరాల భూమిని గుర్తించామన్నారు.

మహిళా స్వయం సహాయక బృందాలకు,టిజి రెడ్కోద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం గుర్తించిన 231.05 ఎకరాలు లీజుకు ఇచ్చేందుకు ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు.ఎండోమెంట్ భూముల జియోట్యాగింగ్ అనుసంధానం చేసినట్లు పేర్కొన్నారు.జిఐఎస్ ఉపయోగించి ఎండోమెంట్ ఆస్తుల జాబితా, వాటికి సంబంధించిన మ్యాప్ లను రూపొందించామన్నారు. ఎండోమెంట్ భూముల డిజిటలైజేషన్ చేసినట్లు పేర్కొన్నారు. రక్షణ కోసం రాష్ట్రంలోని ఎండోమెంట్ భూములు, ఇతర ఆస్తుల వివరాలను డిజిటల్ డేటా బేస్‌లోపొందు పరిచినట్లు వివరించారు. చాలా ప్రాంతాలకు సంబంధించిన మ్యాప్ లు లేకపోవడంతో టిజిఆర్ఏసి దగ్గర అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డుల ద్వారా సమాచారం సేకరించి జియో ట్యాగింగ్ అనుసంధానం చేశామన్నారు. దేవాదాయ శాఖకు చెందిన 91,827.35 ఎకరాల భూమికి, ఇప్పటి వరకు 34,092.00 ఎకరాలకు జియోట్యాగ్ చేసినట్లు తెలిపారు.

# సంక్షేమ గురుకులాల్లో క్యాటరింగ్‌కు టెండర్ల ఆహ్వానం

### ఆహార నాణ్యతపై ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:**రాష్ట్రంలోని సాంఘిక, గిరిజన, వెనుకబడిన, మైనార్టీ గురుకుల విద్యాలయాల్లో కేటరింగ్‌కు సంబంధించి సర్కార్ టెండర్లును అహ్వానించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1,023 గురుకుల పాఠశాలలు, కళాశాలలకు అవసరమైన నిత్యావసరాల సరఫరా, క్యాటరింగ్ కాంట్రాక్టులకు సంబంధించి టెండర్లు కోరింది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌లో ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునే వీలును కల్పించింది. తదుపరి అధికారులు ఈ నెల 23న టెండర్ల కేటాయింపు చేసి 28న వర్క్ ఆర్డర్లు ఇస్తారు. వర్క్ ఆర్డర్ పొందిన కాంట్రాక్టర్లు సెప్టెంబరు 1 నుంచి సేవలను అందించాల్సి ఉంటుంది. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి జిల్లా, మండల స్థాయిల్లో మూడు విభాగాలుగా టెండర్లు నిర్వహించేలా విభజించారు. ఈ టెండర్లలో పాల్గొనే వారు ఆసక్తి ఉన్న ప్రతి విభాగానికి వేర్వేరుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే, కాంట్రాక్టు ఏజెన్సీలు ఒకే టెండర్ ఫారమ్ ద్వారా వేర్వేరు విద్యాసంస్థలకు సేవలందించడానికి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. ఈ విధానం వల్ల మండల మహిళా సమాఖ్యలు, యువజన సంఘాలు, స్థానిక వ్యాపారులకు విస్తృత అవకాశాలు కల్పిస్తుందని అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇక కాంట్రాక్టర్ల ఎంపిక ప్రక్రియ జిల్లా కొనుగోలు కమిటీ (డీపీసీ)ల ఆధ్వర్యంలో జరగనుంది. కాగా ఆహార పదార్థాల సేకరణ, నాణ్యతకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని సంక్షేమ గురుకుల సొసైటీల్లో ఒకే విధమైన వ్యవస్థ ఉండేలా చూసుకునేందుకు ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి నేతృత్వంలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

04-08pg10fBV VJA 12_04-08pg10fBV.qxd 8/3/2025 11:19 PM Page 1



# వరల్డ్‌కప్ చెస్ ఛాంపియన్‌గా కార్ల్‌సన్

## భారత్ గ్రాండ్ మాస్టర్ అర్జున్ ఓటమి



**న్యూఢిల్లీ:** తొలిసారిగా నిర్వహించిన ఈ స్పోర్ట్స్ వరల్డ్ కప్ చెస్ టోర్నమెంట్‌లో నార్వే దిగ్గజం, ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ గార్ల్‌సన్ ఛాంపియన్‌గా అవతరించాడు. అయితే భారత్ గ్రాండ్ మాస్టర్, తెలంగాణ స్టార్ ఇరిగేసి అర్జున్ ఓటమిపాలయ్యాడు. ఆదివారం ఫ్రాన్స్‌కు చెందిన అలీరెజా ఫిరూజాతో జరిగిన ఫైనల్ పోరులో కార్ల్‌సన్ 3-1, 3-1తో విజయం సాధించాడు. సెట్ 1లో భాగంగా జరిగిన నాలుగు గేముల్లో కార్ల్‌సన్ రెండు గేముల్లో గెలిచి, మరో రెండింటిని డ్రా చేసుకున్నాడు. సెట్ 2లో భాగంగా జరిగిన నాలుగు గేముల్లో అతడు మూడు గేముల్లో నెగ్గి, ఒక గేమ్‌లో ఓడిపోయాడు. అమెరికాకు చెందిన హికారు నకమురా మూడో స్థానం పొందగా, భారత్ గ్రాండ్ మాస్టర్, తెలంగాణ స్టార్ ఇరిగేసి అర్జున్ నాలుగో స్థానానికి పరిమితమయ్యాడు. నకమురతో జరిగిన వర్గీకరణ మ్యాచ్‌లో అర్జున్ 2.5-3.5తో ఓటమి చెందాడు. ఐదు గేముల్లో అర్జున్ రెండింటిలో గెలిచి, ఒక గేమును డ్రా చేసుకున్నాడు. విజేతగా నిలిచిన కార్ల్‌సన్‌కు 2,50,000 డాలర్లు (భారత్ కరెన్సీలో 2.18 కోట్ల రూపాయలు) లభిస్తాయి. రెండో స్థానం పొందిన అలీరెజాకు 1,90,000 డాలర్లు (1.65 కోట్ల రూపాయలు), మూడో స్థానంలో నిలిచిన నకమురకు 1,45,000 డాలర్లు (1.26 కోట్ల రూపాయలు), నాలుగో స్థానంలో నిలిచిన ఇరిగేసి అర్జున్‌కు 1,15,000 డాలర్లు (1.33 కోట్ల రూపాయలు ప్రైజ్‌మనీగా లభిస్తాయి.

# వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్‌లో స్వర్ణంతో మెరిసిన మురళీ




**న్యూఢిల్లీ:** ప్రపంచ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్‌లో భారత్‌లాంగ్ జంపర్ మురళీ శ్రీశంకర్ స్వర్ణ పతకాన్ని సాధించాడు. కజికిస్తాన్‌లో ఆదివారం 2025 కోసనోవ్ మెమోరియల్ ప్రపంచ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ కాంస్య ఈవెంట్ పురుషుల లాంగ్ జంప్‌లో భారతదేశానికి చెందిన మురళీ స్వర్ణం సాధించాడు. గాయం నుంచి ఇటీవలే తిరిగి వచ్చిన శంకర్, పోడియంపై అగ్రస్థానంలో నిలిచేందుకు 7.94 మీటర్ల ఉత్తమ ప్రయత్నాన్ని నమోదు చేశాడు. 26 ఏళ్ల శ్రీశంకర్ తన మొదటి ప్రయత్నంతోనే తన అత్యుత్తమ జంప్‌ను నమోదు చేశాడు. అతని తదుపరి మూడు జంప్‌లు 7.73 మీటర్లు, 7.58 మీటర్లు, 7.57 మీటర్లు అన్నింటిని అధికమించేలా పోటీ సవాలుగా మార్చింది. తన మొదటి ప్రయత్నాన్ని మెరుగుపరుచుకోవడానికి కష్టపడి, శంకర్ చివరికి 7.80 మీటర్లు మరియు 7.79 మీటర్లతో స్వర్ణం సాధించి తన ప్రచారాన్ని ముగించాడు. ఫిలిప్పీన్స్‌కు చెందిన జాన్రీ ఉబాస్ (7.53 మీటర్లు) మరియు అజర్‌బైజాన్‌కు చెందిన నజీమ్ బాబీవ్ (7.48 మీటర్లు) వరుసగా రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. శంకర్ ప్రస్తుతం 2025 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ అర్హత సాధించే ప్రయత్నంలో ఉన్నాడు. పురుషుల లాంగ్ జంప్‌లో ప్రపంచ ఈవెంట్‌కు ప్రత్యక్ష అర్హత మార్కు 8.27 మీటర్లుగా ఉంది.

# వరల్డ్ రెజ్లింగ్‌లో లాకీకి రజతం

## గోల్డ్ పోరుకు సిటెండర్, పునియా ఓటమి

## భారత్ ఖాతాలో 8 పతకాలు

ఆట




**న్యూఢిల్లీ:** అండర్ 17, ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ రెజ్లర్ లాకీ రజత పతకాన్ని గెలుచుకున్నాడు. దీంతో ఇప్పటివరకు, భారత్ ఖాతాలో 8 పతకాలు జమ కాగా, వీటిలో 3 స్వర్ణాలు, 4 రజతాలు మరియు ఒక కాంస్య పతకం ఉన్నాయి. ఇక బంగారు పతక పోరుకు భారత్‌కు చెందిన సిటెండర్ అర్హత సంపాదించాడు. అయితే కాంస్య పతక పోరులో భారత్‌కు చెందిన మరో రెజ్లర్ గౌరవ్ పునియా ఓటమి చెందాడు. గ్రీస్‌లోని ఏథెన్స్‌లో ఆదివారం జరిగిన జరిగిన ఈ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశానికి చెందిన లాకీ 110 కిలోల పురుషుల ఫ్రీస్టైల్ విభాగంలో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. తటస్థ యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ జెండా కింద పోటీ పడుతున్న మాగోమెడ్రాసుల్ ఒమరోవ్‌తో జరిగిన ఈ పోటీలో, లాకీ బంగారు పతక పోరులో 4-6 తేడాతో ఓడిపోయాడు. అంతకుముందు, లాకీ సెమీఫైనల్లో ఇరాన్‌కు చెందిన అమిర్‌హోస్సేన్ నాగ్దలిపూర్‌ను 15-7తో ఓడించి, ఆ తర్వాత ఫైనల్స్‌లో 15-7తో ఆధిక్యంలో ఉన్నాడు. అలాగే పురుషుల 65 కిలోల ఫ్రీస్టైల్ కాంస్య పతక పోరులో భారత్‌కు చెందిన గౌరవ్ పునియా ఓడిపోయాడు. ఇరాన్‌కు చెందిన మోర్టెజా మొల్లమోహమ్మదితో పోరాడుతున్న పునియా, నిర్ణీత సమయంలో 8-8తో ముగిసిన తర్వాత కాంస్య పతకాన్ని కోల్పోయింది. ముందుగా పునియా రెపిచేజ్ రౌండ్‌ను అధిగమించాడు. సాంకేతిక ఆధిపత్యంతో పోలాండ్‌కు చెందిన మిచల్ మిచ్నీవిచ్‌పై 10-0 తేడాతో విజయం సాధించాడు. ఇక పురుషుల 60 కిలోల ఫ్రీస్టైల్ రెజ్లింగ్‌లో భారత క్రీడాకారుడు సిటెండర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. సెమీ ఫైనల్లో కజకిస్తాన్‌కు చెందిన బెకాసిల్ అస్సాంబెక్‌పై 5-1 తేడాతో విజయం సాధించి సిటెండర్ బంగారు పతక పోరులో తన స్థానాన్ని సంపాదించుకున్నాడు.

# ఉత్కంఠ పోరులో పాకిస్థాన్ ఓటమి

## 2 పరుగుల తేడాతో వెస్టిండీస్ విక్టరీ




**న్యూఢిల్లీ:** నరాలు తెగే ఉత్కంఠ పోరులో చివరి బంతికి పాకిస్థాన్ ఓటమి పాలైంది. ఫ్లోరిడా వేదికగా పాకిస్థాన్‌తో ఆదివారం ఆద్యాంతం ఆసక్తి భరితంగా సాగిన రెండో టీ20లో వెస్టిండీస్ 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. విండీస్ ఆల్‌రౌండర్ జాసన్ హోల్డర్ ఆఖరి బంతికి ఫోర్ కొట్టి తన జట్టును గెలిపించాడు. పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 133 పరుగులు చేయగా, వెస్టిండీస్ 8 వికెట్లు కోల్పోయి 135 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 133 పరుగులకే పరిమితమైంది. పాకిస్థాన్ బ్యాటర్లలో హసన్ నవాజ్ (40) టాప్ స్కోరర్‌గా నిలువగా, సల్మాన్ అఘా (38) పరుగులతో రాణించాడు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. విండీస్ బౌలర్లలో జాసెన్ హోల్డర్ 4 వికెట్లు పడగొట్టగా, మోటీ 2 వికెట్లు, అకిల్ హోస్సేన్, చేజ్, జోషఫ్ తలా ఒక వికెట్ సాధించారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ తడబడింది. వరుస క్రమంలో వికెట్లు కోల్పోయి ఓటమి దిశగా పయనించింది. అయితే జాన్సన్ హోల్డర్ (16), షెఫర్డ్ (15) కాస్త దూకుడుగా ఆడటంతో వెస్టిండీస్ తిరిగి గేమ్‌లోకి వచ్చింది. ఈ క్రమంలో ఆఖరి ఓవర్‌లో కరేబియన్ జట్టు విజయానికి 8 పరుగులు అవసరమయ్యాయి. షాహీన్ అఫ్రిది వేసిన తొలి బంతికి హోల్డర్ సింగిల్ తీయగా, రెండో బంతికి షెఫర్డ్ ఔటయ్యాడు. తర్వాతి మూడు బంతుల్లో మూడు పరుగులు వచ్చాయి. దీంతో ఆఖరి బంతికి వెస్టిండీస్ గెలుపునకు 4 పరుగులు అవసరం అయ్యాయి. ఆ బంతిని అఫ్రిది వైడ్‌గా సంధించడంతో వెస్టిండీస్ విజయ సమీకరణంగా మూడు పరుగులుగా మారింది. ఈ క్రమంలో హోల్డర్ ఆఖరి బంతిని బౌండరీకి తరలించాడు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో వెస్టిండీస్ 135 పరుగులు చేసి కేవలం రెండు పరుగుల ఆధిక్యంలో సంచలన విజయాన్ని హోప్ సేన తన ఖాతాలో వేసుకుంది. ఈ విజయంతో సిరీస్‌ను 1-1తో ఆతిథ్య వెస్టిండీస్ సమం చేసింది. పాకిస్థాన్ బౌలర్లలో మహ్మద్ నవాజ్ 3 వికెట్లు పడగొట్టగా, సైమ్ ఆయుబ్ 2 వికెట్లు సాధించాడు.

# ప్రజల వద్దనే రూ.6,017 కోట్ల 2వేల నోట్లు

**ముంబై, ఆగస్టు 3:** రూ. 2వేల నోట్లను ఇప్పటికే ఆర్బీఐ రద్దు చేసింది. చెలామణిలో ఉన్న నోట్లను వెనక్కి తీసుకుంది. దానికి కొంత సమయం కూడా ఇచ్చింది. అయినా కొంతమంది వద్ద రూ. 2వేల నోట్లు ఇంకా ఉన్నాయి. దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. చెలామణి నుండి తొలగించిన రెండేళ్ల తర్వాత కూడా రూ. 6,017 కోట్ల విలువైన నోట్లు ఇప్పటికీ ప్రజల వద్దే ఉన్నాయని తెలిపింది. రెండు వేల రూపాయల బ్యాంక్ నోట్లు ఇప్పటికీ చట్టబద్ధంగా చెల్లుబాటులో ఉన్నాయి. ఆర్‌బిఐ మే 19, 2023న చెలామణి నుండి రూ. 2,000 బ్యాంక్ నోట్లను ఉపసంహ రించుకుంటున్నట్లు ప్రకటించింది. 2023 మే 19 నాటికి చెలామణిలో ఉన్న రూ. 2,000 బ్యాంక్ నోట్ల మొత్తం విలువ రూ. 3.56 లక్షల కోట్లు అని ఆర్బీఐ తెలిపింది. ఇది జూలై 31, 2025 నాటికి రూ. 6,017 కోట్లకు తగ్గిందని వెల్లడించింది. 2023 మే 19 నాటికి చెలా మణిలో ఉన్న రూ. 2వేల బ్యాంక్ నోట్లలో 98.31 శాతం తిరిగి వచ్చాయి. రెండు వేల రూపాయల బ్యాంకు నోట్లను మార్చుకునే సౌకర్యం రిజర్వ్ బ్యాంక్ యొక్క 19 ఇష్యూ కార్యాలయాలలో 2023 మే 19 నుండి అందుబాటులో ఉంది.




రూ. 2వేల నోట్లను ఈ విధంగా జమ చేయవచ్చు. 9 అక్టోబర్ 2023 నుండి రిజర్వ్ బ్యాంక్.. వ్యక్తులు - సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ. 2,000 బ్యాంకు నోట్లను అంగీకరిస్తున్నాయి. ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుంచైనా ఇండియన్ పోస్ట్ ద్వారా రూ. 2వేల నోట్లను ఆర్బీఐ యొక్క ఏదైనా ఇష్యూ కార్యాలయానికి పంపి తమ బ్యాంకు ఖాతాలలో జమ చేసుకోవచ్చు. ఈ కార్యాలయాలు అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలలో ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2వేల నోటును నవంబర్ 2016లో ప్రవేశపెట్టింది. పాత రూ. 500, రూ. 1,000 నోట్లను రద్దు చేసినప్పుడు దేశ కరెన్సీ అవసరాలను త్వరగా తీర్చడానికి ఈ నోటును తీసుకిచ్చింది. ఇది సక్సెస్ కావడంతో పాటు ఇతర నోట్లు తగినంత సంఖ్యలో అందు బాటులోకి వచ్చిన వెంటనే 2018-19లో రూ. 2,000 నోట్ల ప్రింటింగ్‌ను నిలిపివేసింది. రూ. 2వేల నోట్లలో ఎక్కువ భాగం మార్చి 2017కి ముందు జారీ చేయబడ్డాయి. ఇప్పుడు వాటి జీవితకాలం ముగిసిపోయాయి. లావాదేవీలలో రూ. 2,000 నోట్లను ఉపయోగించరు.

# 'ఎఐకి అంత సీన్ లేదు': నీలేకని

**ముంబై, ఆగస్టు 3:** ఆధార్, యుపిఐ ఆవిష్కరణల్లో కీలక పాత్ర పోషించిన నందన్ నీలేకని భారత్ లో కృత్రిమ మేధ (ఎఐ) ప్రభావం ఉద్యోగాలపై ఎలా ఉండబోతుందో తన అభిప్రాయా న్ని పంచుకున్నారు. ఎఐ భారతదేశ జాబ్ మార్కెట్‌పై పెద్దగా ప్రభావం చూపదని చెప్పారు. అందుకు బదులుగా భారీగా సంపదను, అవకాశాలను సృష్టిస్తుందని తెలిపారు. సాంకేతిక నిపుణులు ఎఐలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవడంతో పాటు వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంపై దృష్టిపెట్టాలని కోరారు.

'ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ అధికారం కొంత మంది చేతుల్లో కేంద్రీకృతం అవుతుంది. ఈ ధోరణి ఇప్పటికే ప్రపంచ సాంకేతిక పర్యా వరణ వ్యవస్థల్లో కనిపిస్తుంది. కానీ భారతదేశం అందుకు భిన్నమైన దృక్పథాన్ని నిర్మించాలి. ప్రపంచ శక్తులతో మనం పోరాడలేం. కానీ మన ప్రభావిత ప్రాంతంలో కోట్ల మంది ప్రజలు సమస్యలను పరిష్కరించ డానికి నూతన ఆవిష్కరణలు చేయాలి. ఉద్యోగం పోతుందని భయపడే బదులు నైపుణ్యాల సామర్థ్యాన్ని పెంచుకోవడానికి కృత్రిమ మేధను ఉపయోగించాలి' అని నీలేకని అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14